ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-10-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 249 పేజీలు: 10+4 వెల: 6.50

వస్తుందో.. రాదో!
నోబెల్ శాంతిపై ట్రంప్ నిర్వేదం

5లో

శాంతి ప్రణాళికపై ఇజ్రాయెల్-హమాస్ సంతకాలు

## వైద్య కళాశాలలకు 'పిపిపి'లో తప్పేముంది?



### టెండర్ల ఖరారుపై స్టేకు నిరాకరించిన హైకోర్టు

### తదుపరి విచారణ 29కి వాయిదా

**విజయవాడ, అక్టోబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య కళాశాలలను ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తే తప్పేంటని రాష్ట్ర హైకోర్టు ప్రశ్నించింది. నిధుల కొరతతో కోర్టు భవన నిర్మాణాలే నిలిచిపోయాయని గుర్తుచేసిన ధర్మాసనం, నిధుల కొరత వల్లే పిపిపి నిర్ణయం తీసుకొని ఉండొచ్చని వ్యాఖ్యానించింది. టెండర్ల ఖరారుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. రాష్ట్రంలో 10 వైద్య కళాశాలలను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో నిర్మించి నిర్వహించేందుకు రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. రాష్ట్రంలో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం వైద్య కళాశాలను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు సెప్టెంబరు 9న ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాలు చేస్తూ గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన వసుంధర దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ప్రజాప్రయోజనాలను పణంగా పెట్టివైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తున్నారని వసుంధర తరఫు న్యాయవాది శ్రీరామ్ వాదించారు. బిడ్‌లో విజేతగా నిలిచిన సంస్థ 33యేళ్ల వరకూ ఆ కళాశాలను నిర్వహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 12 వైద్య కళాశాలలకు 5వేల 800 కోట్ల రూపాయల అంచనాతో పాలనపరమైన అనుమతులు ఇచ్చారని వివరించారు. ఈ దశలో స్పందించిన ధర్మాసనం పాలనపరమైన అనుమతులిస్తే సరిపోతుందా? నిధులు విడుదల చేయాలి కదా అని ప్రశ్నించింది. అంత పెద్ద మొత్తంలో సొమ్మును రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసే స్థితిలో ఉండాలి కదా? >>2

# రబీ సీజన్‌కు పక్కా ప్రణాళిక

### ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం
### రైతు సేవా కేంద్రాల పునర్వ్యవస్థీకరణ
### రైతు బజార్ల ఆధునీకరణ చర్యలు
### వ్యవసాయ సమీక్షలో సిఎం చంద్రబాబు


గురువారం సచివాలయంలో ఎరువుల ధరలపై పోస్టరును ఆవిష్కరిస్తున్న సిఎంచంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, అక్టోబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్‌పై సిఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోడీ ప్రారంభించనున్న పిఎం ధన్ ధాన్య కృషి యోజనపైకూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రైతులకు లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్‌ఏర్పాటుచేయాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసు కుంటూ కోల్డ్‌చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయా >>2

## మత్స్యకారుల సమస్యలు 3 నెలల్లో పరిష్కారం

### రూ. 90 లక్షల బీమా చెక్కులను పంపిణీ చేసిన డి సిఎం పవన్
### పారిశ్రామిక కాలుష్యంపై ఆడిట్ చేపట్టండి: అధికారులకు ఆదేశం
### ఉప్పాడలో మత్స్యకారులతో మాటామంతిలో పాల్గొన్న డి.సిఎం


గురువారం ఉప్పాడలో మత్స్యకారులతో మాటామంతిలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా పర్యటనకు విచ్చేసిన డి.సిఎం పవన్‌కల్యాణ్ గురువారం కలెక్టరేట్ సమావేశ హాలులో ఉప్పాడ మత్స్యకార సోదరులతో మాటా మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్స్యకార గ్రామాల పెద్దలు, యువత, మహిళలు, స్వచ్ఛంధ సంస్థలతో ముఖాముఖిలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ప్రభుత్వ విప్‌లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీలు పిడుగు హరిప్రసాద్, కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీ, వనమాడి కొండబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి అధికారులు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరక్టర్ మైలవరపు కృష్ణ తేజ, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ ఎస్.శరవరణ్, మత్స్యశాఖ కమీషనర్ రామ్ శంకర్ నాయక్, రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

కార్యక్రమంలో తొలుత సముద్ర వేటలో ప్రమాద వశాత్తు మరణించిన 18 మంది మత్స్యకారులకు కుటుంబాలకు గ్రూప్‌ఎక్సిడెంట్ ఇన్సూరెన్స్ క్రింద తొలివిడతగా ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినరూ 90 లక్షల ఎక్స్ గ్రేషియా మొత్తాల చెక్కులను ఉప ముఖ్యమంత్రి పవన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

అనంతరం నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఉప్పాడ, కోనపాపపేట, అమీనాబాద్, మూలపేట తదితర మత్సకార గ్రామాల ప్రతినిధులు పాల్గొని పారిశ్రామిక వ్యర్థాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపముఖ్యమంత్రికి వివరించి పరిష్కరించాలని వినతి చేశారు. సమస్యల పట్ల ఆవేదనతో తొందరపాటుగా ఆందోళనకు దిగినందుకు చింతిస్తున్నామని, ఉపముఖ్యమంత్రి పెద్ద మనసుతో తమ సమస్యలకు పరిష్కారం కల్పించాలని కోరారు. ఉప్పాడ తీరంలోని ఎస్ఇజడ్‌లో నెలకొల్పిన పరిశ్రమలు శుద్ధి చేయకుండా తమ వ్యర్థాలను సముద్ర జలాల్లో విడిచి పెడుతున్నందున గడచిన 4,5 సంవత్స >>2


గురువారం ముంబయిలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో ప్రధాని మోడీ భేటీ అయిన దృశ్యం

## ద్వైపాక్షికం పటిష్టం

### భారత్, యుకె సహజ భాగస్వాములు
### ఒప్పందంతో ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహం
### 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు లక్ష్యం
### ముంబయిలో బ్రిటన్ ప్రధాని కీర్‌తో ప్రధాని మోడీ భేటీ
### ఇండో-పసిఫిక్ సముద్ర భద్రతపై కలిసి పనిచేయాలని నిర్ణయం

**ముంబయి, అక్టోబరు 9:** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల్లో భారత్, యుకె మధ్య భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి, ఆర్థిక ప్రగతికి ఒక ముఖ్యమైన స్తంభంలా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. "భారత్- యుకె భాగస్వామ్యం విశ్వసనీయమైనది. ప్రతిభ, సాంకేతికతఆధారితమైనది. యుకె ప్రధాని స్టార్మర్ నాయకత్వంలో భారత్, యుకె సంబంధాలు గణనీయమైన పురోగతిని సాధించాయి. భారత్, యుకె సహజ భాగస్వాములు. ప్రస్తుత ప్రపంచ అస్థిరత యుగంలో ఇరుదేశాల మధ్య పెరుగుతున్న ఈ భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, ఆర్థికపురోగతికి ఒక ముఖ్యమైన పునాది" అని మోడీ పేర్కొన్నారు.ఇరుదేశాల భాగ >>2


గురువారం బార్బడోస్‌లో 'హౌస్ ఆఫ్ అసెంబ్లీ స్పీకర్' స్థానంలో అయ్యన్నపాత్రుడు

## స్పీకర్ అయ్యన్నకు అరుదైన గౌరవం

### బార్బడోస్ పార్లమెంటు స్పీకర్ స్థానంలో ఆశీనులైన అయ్యన్న

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు బార్బడోస్‌లో పర్యటించారు. గురువారం ఆయన బార్బడోస్ పార్లమెంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా, ప్రత్యేక ఆహ్వానం మేరకు బార్బడోస్ పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ అసెంబ్లీ స్పీకర్ స్థానంలో అయ్యన్నపాత్రుడు ఆసీనులయ్యారు. ఈ స్పీకర్ కుర్చీకి భారత దేశంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. 1966లో బార్బడోస్ స్వాతంత్ర్యం పొందినప్పుడు, అప్పటి భారత ప్రభుత్వం బహుమతిగా, అందంగా చెక్కిన ఈ >>2

# లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు లక్ష్యం


గురువారం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్

### ఓంక్యాప్ ద్వారా వచ్చే ఐదేళ్లలో కల్పిస్తాం
### స్కిల్ డెవలప్‌మెంట్ సమీక్షలో మంత్రి లోకేష్

**అమరావతి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఓం క్యాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రూట్ మ్యాప్ రూపొందించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారా లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నర్సింగ్, వెల్డర్స్, ట్రక్కర్స్, బిల్డింగ్ వర్కర్లకు యూరప్ తోపాటు జర్మనీ, ఇటలీల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. నర్సింగ్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యనభ్యసించిన యువతీయువకులకు ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి కేరళ మోడల్‌ను అధ్యయనం చేయాలని అన్నారు. యూరప్ జిసిసిలలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలపై దృష్టిసారించండి, అందుకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఓంక్యాప్ ద్వారారాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 2,774 మంది నర్సింగ్ అభ్యర్థులు విదేశీభాషల్లో శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు. నైపుణ్యం పోర్టల్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇందులో 23 విభాగాల డాటా బేస్ ను ఇంటిగ్రేట్ చేసినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న 4,639 భారీ, మధ్యతరహా పరిశ్రమలతో సంబంధించి వారికి అవసరమైన విధంగా వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేయాలని అన్నారు. వచ్చేనెలలో >>2


లాస్లో క్రాస్నహోర్కై

## హాంగేరి రచయితకు సాహిత్యంలో నోబెల్

### లాస్లో క్రాస్నహోర్కైకి అత్యున్నత పురస్కారం
### దార్శనిక రచనలకు దక్కిన అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నా హోర్కై రాసిన 'హెర్ష్ 07769' నవలకు 2025 నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది. ఆ నవల సామాజిక అశాంతి, హింస, దహనాలతో చుట్టుముట్టిన ఒక చిన్న తురింగియన్ పట్టణ ప్రజల మానవ అస్థిత్వ వేదనను ప్రతిబింబించేలా ఉండటంతో 'గొప్ప సమకాలీన జర్మన్ నవల' గా పేరుగాంచింది. తన రచనలతో ఆ నవలను అద్భుతంగా రచించారు. ఆయన విలక్షణమైన, దార్శనిక రచనలకు ఈ అత్యున్నత పురస్కారం దక్కినట్లు స్వీడిష్ అకాడమీ గురువారం అధికారికంగా ప్రకటించింది. ప్రపంచ వినాశనం వంటి తీవ్ర భయానక పరిస్థితుల మధ్య కూడా కళకు ఉన్న అపారమైన శక్తిని తన రచనల ద్వారా బలంగా చాటి చెప్పినందుకుగాను లాస్లోకు ఈ గౌరవం అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొంది. ఆయన సాహిత్యం సమకాలీన ప్రపంచంలోని సంక్లిష్టతలను, మానవ అస్తిత్వ వేదనను వినూత్న శైలిలో ఆవిష్కరిస్తుందని ప్రశంసించింది. లాస్లో క్రాస్నహోర్కై తన రచనలతో ఆధునిక సాహిత్యంలో >>2

## నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

**విజయవాడ, అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు ఈ నెల 10వ తేదీ నుంచి బంద్ కానున్నట్లు సమాచారం! ఎన్టీఆర్ వైద్యసేవలు (ఆరోగ్యశ్రీ)నెట్వర్క్ ఆసుపత్రులకు ఎన్టీఆర్ ట్రస్ట్‌నుంచి బకాయిలు చెల్లించక పోవడంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు ఎపి స్పెషాలిటీ ఆసుపత్రుల >>2

## 31 మంది ఐఎఎస్‌ల బదలీ

### పలు కీలక శాఖల్లో భారీగా మార్పులు

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 31 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వంలో ఇటీవల పలు ఐఎఎస్ అధికారులును బదిలీ చేసినా, పర్యాయం భారీగా ట్రాన్స్‌ఫర్లు చేసారు.సుదీర్ఘకాలం చూస్తున్న కొందరికి పోస్టింగ్,అదనపు బాధ్యతలు ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ వైస్ చైర్మన్‌గా ఎస్.ఢిల్లీరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పి. రంజిత్ బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సిఎండిగా అరుణ్‌బాబు, వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సామున్, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా చక్రధర్‌బాబు, ఏపీపీఎస్సీ సెక్రెటరీగా రవి సుభాష్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీగా శివశంకర్ లోతేటి, నియమితులయ్యారు.

సిసిఎలఎ సెక్రటరీగా జె.వి. మురళి, సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీగా టి.ఎస్. చేతన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్‌చైర్మన్‌గా బి. నవ్య, ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ప్రవీణ్ ఆదిత్య, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్‌గా కె.ఎస్. విశ్వనాథన్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ గోవిందరావు, ఎపి ఎస్సీ కమిషన్ సెక్రటరీగా ఎస్.చిన్న రాముడు, ఎపి ట్రాన్స్‌కో జెఎండిగా జి. >>2

## మెడికల్ కాలేజీలు నిర్వీర్యం


గురువారం అనకాపల్లి జిల్లాలో వర్షంలోనే పర్యటించిన మాజీ సిఎం జగన్

### వాటిని ప్రైవేటు పరం చేస్తే అంతా దగాయే: మాజీ సిఎం జగన్

**విశాఖపట్నం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** కోట్లాది మందికి వైద్యం, విద్య అందించే ఆధునిక దేవాలయాల వంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు దగ్గరుండి ప్రైవేటుపరం చేసేందుకు శ్రీకారం చుట్టారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ అధ్యక్షుడు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం భీమ బోయినపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలు ఉంటే ప్రతీ జిల్లాలోని ఏడెనిమిది నియోజకవర్గాల్లో సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ వైద్యం పేదలకు అందుబాటులో వస్తాయన్నారు. ఈ మెడికల్ కళాశాలలవల్ల ప్రైవేటు ఆసుపత్రుల దోపిడి,దగా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి ఆధునిక దేవాలయాలను >>2



గురువారం ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌ను సందర్శించిన ప్రధాని మోడీ

# 3 నెలల్లో పరిష్కారం

>> రాలుగా మత్స్యసంపద క్రమేపి తరిగి పోయి మత్స్యకారులు జీవనోపాధికి ముప్పుగా పరిణమిస్తోందని, మత్స్యకారులకు వేట నిషేధ కాలం విధించిన సమయంలోనే పరిశ్రమలకు కూడా వ్యర్థాల విడుదలపై నిషేధం విధిస్తే మత్స్య సంపదకు ముప్పు ఉండదని మత్స్యకారులు విన్నవించారు. ఉప్పాడ, కోనపాప పేట వద్ద తీరం కోతకు గురి కావడం వల్ల ఇల్లు కోల్పోయిన మత్స్యకారులందరికి ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

డి.సిఎం పవన్ కళ్యాణ్ మత్స్యకారుల సమస్యలను సావధానంగా ఆలకించి పరిష్కారంపై రాష్ట్ర, జిల్లా అధికారులతో చర్చించారు. ఉప్పాడ తీరంలో పరిశ్రమల వ్యర్థాలు సముద్ర జలాల్లో కలుస్తున్న అంశంపై ఎన్విరాన్మెంటల్ ఆడిట్ చేయిస్తామన్నారు. ఈ లోగా మూడు రోజుల్లోపు కాలుష్య స్థాయిపై ప్రాథమిక నివేదిక అందజేయాలని రాష్ట్ర పిసిబి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు,మూడు రోజుల్లో మరో మారు వచ్చి సముద్రంలో వ్యర్థాలను వదులుతున్న ప్రదేశాలలో కాలుష్య పరిస్థితిని పరిశీలిస్తానన్నారు. నిర్మాణంలో ఉన్న హార్బరు డిజైన్ లోపాలపై ఐఐటి చెన్నై నిపుణల కమిటీ నివేదిక ప్రకారం మత్స్యకార బోట్లకు ముప్పు లేకుండా డిజైన్ కరెక్షన్ చేయిస్తామన్నారు. రాష్ట్ర, దేశాభివృద్ధికి పరిశ్రమలు అవసరమేనని, అయితే ప్రజల జీవనోపాధికి విఘాతం, లోటులేకుండా సమతౌల్యం పాటిస్తూ ముందుకు సాగాల్సి ఉందన్నారు. సాంప్రదాయ వృత్తులను కాపాడుతూనే మత్స్యకార యువతకు స్కిల్ డవలెప్మెంట్ ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

ఉప్పాడ బోట్ల లాండింగ్ అంశంలో అంతర్వేది, మచిలీపట్నం ప్రాంత మత్స్యకారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఓఎన్జీసి తరహాలో పరిహారం అందించే అంశం పరిశ్రమలు, మత్స్య, కాలుష్య నియంత్రణ తదితర శాఖలతో ముడిపడిన మల్టీ డిపార్టమెంటల్ అంశమని ఆయా శాఖలను సమన్వయపరచి నిర్ణయించాల్సి ఉందన్నారు. అలల కోత నుండి ఉప్పాడ తీరరక్షణకు అవసరమైన సుమారురూ 320 కోట్లు నిధులు కేంద్ర హోంశాఖ నుండి విడుదల కావాల్సి ఉందని, ఇందుకు తాను స్వయంగా డిల్లీవెళ్లి హోం మంత్రి అమిత్ షాను కలుస్తాని, వచ్చే రెండు, మూడు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తి చేసేలా కృషి చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నాలుగైదేళ్లుగా సమస్యలతో సతమతమౌతున్నా అప్పుడు గళంవిప్పని మత్స్యకారులు ఇపుడు ఆందోళనకు దిగడం శోచనీయ మన్నారు. మత్స్యకారుల సమస్యలకు కూటమి ప్రభుత్వం అంకితభావంతో చేస్తున్న కృషిని గుర్తించాలని కోరారు. మాటా మంతి కార్యక్రమంలో ప్రస్తావించిన సమస్యలను వచ్చే మూడు నెలలలోపు పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, అందుకు సహకరించాలని ఉపముఖ్యమంత్రి మత్స్యకార ప్రతినిధులను కోరారు.

# లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు లక్ష్యం

>> పోర్టల్ ప్రారంభించే సమయానికి ఉద్యోగాలకు సంబంధించి సంపూర్ణ సమాచారాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని చెప్పారు.రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను మిషన్ మోడ్‌లో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఐటిఐలలో మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనుల కోసం రూ.322 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఐటిఐలల్లో ప్రస్తుతం అడ్మిషన్లు పెరిగాయని, అయితే సిబ్బంది కొరత ఉన్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పిఎం వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన, పిఎం ఇంటర్న్ షిప్ లలో ఎపిని నెం.1గా నిలపాలని మంత్రి అన్నారు. ఐటిఐలలో కరిక్యులమ్, టెస్టింగ్, ఇంటర్న్ షిప్, సర్టిఫికేషన్, ప్లేస్ మెంట్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు.

పిఎం సేతు పథకం కింద ఐటిఐల అప్ గ్రేడేషన్ కు గల అవకాశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో 87 పాలిటెక్నిక్ లకు సంబంధించి 646 టీచింగ్, 2183 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు దేశంలోని సక్సెస్ మోడల్ ను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. హబ్ అండ్ స్పోక్ మోడల్ లో విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 3 హబ్ లు, వాటిని అనుబంధంగా 13స్పోక్స్ లలో ఐటిఐలను అభివృద్ధి చేయడానికి త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ చెప్పారు. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ అనుబంధ సంస్థ నామ్ టెక్ రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వైపాక్షికం పటిష్టం

>> స్వామ్యం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక పురోగతికి పునాదిగా మారుతోందని అభిప్రాయపడ్డారు. భారత్-బ్రిటన్ సంబంధాలకు పునాది ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టబద్ధమైన పాలన వంటి విలువలపై ఉన్న ఉమ్మడి నమ్మకమేనని తెలిపారు. ముంబయిలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో ఉన్నత స్థాయి చర్చల అనంతరం సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య రక్షణ, విద్య, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. భారత్, యుకె మధ్య అతిపెద్ద బిజినెస్ లీడర్స్ శిఖరాగ్ర సమావేశం జరిగింది. వీటన్నింటితో పాటు ఇరుదేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి సూచనలు, అవకాశాలను పంచుకున్నామని వివరించారు. "ఇటీవల యుకె పర్యటన సందర్భంగా చరిత్రాత్మక సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. భారత్- బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో, రెండు దేశాలకు దిగుమతి ఖర్చు తగ్గుతుంది. యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వాణిజ్యం పెరుగుతుంది. ఈ ఒప్పందం భారత్‌లోని పరిశ్రమలు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఒప్పందంపై సంతకం చేసిన కొద్ది నెలల్లోనే, ఇప్పటివరకు అతిపెద్ద వ్యాపార ప్రతినిధి బృందం యుకె ప్రధాని స్టార్మర్‌తో పాటు భారత్‌కు రావడం ఇరుదేశాల భాగస్వామ్యానికి నాందిగా నిలిచింది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. యుకెకు చెందిన తొమ్మిది విశ్వవిద్యాలయాలు భారత్‌లో క్యాంపస్‌లను ప్రారంభిస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం తాలుకు గురుగ్రామ్ క్యాంపస్ ఇప్పటికే ప్రారంభమైందని, అక్కడ ఇప్పటికే మొదటిసంవత్సరం విద్యార్థులు చేరారని పేర్కొన్నారు.

**భారత్‌పై బ్రిటన్ ప్రధాని ప్రశంసలు**

భారతదేశ వృద్ధి కథ చాలా అద్భుతమైనదని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కొనియాడారు. 2028 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న భారత్, ప్రధాని మోడీ నాయకత్వాన్ని తాను అభినందిస్తున్నానని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే ప్రధాని మోడీ లక్ష్యమన్నారు. "భారత్ అభివృద్ధి ప్రయాణంలో యుకె భాగస్వామిగా ఉండాలని కోరుకుంటోంది. నా సందర్శన ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలనేలక్ష్యంతో రికార్డు స్థాయిలో 126మంది బ్రిటిష్ ప్రతినిధుల బృందంతో భారత్‌కు తీసుకొచ్చాను. మేము భారత్‌తోకలిసి భవిష్యత్తుపై దృష్టి సారించాం. కొత్త ఆధునిక భాగస్వామ్యాన్ని సృష్టిస్తున్నాం. రెండు దేశాలు మరింతగా కలిసి పనిచేస్తాయనే నమ్మకం, విశ్వాసం ఉంది" అని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు.

**ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి**

భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. భారత్ సాధిస్తున్న అద్భుతమైన అభివృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# స్పీకర్ అయ్యన్నకు అరుదైన గౌరవం

>> స్పీకర్ కుర్చీని బార్బడోస్‌కు అందించింది. ఇకభారత ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పటిష్టమైనదని, ప్రజలే ఇక్కడ సార్వభౌములని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరుగుతున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భాగంగా గురువారం జరిగిన "పార్లమెంటరీ స్క్రూటినీ ఫర్ ఇంప్రూవ్డ్ డెమోక్రసీ" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 75 సంవత్సరాలుగా భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా విజయవంతంగా కొనసాగడంలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. "ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలేపాలకులు" అనే స్ఫూర్తితో రూపొందించబడిన భారత రాజ్యాంగమే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల వ్యవస్థ గొప్పతనాన్ని వివరిస్తూ, "దేశంలో జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత 18 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు 8 సార్లు ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చారు. ఇది భారత ఓటరుకున్న శక్తికి, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారికున్న నమ్మకానికి నిదర్శనం" అని స్పీకర్‌అన్నారు.భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులకు లోనవుతూ, వందకు పైగా సవరణలతో మరింత పరిణతి చెందిందని తెలిపారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ రాజ్యాంగ ఆధిక్యతను గౌరవిస్తాయని, ప్రజలే నిజమైన యజమానులని స్పష్టం చేశారు. తన ప్రసంగంలో దివంగత నేత నందమూరి తారక రామారావు చెప్పిన "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనేమాటలను, మహాత్మా గాంధీ చెప్పిన ప్రజాస్వామ్య సూక్తులను స్పీకర్ ఉటంకించారు. ప్రజాప్రతినిధులు తమఆస్తులు, అప్పులను స్వచ్ఛందంగా ప్రకటించే పద్ధతిని తప్పని సరి చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు, స్పీకర్లు పాల్గొన్నారు.

# హంగేరి రచయితకు సాహిత్యంలో నోబెల్

>> తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు నోబెల్ బహుమతితో ఆయన కీర్తి విశ్వవ్యాప్తమైంది. 1954లో హంగేరి సరిహద్దులోని రొమేనియాకు సమీపంలో ఉన్న గ్యులా అనే చిన్న పట్టణంలో జన్మించిన క్రాస్నా హోర్కై తన సుదీర్ఘమైన, సంక్లిష్టమైన వాక్యాలు, తాత్విక లోతుకు ప్రసిద్ధి చెందాయి. ఫ్రాంజ్ కాఫ్కా, థామస్ బెర్న్ హార్డ్‌లతో పోలిస్తే అతని రచనలు అసంబద్ధత, వింతైన చిత్రాలు, ఆధ్యాత్మిక ఆత్మపరిశీలనను మిళితం చేస్తాయి. క్రాస్నా హోర్కై 1985లో తొలిసారిగా రాసిన స్టంటాంగో (సాటాంటాంగో)తో అంతర్జాతీయ ప్రశంసలు అందుకున్నారు. అలాగే 'ఎ మౌంటైన్ టు ది నార్త్'(2003), ఎ లేక్ టు ది సౌత్, పాత్స్ టు ది వెస్ట్, ఎ రివర్ టు ది ఈస్ట్ నవలలు సాహితీ ప్రియులను మంత్రముగ్ధులను చేశాయి. ఆ తర్వాత సీయోబో దేర్ బిలో (2008) నవల కూడా ప్రశంసలందుకుంది.

# రబీ సీజన్‌కు పక్కా ప్రణాళిక

>> లను కల్పించాలి." అని సిఎం ఆదేశించారు.

**ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన..**

"రైతు సేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని.. ఆదాయం వస్తుందని రసాయన ఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతో పాటు వ్యాధులు వస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రియ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి.ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలి. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి." అని సీఎం అన్నారు.

రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి... ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. దుకాణాల వారీగా, రైతుసేవా కేంద్రాల వారీగా రికార్డులు నవీకరణ చేయాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. సాగు విస్తీర్ణం ప్రకారం ఎరువుల సరఫరా జరగాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి." అని చంద్రబాబు చెప్పారు.

**ధనధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం..**

"హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి.దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీఓరియంటేషన్ జరగాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. "ఉల్లి, టొమాటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చులు ఎంత వరకు ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలి. అరటి పంటకు దేశీయంగానూ, విదేశాల్లోనూ పెద్ద ఎత్తున వినియోగం ఉంది. ఉద్యాన పంటలను దేశీయ మార్కెట్లుతో పాటు ఎగుమతులు చేసేందుకు, లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలి. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతంతయారుచేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలి. ప్రకృతి వ్యవసాయంలో కూలీల వ్యయం తగ్గేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి. ప్లాంటేషన్, హార్వెస్టింగ్ మేనేజ్మెంట్ అనేదే పకృతి సేద్యంలో కీలకం. కాఫీ గింజలకు సోకిన బెరిబోరర్ తెగులు నివారణకు జీవామృతం వినియోగించాలి." అని సిఎం చెప్పారు. ఈసమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మెడికల్ కాలేజీలు నిర్వీర్యం

>> ప్రైవేటుపరం చేస్తే అంతా ప్రైవేటువాళ్లే దగా చేస్తారని, ఇక పేదవాడికి ఏ రకంగా భరోసా అందుతుందని ప్రశ్నించారు. 2022లో డిసెంబరు 30న నర్సీపట్నం మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసామని గుర్తు చేశారు. ఇక్కడ 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టామన్నారు. కోవిడ్ సంక్షోభంలోనూ రూ.500 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఈ మెడికల్ కాలేజీ పూర్తయితే 600 పడకల ఆసుపత్రితో పేదలకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి 150 మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. రోజుకు వందలాది మంది రోగులు విశాఖ కెజిహెచ్‌కు వెళ్లే పరిస్థితి ఉందన్నారు. ఆ పరిస్థితుల్లో ఇక్కడ మెడికల్ కళాశాల ఏర్పాటు అయితే పేదలకు ఇక్కడే మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ జిల్లాకు మెడికల్ కళాశాలలను తీసుకొచ్చామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు ఎక్కువ చార్జీ చేస్తే తట్టుకోవడం పేదవాళ్లకు అసాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఇప్పటికే విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీలు క్లాసులు ప్రారంభమయ్యాయన్నారు. పేదవాళ్లు చదువుకునేదుకు, మెడిసెన్ చదివేందుకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. మొత్తం మెడికల్ కాలేజీలకు ఐదేళ్లలో ఐదు కోట్లు ఏడాదికి వెయ్యి కోట్లు ఖర్చు చేయలేరా చంద్రబాబు అని ప్రశ్నించారు. ఇక్కడ మెడికల్ కాలేజీకి జిఒ ఉందా అని స్పీకర్ అయ్యన్న అంటున్నారని, ఇదిగో జిఒ 204 అని చూపించారు.

స్పీకర్ పదవిలో ఉండి అబద్ధాలు ఆడకూడదని, చంద్రబాబు నాయుడు కంటే తాను నాలుగు ఆకులు ఎక్కువ చదివినట్లు అబద్ధాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. అమరావతిలో లక్ష ఎకరాలు సేకరించి అక్కడ రోడ్లు వేయడానికి, డ్రైనేజీలు కట్టడానికి, విద్యుత్తు, నీళ్లు ఇవ్వడానికి మొత్తం 50వేల ఎకరాలు. ఎకరాకు రెండు కోట్ల చొప్పున మొత్తం లక్ష కోట్లు కావాలని చెప్పిన చంద్రబాబు రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి ఇప్పుడు 50వేల ఎకరాలు సరిపోవన్నారు. మరో 50వేల ఎకరాలు కావాలని తీసుకుంటున్నారని చెప్పారు. ఇలా అమరావతి మొత్తంగా లక్ష ఎకరాలు రెండు లక్షలకోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతూ 70వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచామని చెప్పుకుంటూ కోట్లాది మందికి మేలు చేసే మెడికల్ కాలేజీలకు, ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలకు ఏడాదికి వెయ్యి కోట్లు ఐదేళ్లకు ఐదు వేల కోట్లు ఖర్చు పెట్టలేక ప్రైవేటుపరం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

## వారం - వర్జ్యం

10-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
చవితి రా.7.42
కృత్తిక సా.5.34
వర్జ్యం : ఉ.8.07-9.34
దు.ఉ.8.22-9.09, 2) మ.12.19-1.06
శుభసమయం : ఉ.5.30-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** భూమి స్థిరాస్తుల సంబంధిత మైన రాబడి ఉద్యోగ పరముగా ఇబ్బందులకు గురిచేస్తాయి.

**వృషభం:** సంకుచిత మనస్తత్వము గల వ్యక్తులకు దూరంగా ఉండండి.

**మిథునం:** మౌనం శ్రీరామ రక్ష అవుతుంది. ఓర్పు, నేర్పులు మేలు చేస్తాయి.

**కర్కాటకం :** యుక్తితో సమస్యల వలయాల నుండి బయట పడతారు.

**సింహం:** మనోధైర్యంతో మీరు తీసుకునే నిర్ణయాలు నలుగురిలో శ్లాఘించబడతాయి.

**కన్య :** నైపుణ్యంతో ప్రతిభతో మెదడుకు పదునుపెట్టి వ్యాపారంలో నష్టం నుండి తప్పుకొంటారు.

**తుల :** ఇతరులకు మీరు ఇచ్చే సలహాలు మీకు ఉపకరించవు. ప్రయాణాలు.

**వృశ్చికం:** ఆరోగ్యము సూత్రాలు పాటించవలసిన కాలం. ఆర్థిక లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆర్థిక విషయ వ్యవహారాలు, వృత్తి ఉద్యోగ వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

**మకరం:** పెదవిదాటడం వలన ఇబ్బందులను కొని తెచ్చుకోవడం అవుతుంది. జాగ్రత్త వహించండి.

**కుంభం:** ఉద్యోగస్తులు తమ తోటి వారితో అప్రమత్తతో మెలగాలి.

**మీనం :** పూర్వపు మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# 'పిపిపి'లో తప్పేముంది?

>> అని వ్యాఖ్యానించింది. నిధుల కొరత కారణంగా పిపిపి విధానంలో నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉండొచ్చని, అది తప్పెలా అవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. ఇటువంటి విషయాల్లో అందరం నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, లేకపోతే ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులు ఎప్పటికీ అభివృద్ధి చెందవని ఘాటుగా వ్యాఖ్యానించింది. వైద్య కళాశాలల నిర్మాణం పూర్తిగా ప్రైవేటుకు అప్పగించకుండా ప్రభుత్వ భాగస్వామ్యం ఉండడం మంచిదేకదా? అని వ్యాఖ్యానించింది. పిపిపి విధానంలో ఆసుపత్రులను నిర్మించాలనేది ప్రభుత్వవిధానపర నిర్ణయమని, రాజ్యాంగ, చట్టవిరుద్ధ నిర్ణయాల్లోతప్ప ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవని ధర్మాసనం తేల్చిచెప్పింది.పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని దినితోపాటు వైద్యారోగ్య ముఖ్య కార్యదర్శి, ఎపి వైద్యసేవలు, మౌలికాభివృద్ధి సంస్థ ఎండి, ఎపి వైద్య విద్య, పరిశోధన సంస్థ ఎండికి నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

# నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

>> అసోసి యేషన్ (ఆషా) తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రులకు రూ.2,700 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, అందుకే ఈ సేవలను నిలిపివేస్తున్నామని వారు ప్రకటించారు. పూర్తి స్థాయిలో బిల్లు చెల్లిస్తే సేవలు తిరిగి ప్రారంభిస్తామని ఆషా స్పష్టం చేసింది.ఈ క్రమంలో నెట్వర్క్ ఆసుపత్రులకు బిల్లులు గత ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత క్రమంగా చెల్లిస్తూ వస్తున్నామని ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆశా నిర్ణయాన్ని సిఎం చంద్రబాబు దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరింప చేస్తామని గురువారం మంత్రి తెలిపారు.ఈ రాత్రికే సమస్య పరిష్కరించే దిశలో ఆశాతో చర్చలు చేపడతామన్నారు.

# 31 మంది ఐఎఎస్‌ల బదలీ

>> సూర్య సాయి ప్రవీణ్‌చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్‌గా ఎస్.ఎస్. భావన, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ సెక్రటరీగా సి. విష్ణుచరణ్, వైద్యారోగ్యశాఖ డిప్యూటీ సెక్రటరీగా ఎస్.ఎస్. శోభిక, ఎపి మారిటైం బోర్డు సిఇఒగా అభిషేక్‌కుమార్, నంద్యాల జాయింట్ కలెక్టర్‌గా కొల్లాబత్తుల కార్తీక్, పరిశ్రమలశాఖ డైరెక్టర్‌గా శుభమ్ బన్సల్. ఏలూరు జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ గౌడ, కర్నూలు జాయింట్ కలెక్టర్‌గా నూరుల్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్‌గా రాహుల్‌మీనా, కాకినాడ జాయింట్ కలెక్టర్‌గా అపూర్వ భరత్ అవకాశం దక్కింది.ఇక బదిలీ అయిన ఐఎఎస్ అధికారుల వివరాలను పరిశీలిస్తే అనుహ్యంగా 31 మందిని ఏక కాలంలో వేరే శాఖ, ప్రాంతానికి పంపడం, అదనపు బాధ్యతలు అప్పగించడం చేసింది. రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ గా కేఎస్ విశ్వనాథన్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలో ఈ పోస్టులో పనిచేసిన హిమాన్షుశుక్లాను నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయడంతో.. ఆయన స్థానంలో తాత్కాలికంగా ప్రఖరైజైన్‌కు బాధ్యతలు అప్పగించింది.

# నాలా చట్టం స్థానే లెవీ చట్టం తెస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ విడుదల

## భూమి విలువలో నాలుగు శాతం వసూలు

## డెవలప్‌మెంట్, ఇతర ఛార్జీలు అదనం

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం తాజాగా లేవి చట్టాన్ని తీసుకుని వచ్చింది. ఇటీవల నాలా చట్టాన్ని రద్దు చేసిన ప్రభుత్వం ఆ స్థానంలో లెవీని తీసుకొచ్చింది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆర్డినెన్స్ జారీచేశారు. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళికా చట్టం 1920లోని సెక్షన్ 44(1), సెక్షన్ 18(ఏ) ప్రకారం లెవీ వసూలు చట్టాన్ని తీసుకొస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. గతంలో నాలా కింద అనుమతులు పొందిన భూములను ఈ చట్టం కింద మినహాయించారు. ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ లెవీ వసూలు, ఇతర అభివృద్ధి ఛార్జీల వసూలు చట్టం 2025గా పేర్కొన్నారు. రాజధాని నగరంమినహా ఎపిసిఆర్‌డిఏ, పట్టణాభివృద్ధి సంస్థలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, 1920 పట్టణ ప్రణాళికా చట్టం కింద నోటిఫై చేసిన అన్ని ప్రాంతాలకూ ఇది వరిస్తుందని తెలిపారు.

వైస్‌ఛైర్‌పర్సన్లు, కమిషనర్లు దీనికి బాధ్యత వహిస్తారని తెలిపారు. వసూలు చేస్తున్న లెవీని రోడ్లు, ఫ్లైఓవర్లు, ఉద్యానవనాలు, ఇతర సౌకర్యాల కోసం ఉపయోగిస్తామని జిఓలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో నిర్ణీతఛార్జీలు చెల్లించి అనుమతి పొందొచ్చని వివరించారు. సబ్ డివిజన్ జరగని భూముల్లో అభివృద్ధికి అనుమతులు కోరితే రెవెన్యూ నుండి ఎన్ఓసి తీసుకోవాలని చట్టంలో పేర్కొన్నారు. నాలా కింద దరఖాస్తు చేసుకున్న వాటిని ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిపాటు పరిష్కరిస్తారని వివరించారు. కొత్త చట్టం ప్రకారం ఎస్ఆర్ఓ విలువపై నాలుగుశాతం ఛార్జీలు వసూలు చేస్తారు. లేఅవుట్, అభివృద్ధి ఛార్జీలు అదనంగా ఉంటాయని వివరించారు. ఈ నెల మూడోతేదీ నుండి వసూలు చేసిన మొత్తాన్ని రెవెన్యూశాఖ 85:15 నిష్పత్తిలో సంబంధిత పట్టణాభివృద్ధి సంస్థలకు బదిలీ చేస్తుందని తెలిపారు. అలాగే వసూలు చేసిన లెవీకి ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని తెలిపారు.

# నేడు కేబినెట్ సమావేశం

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం ఈ నెల 10 శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభంకానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కేబినెట్ సమావేశంలో రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.

అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించే ఛాన్స్ ఉంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవా హాల కోసం 8400క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం తెలపనుంది కేబినెట్. పలు సంస్థలకు భూ కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది.

# 15 నుంచి విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

## యాజమాన్యంతో ఐకాస చర్చలు విఫలం

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 15 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు విద్యుత్ ఉద్యోగుల ఐకాస ప్రకటించింది. విద్యుత్ సంస్థల యాజమాన్యంతో విజయవాడలోని విద్యుత్ సౌధలో బుధవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మె అనివార్యమని స్పష్టం చేసింది. 29 ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నెల 30న ఐకాస సమ్మె నోటీసు ఇచ్చింది. దీంతో యాజమాన్యాం ఆహ్వానం మేరకు బుధవారం వివిధ డిమాండ్లపై ఐకాస ప్రతినిధులు చర్చించారు. విద్యుత్ ఉద్యోగుల స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ నాగలక్ష్మి,సభ్యులు పృథ్వీతేజ్, సంతోషరావు,డైరెక్టర్ల నుంచి ఈ సమస్యలు పరిష్కారం దిశగా హామీ ఇవ్వకపోవడంతో నిరవధిక సమ్మెకు వెళ్ళనున్నట్లు ఐకాస ప్రకటించింది. తప్పని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లాలని నిర్ణయించినట్లు నేతలు పేర్కొన్నారు. దశల వారీ ఆందోళనల్లో భాగంగా ఈ నెల 13న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపింది.

# ఆదివాసీ హక్కులకు విరుద్ధంగా మంజూరు చేసిన పవర్ ప్రాజెక్టుల ఒప్పందాలు రద్దు చేయండి



## సిఎం చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివాసీ చట్టాలు, హక్కులకు విరుద్ధంగా మంజూరు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్టుల ఒప్పందాలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకి లేఖ రాశారు. లేఖలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 5వ షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న అల్లూరి సీతారామరాజు (ఏ.ఎస్.ఆర్.), పార్వతీపురం మన్యం జిల్లాలు, అనకాపల్లి సబ్‌ప్లాన్ ఏరియాలలో పంప్డ్ స్టోరేజీ హైడల్ ప్రాజెక్టుల ప్రతిపాదన ఆదివాసుల్ని తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తున్నది. ఆదివాసీల హక్కులు, భూములు, సంస్కృతి, పర్యావరణం దారుణంగా దెబ్బతింటాయి. పైన పేర్కొన్న ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి నవయుగ, మెగా, అదానీ, శ్రీ శిరిడిసాయి మొదలగు కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసీ గ్రామ సభ ఆమోదం లేకుండానే జి.ఓ.లు నెం. 51,13,2 (ఇంధన మరియు శక్తి విభాగం) రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఆదివాసీల చట్టాలు, హక్కులకు పూర్తి విరుద్ధంగా కార్పొరేట్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఒప్పందం చేసుకుంది. కనీసం గిరిజన సలహా మండలి అభిప్రాయం కూడ తీసుకోలేదు. ప్రభుత్వ చర్యలు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీల (ఎక్స్‌టెన్షన్ షెడ్యూల్డ్ ఏరియాలకు (పెసా) చట్టం 1996 నిబంధనలు 2011, అడవి హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ) 2006, ఆంధ్రప్రదేశ్ భూమి బదిలీల నియంత్రణ (1/70 నియమం) చట్టాలకు వ్యతిరేకం. సుప్రీం కోర్టు సమతా జడ్జిమెంట్ ఇప్పటికీ విలువ కలిగి ఉంది. అలాగే, ఎఫ్ఆర్ఏ చట్టం కింద ఆదివాసీల అటవీ హక్కులు (ఉమ్మడి మరియు వ్యక్తిగత హక్కులు) గుర్తించబడకుండా ప్రాజెక్టులను నిర్మించాలనుకోవడం అన్యాయం. ఈ ప్రాజెక్టుల వల్ల 8 మండలాల్లో 250 గ్రామాలలో 50,000 మంది ఆదివాసీలతోపాటు 20వేల ఎకరాల స్వంత భూమ్కులెన అటవీ, వ్యసాయ భూములు జలసమాధి కానున్నాయి. గుజ్జిలి, పెదకోట, చిట్టం వలస, సీలేరు, ఎర్రవరం వంటి ప్రాజెక్టుల్లో మొత్తం 7,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్ట్ ఆదివాసీల పూర్వీకుల భూములు, అడవులు, నదులు, సంస్కృతిని, జీవనాధారాలను పూర్తిగా ధ్వంసం చేస్తుంది. పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ (పిఎస్‌పి) వల్ల అడవుల నిర్మూలన, జల వనరుల దుర్వినియోగం, భూకంపాల ప్రమాదం, జీవవైవిధ్య నష్టానికి దారితీస్తాయి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో అదాని సంస్థలకు సంబంధించిన రెండు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (జి.ఓ.ఎమ్ఎస్. నెం.55) స్థానిక సమస్యలు మరియు ఆదివాసీల ఆందోళనల కారణంగా జ్యూలై 29, 2025న రద్దు చేయబడ్డాయి. కానీ మిగిలిన ప్రాజెక్టులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి, ఇది ఆదివాసీల అణచివేతతో సమానం. ఆదివాసీల పట్ల ప్రభుత్వం వివక్షపూరిత వైఖరి ప్రదర్శిస్తున్నది. కావున సావధానంగా పై అంశాలను పరిశీలించి ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను." అని పేర్కొన్నారు. జి.ఓ.లు నెం. 51, 13, 2ల ద్వారా మంజూరు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్టుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలి. ఆదివాసీల గ్రామసభలతో సంప్రదింపులు నిర్వహించి, వారి అనుమతి లేకుండా ఏ పనులు చేయకూడదు.

## ప్రభుత్వ పనితీరుపై దుష్ప్రచారం - వ్యక్తి అరెస్ట్

**తిరుపతి,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంపై ,ప్రజాప్రతినిధులపై అసత్య,దూషణ్మాతక సమాచారం సామాజిక మాధ్యమంలో పోస్టుచేసిన వ్యక్తిని తిరుపతి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సత్యసాయిజిల్లా కదిరిటౌన్ జాకుపాల్యంవీధికి చెందిన కౌలేపల్లి అంజాద్‌ఖాన్ (43) సామాజిక మాధ్యమంలో చిరంజీవి, కారణం ఎన్టీఆర్ఈరెన్‌చౌదరి అనే ప్రొఫైళ్ళను సృష్టించి ,వాటిద్వారా ఇతర రాజకీయ పార్టీల మధ్య వర్గ విభేధాలు రెచ్చగొట్టే విధంగా మనో భావాలు దెబ్బతీసేలా పోస్టులు చేస్తున్నాడు. తన అక్రమ చర్యల్లో భాగంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,టిడిపి మంత్రి నారాలోకేశ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కుటుంబసభ్యులు గురించి తప్పుడు ప్రచారం చేశాడు, దీనిపై తిరుపతి వెస్టు పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అసత్యప్రచారం, వైషమ్యాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయడం నేరమని ఫోలీసులు హెచ్చరించారు.

## జగన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన ప్రజలను తప్పుదారి పట్టించడమే

### - రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్

**సచివాలయం,అక్టోబర్ 9,ప్రభాతవార్త :** రాష్ట్రం సుభిక్షంగా ఉంటే ఓర్వలేని సైకో జగన్ పర్యటనల పేరుతో అరాచకం సృష్టిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. విశాఖకు పెద్దఎత్తున ప్రాజెక్టులు వస్తుంటే జగన్ సహించలేకపోతున్నారు.జగన్‌రెడ్డి ఐదేళ్ళ కాలంలో పోలవరం కానీ,డిఎస్సీ కానీ ఏది పూర్తి చేయలేదు.జగన్‌రెడ్డి మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.8,500కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా రూ.1500కోట్లు మాత్రమే ఖర్చుచేశారు.మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయడానికి జగన్‌రెడ్డికి 17ఏళ్ల సమయం పైనే పట్టేది దీనివల్ల దాదాపు 2వేల పిజీ సీట్లును కోల్పోయేవాళ్ళం.జగన్‌ను ఉత్తరాంధ్రప్రజలంతా గోబ్యాక్ గోబ్యాక్ అంటున్నారు.జగన్ రెడ్డి తన పాలనలో దళితులపై దాడులు చేశారు.దళిత డాక్టర్ సుధాకర్‌ను చంపేశారు.గిరిజన యూనివర్సిటీ రాకుండా అడ్డుకున్నారు.వీటని ్నంటిని గుర్తుచేసుకుంటున్న స్థానికులు జగన్ను రావొద్దని అంటున్నారు.సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని మూడు హబ్‌లు గా అభివృద్ధి చేస్తున్నారు.జగన్‌రెడ్డి ప్రజల్ని రెచ్చగొట్టడం కోసం రోడ్డు షోలు చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తుంది.అందుకే జగన్ పర్యటనకు అనుమతులిస్తున్నాం.5కిమీ దూరానికి కూడా హెలికాప్టర్ వెళ్ళే జగన్ విశాఖ పర్యటలో మాత్రం విద్వంసం చేసేందుకే రోడ్డు పర్యటన చేస్తున్నారు.ప్రశాంత వాతావరణం ఉన్న ప్రాంతంలో చిచ్చు పెట్టాలనే ఆలోచనతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు. ఇప్పటి వరకు జగన్ ఎక్కడ కాలుపెట్టినా

## అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సి,ఎస్టి అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.అదే విధంగా ఎస్సి,ఎస్టి అత్యాచార నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిచేందుకు ప్రతి నెలా 30వ తేదీన సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని,మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించి ఇందుకు సంబంధించి నమోదైన కేసులు, బాధితులకు అందిస్తున్న పరిహారం తదితర అంశాలను సమీక్షించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు,మందుల పంపిణీ, ఆసుపత్రిల్లో పరిశుభ్రత,ఆసుపత్రిల్లో రోగ నిర్ధారణ సేవలు,ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, ఎస్సిఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపు,పెన్షన్ల రీ అసెస్మెంట్, పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఎస్సిఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లించేందుకు 31.54 కోట్ల రూ.లు.విడుదల చేయగా 27.47కోట్ల రూ.లు చెల్లించారని మిగతా నిధులను కూడా సకాలంలో చెల్లించాలని కలక్టర్లను ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల త్రీటైర్ స్ట్రక్చర్ లో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్, డివిజన్ స్థాయిలో ఎంపిడిఓ,మున్సిపల్ కమిషనర్ కార్యాలయల్లో ప్రత్యేకంగా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కూర్చునేందుకు వీలుగా తగిన స్థలం ఏర్పాటు చేయాలని సిఎస్ కలక్టర్లను ఆదేశించారు.పియం ఆదర్శ్ గ్రామ యోజనకు సంబంధించి మొత్తం 1174 గ్రామాలు ఎంపిక కాగా ఇప్పటికే 1017 గ్రామాలకు గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయగా మిగతా 157 గ్రామాలకు కూడా త్వరగా సిద్ధం చేయాలని కలక్టర్లను ఆదేశించారు.గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్దమైన వాటిలో ఇప్పటికే 752 ఆమోదం పొందగా వాటిలో 572 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించగా ఇంకా 602 ఆదర్శ్ గ్రామాలుగా ప్రకటించాల్సి ఉందన్నారు.గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్ గా ఆయా ఆదర్శ్ గ్రామాలకు ఇప్పటి వరకు 60.50 కోట్ల రూ.లు విడుదల అయ్యాయని సకాలంలో యుసిలు పంపితే మరిన్ని నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించు కోవచ్చని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి 3500 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని అందుకు సంబంధించిన మిషినరీ, టార్పాలిన్లు,గోనె సంచులు,తగిన సిబ్బందికి సంబంధించిన సన్నాహక ఏర్పాట్లన్నీ ఇప్పటి నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు.గత సీజన్లో 35.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఈసారి కేంద్ర ప్రభుత్వం మరో 15 లక్షల



ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన గ్రామాల ప్రణాళికలపై సమీక్షలో సిఎస్ విజయానంద్

మెట్రిక్ టన్నులను అదనంగా కేటాయించిందని అంటే సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాల్సి ఉన్నందును ఇప్పటి నుండే తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలక్టర్లకు సూచించారు ఎన్టిఆర్,గుంటూరు, పల్నాడు,ప్రకాశం తదితర జిల్లాల్లో నవంబరు మొదటి వారం నుండి ప్రత్తిపంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని అందుకు కూడా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయా జిల్లాల కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.అదే విధంగా ఆక్వా సాగు చెరువుల రిజస్ట్రేషన్ కు సంబంధించి తుర్పు,పశ్చిమ గోదావరి,కోనసీమ,నెల్లూరు తదితర జిల్లాల్లో రిజిస్ట్రేషన్లు పెండింగ్ అధికంగా ఉందని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అంతకు ముందు వివిద ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత,మందులు లభ్యత తదితర అంశాలపై సిఎస్ విజయానంద్ కలక్టర్లతో సమీక్షిస్తూ ఎక్కడా అంటు వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## టిటిడిలో సింఘాల్ మార్కుపాలన షురూ!

### తొలివిడతగా డిప్యూటీ ఇఒలు బదలీలు

### వారంరోజుల్లో కీలకస్థానాల అధికారులకు స్థానచలనం

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో సుదీర్ఘకాలం తిష్టవేసిన...ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు అధికారులు, ఉద్యోగులకు స్థానచలనం కల్పించడానికి టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ శ్రీకారం చుట్టారు. టిటిడిలో సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు,ఉద్యోగులు ఎజెండాగా రూపొందించే అభివృద్ధిపనుల నిర్ణయాలను,కొన్ని తీర్మానాలను ముందుగానే వేగులుగా గత పాలకమండలి పెద్దలకు చేరవేసి రాజకీయం చేస్తున్నారనేది ప్రధాన ఆరోపణ. ఇదే విషయంగా ఏడాదికాలంగా టిటిడిపై దుష్ప్రచారాలు సాగడం, పనిగట్టుకుని కొందరు ప్రతిదీ భూతద్దంలో చూపేలా కారణమవుతున్నారనేది బోర్డుక అందిన సమాచారం. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు ముందు ఇఒగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన సింఘాల్ పాలనను గాడిన పెట్టడానికి భారీ వ్యూహాన్ని రూపొందించారు. బ్రహ్మోత్సవాలు ముగియగానే వారంరోజుల్లో ఒక్కసారిగా డిప్యూటీ ఇఒ స్థాయి అధికారులను పూర్తిగా బదిలీ చేసి టిటిడిలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారనేది ప్రస్ఫుటమవుతోంది. గత వైసిపి పాలనలో ,టిటిడి బోర్డులో బదిలీలకు గురైన డిప్యూటీ ఇఒలను పూర్తిగా స్థానచలనం చేశారు. తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒగా ఉన్న ఎం.లోకనాథంను తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఇఒగా, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ పి,హారేంధ్రనాథ్‌ను ఏకంగా మళ్ళీ రెండవసారి తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒగా నియమించారు. తిరుమలలో వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ (ఆర్1)భాస్కర్‌ను టిటిడి పరిపాలన భవనంలోని సర్వీసెస్ విభాగానికి, ఇక్కడ ఉన్న గోవిందరాజన్‌ను తిరుమల కల్యాణకట్టకు, అన్నదానం డిప్యూటీ ఇఒగా సెల్వంను, వసతికల్పనవభాగం డిప్యూటీ ఇఒ(ఆర్1)గా అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్రను నియమించారు. ఆర్2గా ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు. తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒగా గోవిందరాజస్వామి ఆలయం నుండి శాంతిని, కల్యాణకట్టనుండి వెంకటయ్యను తిరుపతి అన్నదానం డిప్యూటీ ఇఒగా బదిలీ చేశారు. ఇక రెండుమూడురోజుల్లో పూర్తిస్థాయిలో ఆలయం నుండి వసతికల్పన విభాగం, దాతల విభాగం, మార్కెటింగ్ విభాగంతోబాటు స్థానిక ఆలయాల్లో ఉన్న ,కీలకమైన కొన్ని విభాగాల సూపరింటెండెంట్‌లు,సీనియర్ అసిస్టెంట్‌లను బదిలీ చేసేందుకు రంగం సిద్ధంచేశారు.



## నకిలీ మద్యం సరఫరాను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం

### - ఎక్సైజ్, భూగర్భ గనుల మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,అక్టోబర్ 9,ప్రభాతవార్త :** రాష్ట్రంలో నకిలి మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్ మరియు భూగర్భ గనుల శాఖామంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.ఏపి సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్‌శాఖలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థవంతంగా పనిచేస్తుందని స్పష్టంచేశారు. నవోదయం కింద ఇప్పటికే 21జిల్లాలను సారారహిత జిల్లాలుగా చేయడం జరిగిందన్నారు.అక్రమ మద్యం నియంత్రణపై ఇప్పటికే సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఎట్టిపరిస్థితుల్లో రాష్ట్రంలో అక్రమ మద్యం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి రవీంద్ర పునరుద్ఘాటించారు.రాష్ట్రంలో 5ప్రాంతాల్లో ల్యాబ్‌లను ఏర్పాటుచేసి అవసరమైన తనిఖీలు చేసి నాణ్యమైన మద్యం సరఫరాకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.నకిలీ మద్యంపై మాజీ సీఎం తన సొంత మీడియాలో విషప్రచారం చేయిస్తున్నారని తప్పుడు కథకాలనై విచారణ జరిపించి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు.సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమీషనర్ శ్రీధర్,ఎన్‌పోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు.

## మిథున్‌రెడ్డి పాస్‌పోర్టు అందచేతకు అనుమతి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కేసులో నిందితునిగా ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డికి యుఎస్‌కు వెళ్ళేందుకు వీసాకు దరఖాస్తు చేసుకునేందుకు కోర్టు అనుమతి లభించింది. అమెరికా వెళ్ళేందుకు వీసాకు ధరఖాస్తు చేసుకోవాలని, సరెండర్ చేసిన పాస్‌పోర్టు ఇప్పించాలన్న ఎంపీ మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై విజయవాడ ఏసిబీ కోర్టులో విచారణ జరిగింది. పాస్‌పోర్టును అప్పగించేందుకు న్యాయాధికారి అనుమతించారు. ఎంపీ తరపు న్యాయవాది దీన్ని కోర్టు నుంచి తీసుకున్నారు.ఇక లిక్కరుస్కామ్ కేసులో బెయిల్ షరతులను సడలించాలని నిందితుడు గోవిందప్ప బాలాజీ వేసిన పిటీషన్‌పై విచారణను న్యాయస్థానం ఈ నెల 13కు వాయివా వేసింది. దీనిపై కౌంటర్ వేయాలని సిట్‌ను ఆదేశించింది. రాజ్ కెసిరెడ్డి బెయిలు పిటీషన్‌పై విచారణ 13కు వాయిదా పడింది.చాణక్య బెయిల్ పిటీషన్‌పై కౌంటర్ వేయాలని సిట్‌ను న్యాయాధికారి ఆదేశించారు. వెంకటేష్ నాయుడు ఫోన్‌ను తెరిచేందుకు ఆయన బయోమెట్రిక్ తీసుకునేలా అనుమతి ఇవ్వాలని కోరుతూ సిట్ దాఖలు చేసిన పిటీషన్‌పై వాదనలు ముగిసాయి. తీర్పు 13కు వాయిదా పడింది.ఈ కేసులో ముంబయికి చెందిన అనిల్ చోక్రా (ఎ-49) పేరును సిట్ కొత్తగా నిందితుల జాబితాలో చేర్చింది. ఈ మేరకు విజయవాడ ఏసీబీ కోర్టుకు మెమో సమర్పించింది.

## రతన్ టాటాకు చంద్రబాబు నివాళి

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** భారతమాత ముద్దుబిడ్డ, దివంగత భారత పారిశ్రామిక వేత్త రతన్ టాటా వర్ధంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవల్ని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఈ ఉదయం తన సోషల్ మీడియా అకౌంట్ ఖిఎక్స్ఖి ఖాతాలో చేసిన ఒక పోస్ట్‌లో రతన్ టాటాను స్మరించుకున్నారు. రతన్ టాటా మృతి చెంది ఏడాదవుతోంది. ఆయన పారిశ్రామిక దిగ్గజం. కరుణామయ మానవతా వాది, ఒక దార్శనికుడు, ఆయన వారసత్వం భవిష్యత్ తరాలకు శాశ్వతంగా స్ఫూర్తినిస్తుంది.. యువతకు మార్గనిర్దేశం చేస్తుంది.ఖి అని చంద్రబాబు అన్నారు. తన పోస్ట్ కు రతన్ టాటా ఫొటోను కూడా జత చేశారు రతన్ టాటా (19372024)టాటా గ్రూప్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దిగ్గజం. ఆయన అక్టోబర్ 9, 2024 న పరమపదించారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సౌకర్యాలు బాగున్నాయి

### - శ్రీవారి సేవలో పిఎసి కమిటీ

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు చక్కటి సౌకర్యాలు కల్పించారని, దేవుని దర్శనం అద్భుతంగా చేయిస్తున్నారని శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పి.రామాంజనేయులు తెలిపారు. కమిటీ సభ్యులు గురువారం తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. డిప్యూటీ ఇఒ భాస్కర్, ఓఎస్‌డి సత్రానాయక్ వీరికి స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు,. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి అన్నప్రసాదం రీల్స్‌పై దుష్ప్రచారం

### - ఫేస్‌బుక్‌లో తప్పుడు కథనంపై కేసు నమోదు

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులకు ఆకలి అనేది తెలియకుండా భక్తితో అన్నప్రసాదాలు స్వీకరించడంపై ఓ భక్తురాలు రీల్స్‌ను వక్రీకరిస్తూ ఓ వ్యక్తి తప్పుడుగా ఫేస్‌బుక్‌లో ప్రచారం చేయడంతో అతనిపై కేసు నమోదైంది. దేవుని అన్నప్రసాదంపై ఓ భక్తురాలు రీల్స్ చేసింది. దాన్ని వక్రీకరిస్తూ టిటిడి ఛైర్మన్‌కు, యాజమాన్యంకు అపకీర్తి కలిగించేలా హైదరాబాద్ వాసి మహమ్మద్‌రఫీ అనే వ్యక్తి తప్పుడుగా ప్రచారం చేస్తూ ఫేస్‌బుక్‌లో పెట్టాడు. దీనిపై విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఒ ఫిర్యాదుతో తిరుమల 1టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వైరల్ చేస్తున్న వీడియోలో మాజీ ఛైర్మన్ భూమన పేరు ప్రస్తావించాడు.

దీంతో వైసిపి కుట్రలు మరోసారి బట్టబయలైంది. తిరుమల క్షేత్రం టార్గెట్‌గా, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వైసిపి పేటిఎం బ్యాచ్ ఇలా అసత్య ఆరోపణలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇటీవల బోర్డు తీర్మానం చేసిన విషయం విదితమే. నిరంతర నిఘాతో ఎప్పటికప్పుడు చర్యలకు విజిలెన్స్ వింగ్ ఉపక్రమిస్తోంది.

## తిరుమలకొండపై భారీ వర్షం

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో గురువారం ఉదయం ఉన్నఫళంగా అర్ధగంట భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షంతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీటితో నిండిపోయాయి.



ఆలయం మాఢవీధులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షంతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఉదయం 11గంటల నుండి 11.40గంటల మధ్యజోరువాన కురిసింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షానికి తిరుమల ఆలయం ముందు వాననీరు మినీచెరువును తలపించింది. వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి.

## ఈ యేడాది దాదాపు రూ. 2,500 కోట్లతో రహదారుల అభివృద్ధి

### - ధ్వంసమైన బ్రిడ్జిలకు మరమ్మతు పనులు చేపడతాం: మంత్రి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి స్పష్టం చేశారు.. కాబట్టి క్షేత్రస్థాయిలో అధికారులు సైతం అందుకనుగుణంగా ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నేడు విజయవాడలోని ఈఎన్సీ కార్యాలయంలో ఆర్ బి శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.. రాష్ట్రంలో ఆర్ బీ శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులపై ఆర్ బీ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం. టీ కృష్ణబాబుతో కలిసి ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు.. రాష్ట్రంలో ఈ ఏడాది దాదాపు రూ. 2,500 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని, గత 10 ఏళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించిన పరిస్థితి లేదని మంత్రి వివరించారు.. రాష్ట్రంలో గత 5 ఏళ్ల పాలనలో మెజార్టీ రహదారులకు పట్టించుకోక అధ్వాన్నంగా మారిన క్రమంలో.. క్షేత్రస్థాయిలో రహదారుల పరిస్థితిపై ఒక అంచనాకు వచ్చేందుకు చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఆయా రహదారులకు సంబంధించి, పూర్తిగా పాడైన/ధ్వంసమైన రహదారులను ప్రాధాన్యత క్రమంలో 3 గ్రూపులుగా ఎంపిక చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రహదారుల అభివృద్ధి పనుల్లో... గతంలో విదీతీ దిళినీ కింద రద్దయిన 650 కి.మీ పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను మంత్రి నొక్కిచెప్పారు.. ప్రజలు, వాహనదారులు ఎక్కువగా వినియోగించే రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల ప్రభావం పడుతుందన్నారు.. రాష్ట్రంలో రహదారులపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్న క్రమంలో క్షేత్రస్థాయిలో అధికారులు సైతం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.. ప్రస్తుతం వర్షాకాలం పూర్తవుతున్న క్రమంలో రహదారులు అభివృద్ధి పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు..గత ప్రభుత్వంరహదారులను నిర్వీర్యం చేసిన క్రమంలో.. మళ్లీ పూర్తి స్థాయిలో విదీతీ పనులను పట్టాలెక్కించేందుకు త్వరలో ఆయా కాంట్రాక్టర్ లతో సమావేశం ఏర్పాటు చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే చేసిన రహదారుల పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు చెల్లింపులు చేపట్టడం ద్వారా.. రాబోయే రోజుల్లో వారు మిగిలిన పెండింగ్ పనులను చేపట్టడానికి ఆసక్తి చూపే అవకాశం ఉంటుందని తెలిపారు.



ఆర్ బిశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

## డిసెంబర్‌లో మూడు రోజుల దర్శనాల కోటాకు బ్రేక్!

### - ఆన్‌లైన్ విధానంపై ముందుగానే అప్రమత్తమైన టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియలు రానున్న డిసెంబర్ 31వతేదీ రావడంతో ఆనెలలో ఆన్‌లైన్ దర్శనాల కోటా మూడు రోజులు విడుదలను టిటిడి నిలుపుదలచేసింది. డిసెంబర్ 31 వైకుంఠ ఏకాదశి కావడంతో ముందుగానే రెండురోజుల డిసెంబర్ 29,30 తేదీలకు సంబంధించిన ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వర్చువల్ దర్శన టిక్కెట్ల విడుదలను రద్దుచేసింది. తిరిగి ఆ తేదీల్లో దర్శన టిక్కెట్లు విడుదలను వెల్లడిస్తామని టిటిడి తెలిపింది. సాధారణంగా ప్రతినెలా 18వతేదీగానీ, 19వతేదీగానీ 90 రోజులకు ముందుగానే (మూడునెలల దర్శనాలు) అన్ని రకాల దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్ లో కోటాను టిటిడి ఐటి విభాగం విడుదల చేస్తుంది. ఈ టిక్కెట్లు లక్కీడిప్‌లో కొన్నిటిని, మిగిలినవి ముందు వచ్చినవారికి ముందు అన్నట్లు కేటాయిస్తారు. అయితే డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ప్రారంభంకానుండటం, ఆ మాసంలో ఏకాదశికి వైకుంఠ ద్వారాలు తెరచి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించడం సంప్రదాయం. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో కోటా కూడా ముందుగానే విడుదల చేస్తుంది. అయితే గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని ఈ సారి ఆ కోటాను పూర్తిగా నిలుపుదలచేసింది. రోజుకు 15వేల వరకు ఎస్ఇడి దర్శనాలు విడుదల ఉంటుంది. దీన్ని ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లుగా మార్పుచేస్తారా?లేక మరే ఇతరత్రా కారణాలతో ఈ దర్శనాలను ఆన్‌లైన్‌లో నిలుపుదలచేశారా అనేది స్పష్టత లేదు. ఏదీ ఏమైనా ఈ సారి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి టిటిడి అధికారులు ముందుగానే అప్రమత్తమయ్యారనేది తెలుస్తోంది. మరీ రానున్న 2026 జనవరినెల ఆన్‌లైన్‌లో దర్శనాల కోటాను ఈనెల 18వతేదీ టిటిడి విడుదల చేయనుంది. ప్రతినెలా విడుదలవు తున్న ఆన్‌లైన్ కోటా దర్శన టిక్కెట్లును ఎస్ఇడి నుండి ఆర్జితసేవలు, వర్చువల్ ఆర్జితసేవలు, అంగప్రదక్షిణ, వృద్ధులు దివ్యాంగులుఉన్నారు.

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

-రాఛెల్

# చిత్తశుద్ధి లేని చట్టాలెందుకు?

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా, కఠిన శిక్షలు తప్పవని ప్రకటనలతో హెచ్చరిస్తున్నా అవేమీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నాయి. ఆటపాటలతో, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన లక్షలాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల మాటలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి పకడ్బందీగా సరికొత్త చట్టాలు తీసుకొచ్చామని నేతలు చెప్పుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒకమార్గంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటి కంటే ముఖ్యంగా ఏళ్లతరబడి మగ్గుతున్న బాలకార్మికులను ఆ కూపం నుంచి బయటకు తీసుకువచ్చినా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది అధికారులందరికి తెలిసిన సత్యమైనా ప్రభుత్వాన్ని నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. అందుకే చట్టాలు, శిక్షలు కాగితాలకే పరిమితం కావడంతో బాలకార్మిక వ్యవస్థ నిరాటంకంగా కొనసాగుతున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్ర మోడీ వరకు అటు రాష్ట్రపతులందరూ బాలలపట్ల అత్యంత ప్రేమాదరణలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఆ దిశలో ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. అంతెందుకు రాజ్యాంగంలోని ఇరవైనాలుగోవ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పధ్నాలుగు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను, వ్యక్తులుకానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా అదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలకు వయసుకు మించిన భారం అప్పగించకూడదని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోగా మరింత పెరుగుతుండడంతో 1986లో పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులను పిల్లలతో చేయించకూడదని మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టాలకు విరుద్ధంగా బాలకార్మికులను పనిలో నియమించుకునేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. 1994లో ఈ విషయంలో ఆందోళన చెందిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా అప్పటి ప్రధాని పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేల నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించారు. అది కూడా కాగితాలకే పరిమితమైంది. రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మిక సంఖ్యను, పరిస్థితులను చూసి ఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించింది. దీంతో ఉన్న చట్టాలతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం సాధ్యం కాదని, భావించిన కేంద్ర ప్రభుత్వం ఆ యేడాది అక్టోబరు పదిన కొత్త చట్టానికి శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా ఇళ్లలో పనిచేస్తున్న లక్షలాది మంది బాలకార్మికుల భవిష్యత్‌కు భరోసా కల్పించి, వారికి అక్షరాలునేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశలో నడుం బిగించింది. పెద్దఎత్తునే హడావుడి చేశారు. ముఖ్యంగా బాలకార్మికులను నిబంధనలకు విరుద్ధంగా నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. ఇళ్లలో హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేస్తున్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చి వారికి విముక్తి కల్పిస్తున్నట్లు ప్రకటనలు చేశారు. అంతవరకు బాగానే ఉంది. కానీ వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. దీంతో ఆ పిల్లలు తిరిగి పాతబాటే మేలని భావించిఆవైపే మొగ్గుచూపారు. తల్లిదండ్రుల్లో కూడా ప్రభుత్వం కల్పించే పునరావాస కార్యక్రమాల మీద నమ్మకం కలగలేదు. ఇటు చదువు రాక, అటు పనిరాక, రెంటికి చెడ్డరేవడిలాతయారై మరో మార్గంలో ప్రయాణిస్తారనే భయాందోళనలకు గురయ్యారు. దీంతో వారు కూడా పాతమార్గంవైపే మొగ్గు చూపారు. దీనికితోడు కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో లక్షలాది మంది బాలకార్మికులు పాతబాటవైపే నడవడం ప్రారంభించారు. లేతవయసులో చదువు సంధ్యలతో ఆడుతూ పాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో ఒక్కసారి మనస్సు పెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగు తెంచుకొని పుట్టిన కన్నబిడ్డను కేవలం డబ్బుకోసమే పరాయిపంచకు పంపడానికి కారణం వారి ఆర్థిక పరిస్థితేనన్నది నగ్నసత్యం. ఆ పిల్లలు చేయలేని, చేయరాని పనులెన్నో చేస్తూ మరెన్నో బాధలు అనుభవిస్తున్నారన్న విషయం ఆ తల్లిదండ్రులకు తెలియంది కాదు. అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టంలేని ఆవ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దరిద్రమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతవరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

మనల్ని గాయపరిచినవారితో మనల్ని పోల్చుకోకపోవడమే సరైన ప్రతీకారం.



జేన్ పోర్టర్

మహనీయుడు మరణాసన్నదశలో మామూలు మాటలు మాట్లాడినా అవి దైవ వాక్యాలుగానే పరిణమిస్తాయి.



స్వీడెన్ బర్గ్

# ప్రజావాక్కు



### గ్రామీణ ప్రాంత రోడ్లను బాగు చేయాలి

ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంత రోడ్లు ప్రమాదకరంగా మారాయి. చాలా గ్రామాలలో పొలాల నుండి భారీగా కురిసిన వర్షపు నీరు రోడ్ల పై నుండి ప్రవహించి రోడ్లు కోతకు గురైయ్యాయి. ఈ పరిస్థితుల్లో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగే విధంగా తయారయ్యాయి. అదే విధంగా రోడ్ల వెంట కంపచెట్లు పెరిగి వాహనదారులు గాయపడే విధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి. కనీసం గుంతలలో మట్టినైనా నింపివాహన దారులు ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలి.

- తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా

### ఉద్యోగాల కోత

ఇప్పటి వరకు ఇంజనీరింగ్ విద్య చదివిన వారందరూ అధిక జీతాలకు ఆశపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎగబడి దేశ విదేశాలలో ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇంకా ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. ఏటా లక్షల మంది దేశవ్యాప్తంగా ఇంజనీర్లు పుట్టుకువస్తున్నారు. వీరందరికి ఉద్యోగాలు దొరకక బ్యాంకులలోనూ, ఇతర ప్రభుత్వ ప్రయివేటు సంస్థలలోను చిన్నదో పెద్దదో ఎంతో కొంత జీతానికి పని చేస్తున్నారు. పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఈమధ్యతమ సీనియర్ ఉద్యోగులను వేలసంఖ్యలో తొలగిస్తున్నారు. తక్కువజీతంలో కొత్తవారిని తీసుకుంటున్నారు. చాలా మంది ఇళ్ళు, బళ్ళు కొని బ్యాంకులకు ఇన్‌స్టాల్‌మెంట్లు కడుతున్నారు. వీరి ఆర్థిక భవిష్యత్తు అంధకారమవుతున్నది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఎన్నికలలో విద్యార్హతలు నిర్ణయించాలి

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో నేరస్తులుగా జైలుశిక్షఅనుభవించిన వారిని, హత్యలు, కొన్నిపోలీస్ కేసులు ఉన్న వారిని నేరస్తులుగా శిక్ష పడిన వారిని, ఎన్నికలలో పోటీ చేసే అర్హతను కట్టడి చేయాలి. ఎన్నికలలో పోటీ చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ అనర్హులుగా ప్రకటించాలి. స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు విద్యా అర్హతలు నిర్ణయించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### దగ్గు మందు నిషేధం

ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు కొన్ని దగ్గు మందులపై నిషేధం విధించడం ప్రజారోగ్య పరిరక్షణలో ఒకముఖ్యమైన నిర్ణయంగా చెప్పుకోవచ్చు. మార్కెట్‌లో లభించే కొన్ని సిరపులు, మందుల్లో ప్రమాదకరమైన రసాయనాలు ఉండటం, వాటి వాడకం చిన్నారులలో, యువతలో వ్యసనానికి దారి తీస్తుండటం గమనార్హం. ముఖ్యంగా కోడైన్ వంటి పదార్థాలు కలిగిన దగ్గు సిరపులు మత్తు పదార్థాలుగా మారి ఆరోగ్యానికి హానికరమవుతున్నాయి. ఈ పరిస్థితిని అరికట్టడానికి కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ కొన్ని బ్రాండ్లను నిషేధించడం సముచితం. దీని ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి, వైద్యుల సలహా లేకుండా మందులు వాడే అలవాటు తగ్గుతుంది. తల్లిదండ్రులు పిల్లలకు మందులు ఇచ్చేటప్పుడు వైద్యుని సూచన తప్పనిసరిగా తీసుకోవాలి. దగ్గు మందు నిషేధం అనేదికేవలం నియంత్రణచర్య మాత్రమే కాదు ఇది ఆరోగ్య భద్రతకు, సమాజం మేలుకు దారితీసే నిర్ణయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### స.హ. చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

సమాచార హక్కుచట్టం వారోత్సవాల్లో సమాచారహక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది, చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలుపాలి సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగులవిధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చు. దేశభద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలి. ప్రతిప్రభుత్వ కార్యాలయంలో పౌరసమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి వివరాలు ఉండాలి. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాల్ పల్లి జిల్లా

### దాడి గర్హనీయమైంది

సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపయిన జరిగిన దాడి గర్హనీయమయింది. కోర్ట్ సెంట్రల్ హాల్‌లో అందరూ చూస్తుండగా జరగడం ఒక కారణం రెండు అతని పదవికి అతని అభిప్రాయ స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా సదరు న్యాయమూర్తి వ్యవహారం ఉంది. కజురాహో విగ్రహం విషయంలో దాఖలు అయిన పిల్ విషయంలో సదరు ప్రధాన న్యాయమూర్తి వ్యక్తికరించిన అభిప్రాయంకు మీడియా అత్యంత ప్రాధాన్యత ప్రచారం కల్పించింది. మీడియా కొంత సంయమనం వహిస్తే బాగుండు.

-భారత అవినాష్, జనగామ

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# చరిత్రతో ప్రయోగాలు చేయెద్దు!

**ఆర్.యస్.యస్ భారతీయ నాగరికత ప్రతిబింబిస్తున్న తత్వశాస్త్రానికి కస్టోడియన్ అని బిజెపి నాయకులన్నా, జాతిపిత గాంధీ ఆధునిక వైతాళికుడు జవహర్‌లాల్ నెహ్రూ వల్లనే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెసు చెప్పుకున్నా, చిదంబరం, శశిథరూర్ లాంటి నాయకులురాజకీయ లబ్ధిపొందాలనే తాపత్రం తమమాటల్లో అర్ధనిజాలు వక్కాణించినా, ఆర్‌యస్‌యస్, వాజ్‌పాయ్ ప్రతిభాపాటవాలను బిజెపి నాయకులు ఇప్పుడు తెరమీదకుతెచ్చినా భారత ప్రజలకు ఇప్పుడు ఒరిగేదేమీ లేదు. కలిసికట్టుగా ఆనాడు పోరాడబట్టే స్వాతంత్ర్యం ఈ దేశానికి వచ్చింది. ఇప్పుడున్న రాజకీయ నాయకులలో కొందరు అప్పుడు పుట్టలేదు కూడా! అందుకే ఆ ఫలాలను అందుకుంటూ, చెట్టుకాయలను అమ్ముకునే ప్రయత్నం ఈనాటి నాయకులు చేయడం న్యాయం కాదు. ఇప్పుడిప్పుడే మనదేశం అన్నివిధాలా ముందంజ వేస్తున్నది. దయచేసి వెనకకులాగే ప్రయత్నాలు చేయడం భావ్యం కాదు.**



రావులపాటి సీతారాం రావు

కాలగమనాన్ని ఎవరూ ఆపలేరు! చరిత్రను ఎవరూ తిరిగిరాయలేరు. కొందరి ప్రయత్నం చరిత్రను మార్చాలనే సంకల్పం, అందుకు తగ్గ ఏర్పాట్లు ఈ మధ్యకాలంలో విజ్ఞులు గమనిస్తూనే ఉన్నారు. ఎందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయంటే జవాబు ఒక్కటే కళ్లముందు కదలాడుతున్నది. ప్రస్తుత పరిస్థితులను తమకు అనుకూలంగా మల్చుకోవాలనే ఆరాటం వల్ల కొందరు చరిత్రను తిరగతోడుతున్నారు. అర్ధ సత్యాలను అనుకూలంగా విశ్లేషిస్తున్నారు. ఒక చిన్న ఆధారంతో మూలాలనే సమూలంగా పెళ్లగించాలనే ప్రయత్నంలో పడ్డారు. ఒక్కమాటలో చెప్పాలంటే చరిత్రతో రాజకీయాలు చేస్తున్నారు. రెండు, మూడు వార్తా కథనాలు ఈ మధ్య కావాలనో, మరెందుకనో బహుళ ప్రచారంలో ఉన్నాయి. వీటి ప్రస్తావన కేవలం ఈ కథనాల ఆధారంతో పార్టీలు పబ్బం గడుపుకుందామనే ఆలోచనను బహిర్గతం చేసేందుకే! అయితే ఒక కథనం ఈ నాటి యువతకు మార్గదర్శకంగా నిలిచే కథనం. ఒక విధంగా చరిత్ర సంగతి వదిలేస్తే, ఆ కథనం జాతిని మరొక్కసారి మేల్కొలిపి, సరైన మార్గంలో పెట్టేదే! ఈ కథనంలో రాజకీయ ప్రమేయం పసిగట్టడానికి ఆధారాలు లేవు. కానీ ఈ మంచి వార్తను కూడా రాజకీయ నాయకులు తమపార్టీలకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తారని హెచ్చరించేందుకే! నవజీవన్ ప్రెస్ ప్రచురించిన 'ది స్టోరీ ఆఫ్ మై ఎక్స్‌పరిమెంట్స్ విత్ ట్రూత్' ఇప్పటివరకు అరవై ఒక్క లక్షల కాపీలు 17 భాషలలో అమ్ముడుపోయింది. అంతకంటే బహుశా ఎక్కువకాపీలే ప్రజలు తెచ్చుకొని చదివి ఉండవచ్చు. ఈ వంద సంవత్సరాలలో ఆ పుస్తకం 'బెస్ట్ సెల్లర్'గా పేరు తెచ్చుకుంది. జాతిపిత మహాత్మాగాంధీ రాసిన రచన అప్పట్లో పీరియాడికల్‌గా నవజీవన్ ట్రస్ట్ నుంచి నవంబరు 1925లో మొదలైన విషయం చాలా మందికి తెలియకపోవచ్చు కానీ, 'గాంధీ' గొప్పతనం దాదాపు జాతి, జాతిపితను మరిచిపోయిన తరుణంలో రిచర్డ్ అటెన్‌బరో సినిమా 'గాంధీ'ని మరొక్కసారి మహత్తరంగా జ్ఞప్తికి తెచ్చింది. 'లగేరహో మున్నాభాయి' హిందీ సినిమాతో మహాత్మా ముఖ్యంగా యువతకు దగ్గరయ్యారు. ఆసక్తిపరంగా ఇప్పుడు ఈ పుస్తకం కథ బయటకువచ్చింది. అయితే ఇంతవరకూ ఏ రాజకీయ పార్టీలూ గాంధీ మహాత్ముడిని తమ రాజకీయ పార్టీలో ఉత్పన్నమవుతున్న ఏ సమస్యతో ముడిపెట్టకపోవడం చాలా మంది పాతకాలం వారికి ఊరట కలిగిస్తున్నది. ఈ మధ్యన కాంగ్రెసులో సీనియర్ నాయకుడిగా ఎంతో అనుభవం గడించిన పి. చిదంబరం ఒక టి.వి ఇంటర్వ్యూలో చెప్పిన అంశం సెన్సేషనల్‌గా మారింది. కావాలనే ఆ ప్రస్తావన తెచ్చారో ఏమో కానీ ఇప్పుడున్న పరిస్థితులలో కాంగ్రెసు పార్టీకి మరో సమస్యను ఆయన ఇంటర్వ్యూ తెచ్చిపెట్టింది. 'ముంబాయిలో 26/11 ఉగ్రవాద దాడుల తర్వాత మన్మోహన్ గవర్నమెంట్ పాకిస్థాన్ ప్రభుత్వానికి ధీటుగా ప్రతిదాడులతో జవాబు ఇవ్వడానికి సిద్ధమైనా, ఆగిపోయింది. బహుశా అమెరికా ఒత్తిడి వల్ల కావచ్చు' అని ఆ ఇంటర్వ్యూలో ఇచ్చిన అంశం సారాంశం. ఇన్నేళ్ల తర్వాత చిదంబరం ఎందుకు



ఈ రహస్య సమాచారాన్ని అందివ్వాలని ఆశించారో తెలియదు. కానీ ఈ మాటలు మాత్రం కాంగ్రెస్ పార్టీని మరింత బలహీనపర్చడానికి కారణంగా మారాయి. టారిఫ్‌లతో తన విదేశాంగ విధానంతో భారత్‌ను ట్రంప్ తక్కువ చూపు చూస్తూ, ప్రధానికీ, బిజెపి నాయకత్వం వహిస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్న ఈ తరుణంలో ఎందుకు ఎన్నో పదవులు అనుభవించి కాంగ్రెసులో ప్రముఖ స్థానాన్ని పొందిన తమిళనాడు చిదంబరం కావాలనే ఈ నిప్పురవ్వ వదిలాడా, లేక యాదృచ్ఛికంగా ఈ సంగతి బయటపడిందా అన్న సంగతి అటుంచితే, బిజెపి పని మాత్రం గారెలబుట్టలో పడ్డట్లయింది. ఉగ్రవాదులు కాశ్మీర్‌లో చేసిన పహల్గాం దాడి తర్వాత భారత్, ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌ను భయంకరంగా నిర్వీర్యులను చేసింది. ప్రపంచ దేశాలు భారత్ ఆయుధ సంపత్తితో పాటు దాడి నైపుణ్యాన్ని గుర్తించాయి. కాంగ్రెసు పార్టీతోసహా అన్ని పక్షాలూ ఆర్మీ దాడిని శ్లాఘించక తప్పలేదు. ఇటువంటి తరుణంలో దిక్కుతోచక ట్రంప్ అదే పనిగా తానే పాకిస్థాన్, భారత్‌ల మధ్య ఘర్షణలు ఆపానని, ప్రచారం చేసుకున్నా, ప్రపంచ దేశాలు నమ్మలేదు. అనేక రకాల ఆర్థిక, దౌత్యపరమైన ఇబ్బందులు అమెరికా దేశం సృష్టించాలని ప్రయత్నించినా భారత్ పైచేయే అందరికీ కనపడింది. ఇలాంటి పరిస్థితులలో చిదంబరం బయటపెట్టిన రహస్యం లాంటి ఆ మాట (ఎంతవరకు నిజమో కాని) ఒక్కసారి కాంగ్రెసు పార్టీని పాతాళంలోకి తోసేసింది. అంతకు మునుపుకొందరు కాంగ్రెస్ నాయకులు కూడా ఇలాంటి మాటలతో ప్రతిపక్షమైన కాంగ్రెసును బలహీనపర్చారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ నిష్క్రియా పర్వాన్ని మాత్రమే ఎత్తిచూపుతున్నారు కానీ, చిదంబరం ఆ విధంగా ఈ తరుణంలో మాట్లాడటం భావ్యం కాదని మాటవరుసకైనా అనటం లేదు. అలా అనాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వారికి అనుకూలమైన పరిణామాలను ఎందుకు వదులుకుంటారు. చిదంబరం ప్రకటనకు విరుగుడుగా కాంగ్రెసు అధ్యక్షుడు ఖర్గే దేశమంతా స్వాతంత్ర్యం తెచ్చుకోటానికి బ్రిటిష్ వారితో పోరాడుతుంటే ఆర్.ఎస్.ఎస్ బ్రిటిష్ ప్రభుత్వానికే సహకరించిందని మళ్లీ పాత పాటనే తెరమీదకి తెచ్చారు. గాంధీ పుస్తకాన్నిగురించి అనుకోకుండా వచ్చిన కథనం ఆధారంగా గాడ్సే ఉదంతం కాంగ్రెస్ అనుకూలురు తెరమీదికి తెచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఇలాంటి వ్యర్థ ప్రయత్నాలతో ఇప్పుడిప్పుడే అగ్రస్థానం వహిస్తూ ఆర్థికపరంగా ఆర్మీపరంగా, అభివృద్ధిపరంగా ముందుకు దూసుకొని వెళ్తున్న మన దేశ ప్రతిభను రాజకీయాలతో దిగజారుస్తున్నందుకేఆశ్చర్యపడాలి. ఆర్‌యస్.యస్ భారతీయ నాగరికత ప్రతిబింబిస్తున్న తత్వశాస్త్రానికి కస్టోడియన్ అని బిజెపి నాయకులన్నా, జాతిపిత గాంధీ ఆధునిక వైతాళికుడు జవహర్‌లాల్ నెహ్రూ వల్లనే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెసు చెప్పుకున్నా, చిదంబరం, శశిథరూర్ లాంటి నాయకులురాజకీయ లబ్ధిపొందాలనే తాపత్రం తమమాటల్లో అర్థనిజాలు వక్కాణించినా, ఆర్‌యస్‌యస్, వాజ్‌పాయ్ ప్రతిభాపాటవాలను బిజెపి నాయకులు ఇప్పుడు తెరమీదకుతెచ్చినా భారత ప్రజలకు ఇప్పుడు ఒరిగేదేమీ లేదు. కలిసికట్టుగా ఆనాడు పోరాడబట్టే స్వాతంత్ర్యం ఈ దేశానికి వచ్చింది. ఇప్పుడున్న రాజకీయ నాయకులలో కొందరు అప్పుడు పుట్టలేదుకూడా! అందుకే ఆ ఫలాలను అందుకుంటూ, చెట్టుకాయలను అమ్ముకునే ప్రయత్నం ఈనాటి నాయకులు చేయడం న్యాయం కాదు. ఇప్పుడిప్పుడే మనదేశం అన్నివిధాలా ముందంజ వేస్తున్నది. దయచేసి వెనకకు లాగే ప్రయత్నాలు చేయడం భావ్యం కాదు. ●

# 'కడుపుకోత'లు తెలంగాణలోనే ఎక్కువ!

డాక్టర్ మధుసూదన్ రెడ్డి బుర్ర

గర్భం దాల్చడం ఓ మధుర అనుభూతి. మాతృత్వం ఓ దేవుడిచ్చిన వరం. సహజ ప్రసవం ఓ అద్భుత అదృష్టం. సహజ ప్రసవంతో మాతాశిశు ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయి. అన్నీ తెలిసిన నడవంత్రపు నరులు తీరొక్క ఆలోచన చేస్తున్నారు. పిల్లల్ని కనడం భూమిని మోసినంత భారం అవుతున్నది. పిల్లల పెంపకంలో బాధ్యతలు బాధలతో కూడినవే అంటూ విపరీత ఆలోచనలు చేస్తున్నాం. కుటుంబ నియంత్రణ బహుళ ప్రచార దీవెనలతో వన్ ఆర్ నన్ నినాదాన్ని నిజం చేస్తున్నాం. సహజ ప్రసవంలో ప్రసవ వేదన పడలేమంటూ, మంచి ముహూర్తాలు చూసి ఆయా సమయాలకు ఆపరేషన్ ద్వారా అవాంఛనీయ కృత్రిమ ప్రసవాలకు మొగ్గు చూపుతున్నాం. సుముహూర్తాలను చూసుకొని కడుపు కోతలు, అధిక బిల్లుల వసూలుకు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్న అనైతిక ఆచారాలు, పూర్తి అవగాహన లేకపోవడం లాంటి పలు కారణాలతో క్రమంగా సహజ ప్రసవాలు తగ్గుతూ సిజేరియన్ ఆపరేషన్లు పలు రెట్లు పెరుగుతున్నాయి. ఆధునిక ప్రసవాల్లో సహజ ప్రసవాలు అరుదైపోతున్నాయి. మాతాశిశు ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నాం. ప్రపంచ స్థాయిలో నేడు సిజేరియన్ ప్రసవాలు 21 శాతం జరుగుతుండగా, ఇవి 2030నాటికి 28 శాతానికి పెరగవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. భారత్‌లో 2016లో 17.2 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ ద్వారా జరుగగా, 2021లో అది 21.5 శాతానికి పెరగడం గమనించారు. 2021లో ప్రైవేట్ ఆసుపత్రి ప్రసవాల్లో ఏకంగా 47.4 శాతం ప్రసవాలు,




ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా జరిగినట్లు లాంసెట్ దేశవ్యాప్త విస్తృత అధ్యయనాల ద్వారా తెలుస్తున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం కేవలం 15శాతం కన్న తక్కువగా కావలసిన సిజేరియన్ ప్రసవాలు నేడు భారతదేశవ్యాప్తంగాపలు రాష్ట్రాల్లో అత్యధిక శాతం నమోదు కావడం విచారకరం. దేశంలో సిజేరియన్ ప్రసవాలు అత్యధికంగా తెలంగాణ రాష్ట్రంలో 60.7 శాతం వరకు జరుగుతున్నాయని, అతి తక్కువ సిజేరియన్ ప్రసవాలు నాగాలాండ్‌లో 5.2 శాతం మాత్రమే జరుగుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా తమిళనాడులో 44.9 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 42.4 శాతంగా సిజేరియన్ ప్రసవాలు నమోదు అయ్యాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో మేఘాలయాలో 8.2 శాతం, బీహార్‌లో 9.7 శాతం మాత్రమే సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నాయి. పేదలతో పోల్చితే ధనిక వర్గాల్లో ఐదు రెట్లు అధికంగా సిజేరియన్ ప్రసవాలు జరుగుతున్నట్లు స్పష్టం అవుతున్నది. సహజ ప్రసావాలకు వైద్యులు, వైద్య సిబ్బంది ఎక్కువ సమయం, శ్రమ కేటాయించాల్సి వస్తున్నది. సిజేరియన్ ఆపరేషన్ ప్రసవాలు కేవలం గంటలో పూర్తి కావడంతో వైద్యులకు, ప్రసవించిన తల్లులకు శ్రమ తగ్గుతోంది. ప్రసవ సమయంలో మాతాశిశు ఆరోగ్యానికి ప్రమాదం కావచ్చని భావించినపుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించాలి. సహజ ప్రకృతి ప్రసవాలకు అవకాశం ఉన్నప్పటికీ సిజేరియన్ ప్రసవాలను ఆశ్రయించడం తల్లి బిడ్డలకుఆరోగ్యకరం కాదు. సహజ ప్రసవాలతో శిశువులపై మాతృత్వ అనుభూతులు తియ్యగా ఉంటుంది. ప్రకృతి నియామకాలకు విరుద్ధంగా వేసే ప్రతి అడుగు అనర్థానికి దారి తీస్తుందని గమనించి సహజ ప్రసవాలకు పట్టం కడదాం. ●

# ఒత్తిళ్లే మానసిక వైకల్యానికి మూలం

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రతీ ఏడాది అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నాం. నేటి ఔత్సాహిక యువతరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలున్న వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు వాటిని బయటకు చెప్పుకోలేక సతమవుతూ ఉంటారు. సమాజం వాటిని మరొక కోణంలోనే చూస్తున్న ఈ నేపథ్యంలో మానసిక అనారోగ్య సమస్యను సాధారణ అనారోగ్యంగా భావించాలని తెలిపేందుకే ఈ రోజు నిర్వహిస్తున్నారు. 1992లో వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మనిషి పుట్టాక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతుంది. ఐతే చిన్న వైకల్యం ఉన్నా అది జీవితాంతం అతడిని పీడిస్తుంది. కొందరు పుట్టుకతో ఆరోగ్యకరంగా బాగానే ఉన్నప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారిపోతుంటారు. నిజానికి మనలో 40 శాతం పిచ్చివాళ్ళేనేది నిపుణుల అంచనా. అది మెడికల్ అనాలిసిస్ మాత్రమే. ఇంకా ఫ్రాంకుగా, నిఖార్సుగా చెప్పాలంటే పూర్తి నార్మల్‌గా వుండే వాళ్లు బహుశా ఏ రెండు శాతమో వుంటారు. మనచుట్టూ ఎంత అబ్ నార్మాలిటీ? ఎన్ని వింత పోకడలు? తిండి పిచ్చి, డబ్బు పిచ్చి, నగల పిచ్చి, పుస్తకాల పిచ్చి, పేరుపిచ్చి, సినిమాల పిచ్చి, గొప్పలు చెప్పడం, అప్పులు చేయడం ఆడంబరాలు పోవడం, షాపింగు, అతివాగుడు, మితిమీరిన కోపం వైద్య పరిభాషలో డిప్రెషన్, యాంగ్జయిటీ, యాంగ్జయిటీ న్యూరోసిస్, బైపోలార్ డిజార్డర్, సోషల్ యాంగ్జయిటీ డిజార్డర్, పానిక్ డిజార్డర్, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్, ఫోబియా, మానియా స్కిజోఫ్రీనియా, డిల్యూషనల్ డిజార్డర్, స్లీప్ డిజార్డర్ ఇమ్నియా), ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్, సుపీరియారిటీ కాంప్లెక్స్ ఇల్యూషన్, అడిక్షన్ లాంటి మానసిక వైకల్యాలు అనేకం ఉన్నాయి. స్థూలంగా చెప్పాలంటే మానసిక ఉద్రేకాలను నిగ్రహించుకోలేకపోవడమే రుగ్మతను తెచ్చిపెడ్తుంది. ఏ లక్షణమైనా సరే అవధులు దాటినప్పుడు అది పిచ్చి చేష్ట అవుతుంది. హద్దుల్లో మనం వుండి, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నంతవరకు ఎవరూ మనని తప్పుపట్టరు. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభమవుతుంది. మొత్తం 20 శాతం మంది బాలబాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది. భయంకర సంఘటనలు, సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వసాధారణమైన కారణంగా చెపుతారు. మానసిక సమస్యతో బాధపడే వారిని గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా వెంటాడుతాయి. మానసికంగా బలహీనంగా ఉన్నవారు పూర్తిగా ఆ సమస్యలో కూరుకుపోవడానికి కారణం సదరు వ్యక్తి కుటుంబ సభ్యులు కూడా కారణమవుతున్నారు. సమాజంలో మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం, కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి కొన్నిసార్లు విపరీతమైన కోపాన్ని ప్రదర్శిస్తూ అరుస్తూ పిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. వీరి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేదిగా ఉంటుంది. అమ్నోసియా ఇది కూడా సర్వసాధార



ణంగా కనబడేదే. వీరిలో కనిపించే లక్షణం మర్చిపోవడం. బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా చెప్పినవి, జరిగినవి మర్చిపోతుంటారు. ఆస్పర్జెర్స్ సిండ్రోమ్ వీరిని కూపస్త మండూకాలని చెప్పవచ్చు. సమాజంలో ఎవ్వరితోనూ వీరికి సంబంధాలు ఉండవు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. ఎవరితోనూ మాట్లాడేందుకు ఇష్టపడరు. ప్రత్యేకమైన వ్యక్తులుగా అగుపిస్తుంటారు. ఒత్తిడి అనేది చాలా పెద్దపదం. దీని కారణంగా చాలామంది ప్రాణాలు తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ ఒత్తిడి సమస్య కారణంగా వారిపై వారికి నమ్మకం సన్నగిల్లుతుంది. సంతోషకరమైన పండుగలు ఇతరత్రా ఏవివచ్చినా వాటిని జరుపుకునేందుకు ఆసక్తిచూపరు. ప్రతిదాన్ని విమర్శిస్తూ తిట్టుకుంటూ ఉంటారు. నలుగురితో కలిసి తిరగడం వీరికి అస్సలు ఇష్టం ఉండదు. ఇలాంటి వారి మానసిక స్థితిని మామూలు స్థితికి తీసుకు రాకపోతే ఆత్మహత్యలకు పాల్పడేందుకు అవకాశం ఉంటుంది. ఒబెసివ్ కంపల్సివ్ డిజార్డర్ అంటే వీరు ఒకరకంగా మతిమరుపు టైపే. పెట్టిన చోట వస్తువు ఉందో లేదో అని పదేపదే చెక్ చేసుకుంటూ ఉంటారు. అలాగే ప్రతి చిన్నదానికి చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఉన్న వస్తువులను లెక్కబెట్టడం, అకస్మాత్తుగా స్నానం చేయడం, తలుపులు వేసి ఉన్నాయో లేదో అని పలుమార్లు చెక్ చేసుకోవడం వంటివి చేస్తుంటారు. అలాగే వదిలేస్తే ఇవి కూడా ఆ వ్యక్తిలో ఆత్మహత్యల వైపు తీసుకెళతాయి. కాబట్టి మానసిక వైకల్యం ఉన్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంటుంది. వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది. వృద్ధులతో వ్యవహరించేటప్పుడు కాస్త సున్నితంగా ఉండటం చాలా అవసరం. సగటు ఆయుర్దాయం పెరగడంతోవృద్ధుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతోంది. వృద్ధుల సంఖ్యతో పాటే మలి వయసులో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్యాపెరుగుతోంది. మానసిక చికిత్సా విభాగానికి వచ్చే ప్రతి వందమందిలో 25 మంది వృద్ధులుంటున్నారు. వీరిలో అత్యధికులు డిప్రెషన్, నిద్రలేమి ఆందోళన, డిమెన్షియా వంటి ఆరోగ్యసమస్యలు వస్తున్నాయి. మానసిక రుగ్మతలు ఉన్నవారికి మెరుగైన చికిత్స అందుబాటులో ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చు. అలాంటి వ్యాధి సోకితే జబ్బు తీవ్రత కంటే ఎక్కువగా మనం తల్లడిల్లిపోతాం. మనతో బాటు మనవాళ్ళూ ఆందోళన చెందుతారు. జన్యుశాస్త్రం కుటుంబాలలో వస్తూ వుండే మానసిక రుగ్మతలు తమ కుటుంబంలో మరో ఏ సభ్యుడికైనా అటువంటివి ఉన్నట్లయితే, మిగతా వారు కూడా అటువంటి మానసిక రుగ్మతల బారిన పడే అవకాశాలను ఎక్కువగా కలిగి ఉంటారని సూచిస్తున్నాయి. మానసిక రుగ్మత, వైకల్యం అనేది అనేక జన్యువుల పరస్పరక్రియ, ప్రభావం (ఇంటరాక్షన్) వల్ల ఇతర అంశాలవల్ల అంటే ఒత్తిడి, దుర్వినియోగం, లేకపోతే ఒక శరాఘాతం (ట్రోమా) కలిగించే సంఘటన వంటివాటి వల్ల సంభవిస్తుంది. ఒక వ్యక్తి వారసత్వంగా ఈ రుగ్మతకు గురయ్యే అవకాశాన్ని కలిగి వున్నప్పుడు ఆ వ్యక్తిలో ఇవి అనారోగ్యాన్ని మరింత ప్రభావితం చేయడమో లేక అనారోగ్యాన్ని ఉసిగొల్పడమో చేస్తాయి. అంటు రోగాలు మెదడు దెబ్బ తినడానిక, మానసిక రుగ్మత వృద్ధి చెందడానికి లేక క్షీణించిపోతూ ఉండే పరిస్థితిని తెలియజేసే రోగ లక్షణాలతో సంబంధం కలిగివుంటాయి. ఉదాహరణకు పీడియాట్రిక్ ఆటో ఇమ్యూన్ న్యూరో సైకియాట్రిక్ డిజార్డర్ (పి.ఏ.ఎన్.డి.ఏ) గా పిలువబడే పరిస్థితి పిల్లలలో స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా అనేది అబ్సెస్సివ్‌కంపల్సివ్ డిజార్డర్ (నిరంతరం ఒకే భావంతో ఉండే స్థితి తప్పనిసరి, బలవంతమైన వైకల్యం) ఇతర మానసిక రుగ్మతలు పెరగడంతో సంబంధం కలిగి ఉంటుంది. మెదడులోని కొన్ని భాగాలలో లోపాలు కలుగడం లేక గాయాలు కలిగి వుండడం అన్నది కొన్ని మానసిక రుగ్మతలతో సంబంధం కలిగి ఉంటుంది. ●

# వస్తుందో.. రాదో!



## నోబెల్ 'శాంతి' పై ట్రంప్ నిర్వేదం

**వాషింగ్టన్, అక్టోబరు 9:** ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి ప్రకటనకు ఒక్క రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఏడు ప్రపంచ స్థాయి వివాదాలను పరిష్కరించానని చెప్పుకుంటూనే, ఆ పురస్కారం తనకు దక్కకపోవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తనకు బహుమతి ఇవ్వకుండా ఉండేందుకు నార్వే నోబెల్ కమిటీ ఏదో ఒక కారణాన్ని వెతుకుతుందని ఆయన జోస్యం చెప్పారు. గురువారం వైట్ హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. నాకు నోబెల్ బహుమతి వస్తుందో లేదో తెలియదు. మేం ఏడు యుద్ధాలను పరిష్కరించామని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెబుతారు. ఎనిమిదో వివాదం పరిష్కారానికి కూడా చాలా దగ్గరగా ఉన్నాం. రష్యా సమస్యను కూడా మేమే పరిష్కరిస్తామని భావిస్తున్నాను. చరిత్రలో ఏ నాయకుడూ ఇన్ని వివాదాలను పరిష్కరించి ఉండడు అని ట్రంప్ అన్నారు. అయితే, నోబెల్ కమిటీ మాత్రం తనకు పురస్కారం ఇవ్వకపోవడానికి ఏదో ఒక కారణం వెతుకుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఇలా అనుమానాలు వ్యక్తం చేస్తుండగా, వైట్ హౌస్ మాత్రం ఆయన్ను ది పీస్ ప్రెసిడెంట్ (శాంతి అధ్యక్షుడు) అంటూ అభివర్ణిస్తూ ఒక చిత్రాన్ని పంచుకుంది. ఇది ట్రంప్ వ్యాఖ్యలకు పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. ఇటీవల ఇజ్రాయెల్‌హమాస్ మధ్య తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించినట్లు ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. గతంలో భారత్‌పాకిస్థాన్ మధ్య నెలకొన్న సైనిక సంక్షోభాన్ని కూడా తానే పరిష్కరించానని ట్రంప్ పలుమార్లు చెప్పుకున్నారు. ఈ కారణంగానే పాకిస్తాన్ ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి సిఫార్సు చేసింది. అయితే, అమెరికా జోక్యం వల్లే కాల్పుల విరమణ జరిగిందన్న వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ డీజీఎంఓ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించామని, ఇందులో అమెరికా పాత్ర ఏమీ లేదని న్యూఢిల్లీ స్పష్టం చేసింది. తనకంటే ముందు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి రావడంపై పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్, ఈసారైనా తనకు ఆ పురస్కారం దక్కాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు.

# ఇక 'జైషే' మహిళా ఉగ్రవాదులు!

## పంథాను మార్చుకున్న అంతర్జాతీయ ఉగ్రసంస్థ



**ముజఫరాబాద్, అక్టోబరు 9:** ఆపరేషన్ సిందూర్ దెబ్బకు ఛిన్నాభిన్నమైన పాక్ ఉగ్ర సంస్థ జైషేమహ్మద్ కొత్త పన్నాగానికి తెర తీసింది. ఉగ్రకార్యకలాపాల్లో తొలిసారిగా మహిళలను రంగంలోకి దింపేందుకు సిద్ధమైంది. ఐసీస్, బోకో హారమ్, హమాస్, ఎల్‌టీటీఈ వంటి సంస్థలు మహిళా ఉగ్రవాదులను ఆత్మాహుతి దాడులకు ఉపయోగిస్తాయి. అయితే, లష్కర్ ఏ తాయిబాతో పాటు జైష్ మాత్రం మహిళలను యుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంచుతాయి. కానీ జైష్ తాజాగా తన పంథాను మార్చుకుంది. ఉగ్ర కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు మహిళలనూ రంగంలోకి దించేందుకు సిద్ధమైంది. ఇందుకు జైష్ అధినేత మసూద్ అజర్, అతడి సోదరు తల్హా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మహిళ ఉగ్రమూకల బృందానికి జమాత్ ఉల్ మోమినత్ పేరును ఖరారు చేశారు. ఈ దళానికి జైష్ అధినేత మసూద్ అజర్ సోదరి సాదియా అజర్ నేతృత్వం వహిస్తోంది. ఈ బృందంలో ఇప్పటికే జైషే ఉగ్రవాదుల భార్యలను చేర్చుకుంది. వీరితో ఆత్మాహుతి దాడులు చేయించేందుకు తర్ఫీదునిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత దళాలు జైష్ ప్రధాన కార్యాలయంపై జరిపిన దాడిలో సాదియా భర్త మరణించాడు. ఆర్థికంగా, సామాజికంగా బలహీన స్థితిలో ఉన్న మహిళలను జైష్ ఈ బృందంలో చేర్చుకుంటోంది. బహావల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హారీపూర్, మాన్సెరా ప్రాంతాల్లోని తన కేంద్రాల్లో మహిళలను రిక్రూట్ చేసుకుంటోంది. వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా రిక్రూట్‌మెంట్ చేసుకునేందుకు ట్రై చేస్తోంది. భారత్‌లో కూడా జమాత్ ఉల్ మోమినత్ కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధమైన జైష్ ఆన్‌లైన్ వేదికల ద్వారా జమ్మూకశ్మీర్, యూపీలో తన ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. దక్షిణాదిలోని కొన్ని ప్రాంతాలను కూడా జైష్ టార్గెట్ చేసింది. మతం పేరిట నగరాల్లోని విద్యావంతులైన మహిళను ఉగ్రవాదం వైపు ప్రోత్సహించేలా మక్కా, మదీనాల ఫొటోలతో కూడిన సర్క్యులర్‌లను జారీ చేసింది. ఇక ఆపరేషన్ సిందూర్ దాడుల్లో తమ కుటుంబంలోని పది మంది మరణించారని జైష్ అధిపతి మసూద్ గతంలో ప్రకటించాడు. తన సోదరి, ఆమె భర్త, మరో బంధువు, అతడి భార్య, మేనకోడలు, మరో ఐదుగురు చిన్నారులు మరణించినట్టు తెలిపారు. భారత్ 1994లో మసూద్‌ను అరెస్టు చేసినా ఆ తరువాత ఎయిర్ ఇండియా ఐసీ 814 విమానం హైజాక్ నేపథ్యంలో అతడిని విడిచిపెట్టాల్సి వచ్చింది.



## చైనాలో 5.4 తీవ్రతతో భూకంపం

### భూటాన్‌లోనూ ప్రకంపనలు

**బీజింగ్, అక్టోబరు 9:** చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో గురువారం తీవ్ర భూకంపం సంభవించింది. అయితే 5.4 తీవ్రతతో సంభవించిన భూకంపం ప్రాంతం పశ్చిమంలోని ఎత్తయిన ప్రాంతాల్లో ఒకటైన గాంజి అని చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం తెలిపింది. ఈ భూకంపం దాటికి పొరుగున ఉన్న భూటాన్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. భూకంప కేంద్రం గాంజి ప్రాంతంలో పది కిలోమీటర్ల అడుగు ఉందని తెలిపింది. గాంజి ప్రాంతంలో జనసాంద్రత తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ఈ భూకంపం ధాటికి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రాంతానికి దక్షిణ సరిహద్దులో యున్నాన్, పశ్చిమాన టిబెట్ ఉంది. ఎత్తయిన పర్వతాలతో నిండి కఠిన పరిస్థితులుండే గాంజి ప్రాంతమంటే పర్వతారోహకులకు, ప్రకృతి అన్వేషకులకు చాలా పరిచయమే. అయితే గత ఐదేళ్ల కాలంలో చైనాలో సంభవించిన భూకంపాల తీవ్రతల్లో గురువారం నాటి భూకంపం తీవ్రత ఎక్కువని చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం వివరించింది.

# చెప్పు విసిరిన లాయర్‌కు సుప్రీంకోర్టులో నోఎంట్రీ!

## కోర్టు బార్ అసోసియేషన్ నిర్ణయం



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది చెప్పుతో దాడి చేసేందుకు యత్నించిన ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనను పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇక సీజేఐపై దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిశోర్‌ని సస్పెండ్ చేస్తున్నట్లు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో న్యాయవాది రాకేష్ కిశోర్‌కు సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ షాక్ ఇచ్చింది. రాకేష్ సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటూ సుప్రీంకోర్టు ప్రాంగణం లోకి ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. సీజేఐపై న్యాయవాది రాకేష్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. ఈనెల 6వ తేదీన ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా సీజేఐ జస్టిస్ గవాయ్‌పై ఓ న్యాయవాది బూట్ విసిరేందుకు ప్రయత్నించాడు. లాయర్లు కేసుల గురించి ప్రస్తావిస్తున్నప్పుడు ఈ ఘటన జరిగింది. న్యాయవాది రాకేష్ కిశోర్ వేదిక వద్దకు వెళ్లి తన బూట్‌ను తీసి సీజేఐపైకి విసిరేందుకు ప్రయత్నించాడు. భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి అతడిని అడ్డుకొని అక్కడి నుంచి తరలించారు. ఈ సమయంలో అతడు 'సనాతన ధర్మానికి అవమానాన్ని సహించం' అని గట్టిగా అరిచారు. అయితే దీనిపై సీజేఐ గవాయ్ చలించకుండా వాదనలు కొనసాగించాలని న్యాయవాదులను కోరారు. 'ఇలాంటి వాటితో కలవరపడకండి. మేం కలవరపడలేదు. ఇలాంటివి నన్ను ప్రభావితం చేయవు' అని ఆయన వ్యాఖ్యా నించారు. ఈ ఘటనపై కోర్ట్ భద్రతా యూనిట్ విచారణ ప్రారంభించింది.



## భారత్ అభివృద్ధిపై యుకె పిఎం కీర్ స్టార్మర్ ప్రశంసలు

### డొనాల్డ్ ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు కౌంటర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** 'భారత్‌ది డెడ్ ఎకానమీ..' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ డెడ్ ఎకానమీ వ్యాఖ్యలకు యుకె ప్రధాని కీర్ స్టార్మర్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న యుకె ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గుర్తు చేశారు. 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందంటూ ప్రశంసలు కురిపించారు. యుకె ప్రధాని కీర్ స్టార్మర్ భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. '2028 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు గానూ ప్రధాని మోడీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'సాక్షమ్' ఇక రంగంలోకి

## ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో రూపకల్పన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 9:** సరిహద్దుల్లో శత్రు దేశాల నుంచి డ్రోన్ల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత సైన్యం మరింత ముందడుగు వేసింది. సంపూర్ణ దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'సాక్షమ్' అనే అత్యాధునిక కౌంటర్ డ్రోన్ వ్యవస్థను కొనుగోలు చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్) ఈ వ్యవస్థను రూపొందించింది. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన దాదాపు 400 డ్రోన్లను భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత, డ్రోన్లను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ అవసరాన్ని సైన్యం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే సాక్షమ్ కొనుగోలుకు ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ (ఎఫ్‌టీపీ) విధానంలో ఆమోదం తెలిపింది. రాబోయే ఏడాదిలోగా ఈ వ్యవస్థను అన్ని సైనిక క్షేత్రాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో సైన్యం కేవలం భూభాగంపైనే దృష్టి సారించేది. కానీ ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా, భూమికి 10,000 అడుగుల ఎత్తు వరకు ఉన్న గగనతలాన్ని కూడా వ్యూహాత్మక యుద్ధ క్షేత్రంగా పరిగణిస్తున్నారు. ఈ ప్రాంతంలో శత్రు డ్రోన్లు, విమానాలను గుర్తించి, వాటిని నాశనం చేస్తూనే మన వైమానిక దళాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడటమే సాక్షమ్ ప్రధాన లక్ష్యమని రక్షణ శాఖ అధికారులు వివరించారు. సాక్షమ్ వ్యవస్థ ఒక మాడ్యులర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. ఇది శత్రు డ్రోన్లను సరైన సమయంలో గుర్తించడం, ట్రాక్ చేయడం, వాటిని నిర్వీర్యం చేయడం వంటి పనులను చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ వ్యవస్థ, ముప్పును ముందుగానే పసిగట్టి కమాండర్లకు వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తుంది. సెన్సార్లు, సాఫ్ట్‌కిల్, హార్డ్‌కిల్ ఆయుధ వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, గగనతలంలో పూర్తి స్థాయి భద్రతను అందిస్తుంది. రష్యాఉక్రెయిన్, ఇజ్రాయెల్ పాలస్తీనా వంటి ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల పాత్ర పెరిగిన తరుణంలో, భారత సైన్యం ఈ వ్యవస్థను సమకూర్చుకోవడం వ్యూహాత్మకంగా ఎంతో కీలకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కోల్డ్రిఫ్ కంపెనీ యజమాని చెన్నైలో అరెస్టు



**చెన్నై,అక్టోబరు 9:** దగ్గు మందు అంటే భయపడేలా చేసిన కోల్డ్రిఫ్ కాఫ్ సిరప్‌ను తయారు చేస్తున్న కంపెనీ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని చెన్నైలో శ్రేసన్ ఫార్మాస్యూటికల్స్ ఓనర్ రంగనాథన్‌ను మధ్యప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సిరప్ కారణంగా రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇప్పటివరకు 20 మంది చిన్నారులు మరణించారు.చిన్నారుల మరణాలు, అస్వస్థత నేపథ్యంలో కాంచీపురంలో ఉన్న స్రేసన్ ఫార్మాస్యూటికల్స్‌లో ఈనెల 1, 2 తేదీల్లో మధ్యప్రదేశ్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ యూనిట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోల్డ్రిఫ్ సిరప్ తయారీ యూనిట్‌లో గ్యాస్ స్టవ్‌లపైనే రసాయనాలను వేడిచేయడం, తుప్పు పట్టిన పరికరాలు, మురికి పట్టిన పైపులు, గ్లౌజులు, మాస్కులు లేకుండా సిబ్బంది పదార్థాలను మిక్స్ చేయడం వంటివి అధికారులు గమనించారు. అక్కడున్న కార్మికుల్లో దాదాపుగా అనుభవం లేనివారేనని, స్వచ్ఛత పరీక్షలు జరుపకుండానే సిరప్‌ల కోసం నీటిని ఉపయోగిస్తున్నారని తేలింది. ఎయిర్ ఫిల్టర్లు, హెచ్‌ఈపీఏ వ్యవస్థలు లేకపోవడం వంటివి గుర్తించారు.

## అజర్‌బైజాన్ విమానంపై రష్యా క్షిపణుల మిస్‌ఫైర్

### ఉక్రెయిన్‌డ్రోన్లను మట్టుబెట్టే క్రమంలో ప్రమాదం

**మాస్కో, అక్టోబరు 9:** అజర్‌బైజాన్ విమానం కూల్చివేతలో రష్యా ప్రమేయం అనుకోకుండా జరిగిందని, అయితే తాము నేరుగా దాడులకు దిగలేదని, ఉక్రెయిన్‌కు చెందిన డ్రోన్లను మట్టుబెట్టే క్రమంలో తాము ప్రయోగించిన క్షిపణి శకలాలు తగలడం వల్లనే అజర్‌బైజాన్ విమాన ప్రమాదం జరిగిందని మాస్కో అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ పేర్కొన్నారు అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ విమానం 8243కు క్షిపణి శకలాలు తలడంతో కూలిందని, ఉక్రెయిన్ మూడు డ్రోన్లు తమ సరిహద్దును దాటి రావడంతో వాటిని ట్రాక్‌చేసే క్రమంలో ఈ విమానం ప్రమాదానికి లోనయిందని పుతిన్ అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హాం హైదర్ ఓగ్లు అలియేవ్‌కు స్పష్టంచేసారు. సాంకేతిక లోపం తలెత్తడంతో ఉక్రెయిన్‌డ్రోన్‌పైచేసిన ప్రయోగం మిస్‌ఫైర్ అయిందన్నారు. రెండు క్షిపణులు ఈ ప్యాసింజర్ విమానానికి 33 అడుగుల దూరంలోనే పేలాయి. ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత తీసుకుని సంపూర్ణపరిహారం చెల్లిస్తామని రష్యా ప్రకటించింది.

# నాభర్త మృతి కారకులపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలి

## ముఖ్యమంత్రి నాయిబ్‌సింగ్ సైనికి ఐపిఎస్ భార్య లేఖ



**హార్యానా, అక్టోబర్ 09:** తన భర్త మృతికి బాధ్యులైన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చెయ్యాలని ప్రభుత్వాన్ని ఐపీఎస్ అధికారి వై. పూరన్ కుమార్ భార్య అమినిత్ పి కుమార్ డిమాండ్ చేశారు. ఆ క్రమంలో హార్యానా ముఖ్యమంత్రి నయాబ్ కుమార్ సింగ్ సైనీకి ఆమె గురువారం లేఖ రాశారు. సదరు ఉన్నతాధికారులపై సస్పెన్షన్ వేటు వేయాలంటూ ఆ లేఖలో సీఎం సైనీకి ఆమె విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఈ కేసు దర్యాప్తులో వారు జోక్యం చేసుకుంటారని సందేహం వ్యక్తం చేశారు. అలాగే సాక్ష్యాధారాలను వారు తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఈ కేసు దర్యాప్తుపై వీరు ప్రభావితం చేస్తారని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. వారి నుంచి తమ కుటుంబానికి ముప్పు పొంచి ఉందని ఆందోళన చెందారు. వారి నుంచి తమకు బెదిరింపులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆ లేఖలో ఆమె స్పష్టం చేశారు. తన కుటుంబానికి రక్షణ కల్పించాలని సీఎం సైనీని ఆమె కోరారు. తన భర్త మరణించి రోజులు గడుస్తున్నా.. నేటికి ఆయనను వేధించి, అవమానించి, మానసిక హింసకు గురి చేసిన వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని విచారం వ్యక్తం చేశారు. అదీకాక తన భర్త మృతికి కారకులైన అధికారులంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారని ఈ సందర్భంగా ఆమె ఆ లేఖలో వివరించారు. ఈ ఉన్నత స్థాయి శక్తివంతమైన ఈ అధికారులు తనతోపాటు తన కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో శాఖ పరంగా లేకుంటే ఇతరత్రా తనను ఇరికించే ప్రయత్నాలు చేయవచ్చని ఈ సందర్భంగా ఆమె భయాందోళన చెందారు. తన భర్త ఆత్మహత్య గురించి తెలిసిన వెంటనేతన కుమార్తెను భర్త ఉన్న ప్రదేశానికి పంపానని ఆ లేఖలో చెప్పారు. ఆ సమయానికి తన భర్త ఇంటి బేస్‌మెంట్‌లో విగత జీవిగా పడి ఉన్నారని తన కుమార్తె వివరించిందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి వై పూరన్ కుమార్ హార్యానా కేడర్‌లో సీనియర్ ఐపీఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన భార్య అమినిత్ పి కుమార్ సైతం అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పని చేస్తున్నారు. అయితే పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో.. అమినిత్ పి కుమార్ జపాన్‌లో పర్యటిస్తున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ బృందం జపాన్‌లో పర్యటిస్తుంది. ఆ బృందంలో ఆమె సైతం ఉన్నారు. హార్యానా పోలీస్ శాఖలో పూరన్ వై కుమార్ తీవ్ర కుల వివక్షకు గురైనట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో బుధవారం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుచుకుని ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. పూరన్ వై కుమార్ హార్యానాలో అడిషనల్ డీజీపీగా విధులు నిర్వహిస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## విజయ్ ఇంటికి మరోసారి బాంబు బెదిరింపు



**చెన్నై, అక్టోబరు 9:** ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు రావడం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. భవిష్యత్తులో బహిరంగ సభలు నిర్వహిస్తే ఆయన ఇంటికి బాంబు పెడతామని ఓ ఆగంతుకుడు పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నీలాంగరైలోని విజయ్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసుల కథనం ప్రకారం కన్యాకుమారి నుంచి ఓ వ్యక్తి అత్యవసర నంబర్ 100కు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. కరూర్‌లో తొక్కిసలాట జరిగి 41 మంది మరణించిన నేపథ్యంలో ఈ బెదిరింపు.

## రేసింగ్‌లో ప్రమాదం: నుజ్జునుజ్జయిన పోర్షేకారు



**ముంబయి, అక్టోబరు 9:** ముంబై మహానగరంలో లగ్జరీ కార్ల రేసింగ్ బీభత్సం సృష్టించింది. అత్యంత వేగంతో దూసుకెళ్లిన ఓ పోర్షే కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు కాగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నగరంలోని వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై జోగేశ్వరి మెట్రో స్టేషన్ సమీపంలో గత అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ పోర్షే కారు, మరో బీఎండబ్ల్యూ కారు హైవేపై రేసింగ్‌కు దిగినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గంటకు సుమారు 150 కిలోమీటర్ల వేగంతో ఈ రెండు కార్లు పోటీ పడుతుండగా, ఉన్నట్టుండి పోర్షే కారు డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు నేరుగా వెళ్లి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఆ లగ్జరీ కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. రెండు కార్లు ఒకదానితో ఒకటి పోటీ పడుతూ వేగంగా వెళ్లాయి.


## అఫ్ఘాన్ విదేశాంగ మంత్రికి ఘనస్వాగతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ అధికారిక పర్యటన కోసం గురువారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు ఆయన వారం రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు. ఢిల్లీకి చేరుకున్న ముత్తఖీకి భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్వాగతం పలికింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు, ప్రాంతీయ సమస్యలపై జరగనున్న చర్చల కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఆమిర్ ఖాన్ ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సమావేశమయ్యే అవకాశాలున్నాయి. వాస్తవానికి ఈ పర్యటన కొన్ని వారాల క్రితమే జరగాల్సి ఉన్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) విధించిన ప్రయాణ నిషేధం నుంచి మినహాయింపు లభించకపోవడంతో వాయిదా పడింది.

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు: కర్ణాటక కేబినెట్ నిర్ణయం

**బెంగళూరు, అక్టోబర్ 9:** మహిళా ఉద్యోగుల విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలకు ఒకరోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులతో పాటు వస్త్రపరిశ్రమ, బహుళజాతి సంస్థలు, ఐటి కంపెనీలు, ఇతర ప్రైవేట్ పరిశ్రమల్లో పనిచేసే వారికి ఈ సెలవు వర్తించనుందని ప్రభుత్వం వెల్లడించింది. శ్రామిక మహిళల ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం. నెలసరి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు మానసిక, శారీరక సౌకర్యం అందించాలన్నదే మా ఉద్దేశం. ఈ నిర్ణయం ఉద్యోగినులకు ఎంతగానో ఉపకరించ నుంది. ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేస్తున్నాయి. అందుకే ఇక్కడా ఆ సెలవును ఇవ్వాలనుకున్నాం అని న్యాయశాఖ మంత్రి హెచ్ కె పాటిల్ వెల్లడించారు.

## 51 మందితో పికె తొలి జాబితా



**పాట్నా, అక్టోబరు 9:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో జన్ సురాజ్ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. 51 మంది అభ్యర్థులతో పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ గురువారంనాడు తొలి జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో వైద్యులు, మాజీ పోలీస్ అధికారులు, విద్యావేత్తల పేర్లున్నాయి. 1989లో భాగల్పూర్ అల్లర్లను నియంత్రించడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌కె మిశ్రా 'దర్భంగా' నుంచి పోటీ చేయనున్నారు. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు కెసి సిన్హా 'కుమ్రార్' నుంచి. వీరితోపాటు వైద్య నిపుణుడు డాక్టర్ అమిత్ కుమార్ దాస్, పాట్నా హైకోర్టు సీనియర్ న్యాయవాది వైబి గిరి, మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ మనవరాలు జాగృతి ఠాకూర్, మాజీ ఐపీఎస్ అధికారి జైప్రకాష్ సింగ్, సామాజిక కార్యకర్త ప్రీతి కిన్నార్ పోటీచేయనున్నారు.

# శాంతి ప్రణాళికపై ఇజ్రాయెల్-హమాస్ సంతకాలు

## నెతన్యాహు బలమైన నాయకత్వానికి ప్రతిబింబం: మోడీ పోస్ట్



**జెరూసలేం, అక్టోబరు 9:** గత రెండేళ్లుగా సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయి. శాంతి ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారని ఈ సందర్భంగా ట్రంప్ తెలిపారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ట్రంప్ ప్రకటించారు. ఈ చరిత్రాత్మక, అపూర్వ సంఘటన జరగడానికి యుఎస్‌తోపాటు కలిసి పనిచేసిన మధ్యవర్తులు ఖతార్, ఈజిప్ట్, తుర్కియేకు ట్రంప్ ధన్యవాదాలు తెలిపారు.మరోవైపు శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. గాజాలో యుద్ధం ముగింపునకు డొనాల్డ్ ట్రంప్ 20 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ఫార్ములాను భారత్ సహ పలు దేశాలు స్వాగతించాయి. ట్రంప్ ఫార్ములాకు ఇజ్రాయెల్, హమాస్ కూడా అంగీకారం తెలిపాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగు పడింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఒప్పందం యుద్ధంతో దెబ్బతిన్న గాజా ప్రాంతంలో శాశ్వత శాంతికి మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ప్రణాళికలోని మొదటి దవ ఒప్పందాన్ని మేము స్వాగతిస్తున్నాం.



## నేడు నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

**విశ్వ సముద్ర ఇథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్ ప్రారంభోత్సవం**

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి నేరుగా నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం, ఎడగాలి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ నిర్మించిన నంద గోకులం లైఫ్ స్కూల్‌ను సీఎం ప్రారంభిస్తారు. పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. అక్కడికి సమీపంలోనే గోశాలను పాజర్తై నంది పవర్ బ్రెడ్ మిల్ మిషిన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టు, ఎడగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం సీఎం విజయవాడ చేరుకోనున్నారు.

# రోడ్ల మరమ్మతుల కోసం 1000 కోట్లు

నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

స్టేట్ హైవేస్‌లో 108 పనులకు రూ.400 కోట్లు,

జిల్లా రహదారుల్లో 166 పనులకు రూ.600 కోట్లు

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో రోడ్ల మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు పాలనాపరమైన అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 274 రహదారుల మరమ్మతుల కోసం ఈ నిధులను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేట్ హైవేస్‌లో 108 పనులకు రూ.400 కోట్లు, జిల్లా రహదారుల్లో 166 పనులకు రూ.600 కోట్లు మంజూరు చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎనిమిది రాష్ట్ర రహదారులు, ఎనిమిది మేజర్ జిల్లా రహదారుల్లో గుంతలు పూడ్చడం, పూర్తిగా ధ్వంసమైన చోట రోడ్లు అభివృద్ధి చేసేందుకు రూ.108.7 కోట్లు మంజూరు చేసింది. రెండు విభాగాల్లో కలిపి 68.8 కిలోమీటర్ల మేర రహదారులు బాగు చేయనున్నారు. రాష్ట్ర రహదారుల విభాగంలో 52.3 కిలోమీటర్ల మేర మరమ్మతులకు రూ.36.8 కోట్లు, మేజర్ జిల్లా రహదారుల విభాగంలో 56.4 కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.31.7 కోట్లు మంజూరు చేశారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, ప్రాజెక్ట్ పట్టాలెక్కించేలా అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రహదారి భవనాల శాఖ పరిధిలోని రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,104



కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయిస్తూ బుధవారం పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా కాకినాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, పెద్దాపురం, అమలాపురం, రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్లలో రాష్ట్ర, మేజరు జిల్లా రహదారుల అభివృద్ధికి అదనపు ప్రణాళిక కింద నిధులు మంజూరు చేసింది. 27 రహదారులను 161.781 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.90.25 కోట్లు కేటాయించింది. ఈ ఏడాదిలోనే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నాబార్డు కింద, ప్లాన్ గ్రాంటు రోడ్ల అభివృద్ధికి రూ.88 కోట్లు మంజూరు చేసింది. వీటిలో నాబార్డు పనులకు టెండర్లు, ఒప్పందాలు పూర్తయ్యాయి. ప్లాన్ గ్రాంటు పనులకు టెండర్లు పూర్తి కాగా, ఇవి అగ్రిమెంట్ దశలో ఉన్నాయి. ఈ పనులు వచ్చే నెలలో మొదలయ్యే అవకాశం ఉంది. తాజాగా అదనపు ప్లాన్ కింద మంజూరు చేసిన నిధులకు సంబంధించిన పనులకు వచ్చే నెలలో టెండర్ల ప్రక్రియ చేపడతామని కాకినాడ సర్కిల్‌ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జి.కంఠ తెలియజేశారు. రానున్న వేసవి నాటికి జిల్లాలోని రాష్ట్ర రహదారులు, మేజరు జిల్లా రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అలాగే ఉమ్మడి జిల్లా పరిధిలోని గుంతలు పూడ్చేందుకు వార్షిక ప్రణాళిక కింద రూ.40 కోట్లు ప్రతిపాదనలు పంపామని అన్నారు.



## పోషక్ మా అత్యుత్తమ కార్యక్రమం

**- రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు షేక్ రోఖియా బేగం**

**చిత్తూరు, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్న పిల్లలు, గర్భిణీలు, కౌమార దశ బాలికలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 8వ రాష్ట్రీయ పోషక్ మా కార్యక్రమం అత్యుత్తమమైనదని రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు షేక్ రోఖియా బేగం పేర్కొన్నారు. చిత్తూరు కొంగారెడ్డిపల్లి గవర్నమెంటు బిటిఐకి సమీపంలోని సిడిపిఓ కార్యాలయంలో గురువారం జరిగిన పోషక్ మాహ్ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు షేక్ రోఖియా బేగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రం నుండి గర్భిణీలు, బాలింతలు, తక్కువ వయస్సు వున్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. గర్భిణీలు, పాలు ఇచ్చే బాలింతలు పూర్తి స్థాయిలో పౌష్టిక ఆహారాలను తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకర పిల్లలు పుట్టి రాబోయే రోజుల్లో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరి మాట్లాడుతూ జిల్లాలో పోషక్ మాహ్ కార్యక్రమం పక్కాగా అమలు చేసి అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకుని అనిమియా బారిన పడకుండా ఆరోగ్యకరమైన పరిస్థితులను కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుగుణకుమారి, డిసిపిఓ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## కాల్లో గౌరమ్మ.. నీటిలో గౌరమ్మ.. అట్లతద్ది ఆరట్లు.. ముద్దపప్పు మూడట్లు



**అంబాజీపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త:** తెలుగువారి ముఖ్య మైన పండుగలలో అట్లతద్ది ఒకటి. ఆశ్వయుజ బహుళ తదియ నాడు జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది. అట్ల తద్ది ఆరట్లు... ముద్దపప్పు మూడట్లు.. అంటూ ఆడపడుచులకు, బంధువులకు ముత్తయిదువులకు వాయినాలివ్వడం పరిపాటి. అచ్చ తెలుగు సంప్రదాయానికి ప్రత్యేకగా ముత్తైదువులు, కొత్తగా పెళ్ళయిన యువతులు పెళ్లి కాని యువతులు నిర్వ హించుకునే ఆడవాళ్ల తెలుగు మహిళ పండగ అట్ల తదియ. సాయం సమయ మందు ముత్తయిదువులకు 11 అట్లు, 11 ఫలాలు, పసుపు కుంకుమ, గాజులు, రవికల ముక్కలు వాయినాలను ఇస్తినమ్మ వాయనం.. పుచ్చుకుంట "నమ్మ వాయనం.. అందించినమ్మ వాయనం.. అందుకున్నానమ్మ వాయనం.. అంటూ వాయినాలు అందించి, నైవేద్యాలు పూర్తిచేసుకుని గోపూజ చేసి, కాల్లో గౌరమ్మ.. నీటిలో గౌరమ్మ అంటూ పాటలు పాడుతూ చెరువులు, కాలువలలో పెళ్లిరోజును కట్టుకున్న పట్టుచీరను ధరించి, మట్టిని, వరి దబ్బు లను, నవధాన్యాల తో మొలకెత్తిన మొక్కలను, దీపాలను వదిలి, చెట్లకు ఊయలలు కట్టి ఊగుతారు. ముత్తయిదువులు సౌభాగ్యం చేసుకొనే అట్లతద్ది వ్రతంలో చంద్రారాధన ప్రధానమైన పూజ. చంద్రకళలో కొలువైవున్న శక్తి అనుగ్రహం చేత సౌభాగ్యం పెరుగుతుందని, కుటుంబంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయని శాస్త్రవచనం. ఈ అట్లతద్ది పండుగను ఉయ్యాల పండగ, గోరింటాకు పండగ అని కూడా అంటారు. కన్నెపిల్లలు పడుచు వాణ్ణి పతిగా పొందాలనుకుంటే తప్పక ఈ వ్రతంను ఆచరించాలని శాస్త్రం చెబుతోంది.

# మైనారిటీ యువతకు ఖతార్‌లో ఉద్యోగ అవకాశాలు

- 13న విజయవాడలో ఎంపిక ఇంటర్యూలు
- నిరుద్యోగ మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఖతార్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పించడంలో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఓఎంసిఏపి)ద్వారా ఖతార్ దేశంలోని దోహా ప్రాంతంలో హోమ్ కేర్ నర్స్ (రిజిస్టర్ నర్స్) ఉద్యోగాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. అర్హులైన మైనారిటీ వర్గాల యువతీ యువకులు ఈ క్రింద తెలపబడిన రిజిస్ట్రేషన్ లింక్ (http://naipunyam.ap.gov.in/) ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. హోమ్ కేర్ నర్స్ ఉద్యోగానికి దరఖాస్తు చేసే యువతీ యువకుల వయస్సు 21 నుంచి 40 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. బి.ఎస్సీ లేదా జి.ఎన్.యమ్ నర్సింగ్ విద్యార్హత ఉండి, అనుభవం కూడా ఉండాలన్నారు. ఎంపికైన వారికి నెలకు జీతము సుమారు రూ.1.20 లక్షలను ఆదాయపు పన్నును మినహాయించి పొందవచ్చునని, ఉచిత వసతి,రవాణా సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా నమోదును ఈనెల 12వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను 13 వ తేదీ నిర్వహించడం జరుగుతుందని, రిజిష్ట్రేషన్ చేసుకోలేక పోయినవారు ఆదే రోజు ఉదయం 10గంటలకు ఓ. ఎం సి ఎ పి కార్యాలయం, గవర్నమెంట్ ఐ.టి.ఐ. కాంపస్, రమేష్ ఆసుపత్రి రోడ్డు, విజయవాడ 520008 నందు జరిగే ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావచ్చునని మంత్రి ఫరూక్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ వర్గాల అభివృద్ధికి అందించబడుతున్న ఈ అవకాశాన్ని బి.ఎస్సీ/నర్సింగ్ అర్హత కలిగిన మైనారిటీ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు కొరకు 9988853335, 8712655686, 8790118349, 8790117279 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించడం ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.



## లులుకు భూ కేటాయింపుపై హైకోర్టులో మాజీ మంత్రి వడ్డే పిల్

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ**

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఆర్టీసీకి చెందిన 4.15 ఎకరాలను లులు అంతర్జాతీయ షాపింగ్ మాల్ సంస్థకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోతో పాటు బిడ్డింగ్ విధానాన్ని అనుసరించకుండా వివిధ సంస్థలకు భూ కేటాయింపు చేసేందుకు జారీ చేసిన జీఓను సవాలు చేస్తూ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు స్పందించింది. వివరాలతో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ, లులు సంస్థ ఎండీకి నోటీసులు జారీ చేసింది. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటీషన్లతో ప్రస్తుత పిల్‌ను జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. విచారణను డిసెంబరు 3కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. అంతకుముందు పిటీషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపిస్తూ బిడ్డింగ్ విధానంలో భూకేటాయింపులు జరిపేందుకు 2012లో ప్రభుత్వం పాలసీని తీసుకొచ్చిందన్నారు. దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో జీవో 1 జారీ చేసిందన్నారు. భారీ, అతి భారీ, మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించి భూమి విలువలో 1శాతానికే 99ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా లులు సంస్థకు ఆర్టీసీకి చెందిన భూములు కేటాయించారని వివరించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... ప్రతివాదులు కౌంటర్లు దాఖలు చేశాక విచారణ జరుపుతామని పేర్కొంది.

# రైల్వే విద్యుదీకరణ 99 శాతం పూర్తి



**69,894 కి.మీటర్లకు 69,248 కి.మీటర్ల విద్యుదీకరణ**

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ప్రస్తుత 2025-26 తొలి అర్ధ సంవత్సరంలో రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు 99శాతం మైలురాయిని దాటాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ రూ.6,150 కోట్ల బడ్జెట్‌ను విద్యుదీకరణకు కేటాయించింది. ఈఏడాది సెప్టెంబర్ 30 నాటికి దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలలో (14 రైల్వే జోన్‌లలో) వంద శాతం మైలురాయిని అధిగమించింది. 1925-2025 మధ్య వందేళ్లలో 69,894 కిలోమీటర్లకు గాను, 69,248 రూట్ కిలోమీటర్ల (ఆర్‌కెఎం)ను విద్యుదీకరించడం ద్వారా 99.1 శాతం మేర విద్యుదీకరణ పనులను రైల్వేశాఖ పూర్తిచేసింది. ఇప్పటికే వందశాతం రైల్వే విద్యుదీకరణ పూర్తి అయిన రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, ఒడిశా, పాండిచ్చేరి, పంజాబ్, తెలంగాణ, త్రిపుర, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్, మిజోరం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో సెప్టెంబర్ ఆఖరునాటికి విద్యుదీకరణ వందశాతం పూర్తికాగా, రాజస్థాన్‌లో 99శాతం, కర్ణాటక 96.49శాతం, తమిళనాడు 97శాతం, గోవా 91.44శాతం, అసోం 99శాతం చొప్పున మొత్తంగా 69,894 కిలోమీటర్లకు గాను, 69,248 ఆర్‌కెఎంల మేర పూర్తి చేసి 99.1శాతం మేర బ్రాడ్ గేజ్ రూట్ కిలోమీటర్ల లను విద్యుదీకరించగా, మిగిలిన 646 కిలో మీటర్ల రైలుమార్గాన్ని 2026నాటికి దేశవ్యాప్తంగా వంద శాతం విద్యుదీకరించ నున్నట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. రైల్వే జోన్ల వారిగా పరిశీలిస్తే... సెంట్రల్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే, ఈస్ట్ సెంట్రల్ రైల్వే, కొంకణ్ రైల్వే, మెట్రో రైల్వే, నార్త్ సెంట్రల్ రైల్వే, నార్త్ ఈస్టర్న్ రైల్వే, నార్తర్న్ రైల్వే, దక్షిణ మధ్య రైల్వే, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే, ఆగ్నేయ రైల్వే, వెస్ట్ సెంట్రల్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే జోన్‌లలో వందశాతం విద్యుదీకరణ పూర్తి కాగా, నార్త్ వెస్ట్రన్ రైల్వేలో 98 శాతం, సదరన్ రైల్వే 98 శాతం, నైరుతి రైల్వే 95 శాతం, ఈశాన్య సరిహద్దు రైల్వేలో 94 శాతం మేర భారతీయ రైల్వేలో 99.1 విద్యుదీకరణ పూర్తి అయింది.




# బాణసంచా నిల్వలు, అమ్మకాలపై నిఘా పెట్టండి

**ఎన్టీఆర్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** బాణసంచా అక్రమ నిల్వలు, అమ్మకాలపై అధికారులు నిరంతరం నిఘా నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా .జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 21 న దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా నిల్వలు, అమ్మకాల పర్యవేక్షణపై గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీపావళి పండుగ దృష్టిలో పెట్టుకొని బాణసంచా అమ్మకం దారులు పెద్దయెత్తున అక్రమ నిల్వలు చేసే అవకాశం ఉంటుందన్నారు. బాణసంచా అక్రమ నిల్వలు అమ్మకాలు రవాణా పై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అనుమతి లేకుండా బాణసంచను నిల్వ ఉంచి, అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనుమతులకు మించి దుకాణం వద్ద అధిక స్టాక్ ఉంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, హెచ్ఎంఆర్‌కె, ఎం లక్ష్మీ నరసింహం, డీసీపీ కేజీవీ సరిత, అగ్నిమాపక అధికారి శంకర్‌రావు, పీఎంసీ అగ్నిమాపక అధికారి నరేష్, ఆర్‌డీవోలు కె.చైతన్య, కె.మాధురి బాలకృష్ణన్ డీఎంహెచ్‌ఓ ఎం. సుహాసిని, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఔషధ దుకాణాల్లో కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు**

ఔషధ దుకాణాల్లో కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ హెచ్చరించారు. కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయంలో ఔషధ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఔషధ దుకాణాల కార్యకలాపాలపై ఆరా తీశారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనముతో నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. అనుభవం లేని వ్యక్తులు మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎప్పటికప్పుడు తనిఖీలకు సంబంధించి నివేదికలు అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె. అనిల్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## రేపు దుర్గమ్మ ఆలయం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 9 ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఆలయానికి ప్రభుత్వం నియమించిన నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఈనెల 11న నిర్వహిస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారికి ఈనెల 23వ తేదీ గాజుల అలంకారం నిర్వహిస్తామని చెప్పారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బి.ఈశ్వర దుర్గా నాగేంద్ర గురువారం వారి కుటుంబ పేరిట రు.5,89,055లు విరాళం అందించారు. అలాగే విజయవాడకు చెందిన డి రంగారావు తన తండ్రి డి లక్ష్మయ్య జ్ఞాపకార్థం రు.2,02,116లు విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

## స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే తెలంగాణలో బిసి రిజర్వేషన్

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు**



**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల లబ్ధి పొందడం కోసం దొబూచులాటాడుతోందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ ప్రకటనలో ఎద్దేవా చేశారు. 45 సంవత్సరాల పైబడి ఈ దేశాన్ని, అనేక రాష్ట్రాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి బీసీలను అభివృద్ధి చేసి న్యాయం చేయాలని కానీ బీసీలకు చట్టసభల్లో అవకాశం కల్పించాలని అని ఎక్కడ చేసిన సందర్భం లేదన్నారు. మరి నేడు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో లబ్ధి పొందడం కోసం బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పేసి జీ.వో నెంబర్ నైన్ తీసుకొచ్చి వెనకవైపు నుండి పాలించే నాయకులే స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరగకుండా తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయించి అడ్డుకట్ట వేయించి వారే స్టే తీసుకొచ్చి దొంగాట ఆడుతున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితమైందన్నారు. జనాభా దామాషా ప్రకారం స్వాతంత్రం వచ్చి నాటి నుండి నేటి వరకు కూడా రాష్ట్రాలలో బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా రాజ్యాధికారంలో బీసీలకు భాగస్వామి కల్పించడంలో ప్రభుత్వాలన్నీ ఘోరంగా విఫలం చెందాయని విమర్శించారు. కావున బీసీ సోదరులు ఎక్కడ న్యాయం జరుగుతుంది ఏ విధంగా బీసీలకు రాజ్యాధికారం వస్తుంది అనే ఆలోచన చేసి రాజ్యాధికారం కోసం పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందని లాకా వెంగళరావు యాదవ్ తెలియజేశారు.

# సదరం సర్టిఫికెట్ జారీకి లంచం డాక్టరుకు ఉద్వాసన

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** సదరం సర్టిఫికెట్ జారీకి లంచం అడిగిన ఒక వైద్యున్ని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు ఉద్యోగం నుంచి తొలగించారు. మానసిక వైకల్యంతో బాధపడుతున్న ఒక యువతికి సదరం సర్టిఫికేట్ కోసం ఆమె తండ్రి నుంచి లంచం డిమాండ్ చేసిన ఒక ప్రభుత్వ వైద్యుడి పై ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఏపీటీ విచారణ ఆదేశించారు. అనంతరం ఆ నివేదికపై మళ్లీ మంత్రి విచారించారు. ఆపై వైద్యున్ని తక్షణమే విధుల నుండి తొలగించాలని మంత్రి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 2022లో జరిగిన ఈ సంఘటన జరిగింది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక బాలికకు సదరం సర్టిఫికేట్ జారీ చేయడానికి వైయస్సార్ కడప జిల్లా ప్రభుత్వ సర్వజనాసుపత్రి (జిజిహెచ్)లో పిల్లల మానసిక వైద్య నిపుణుడిగా పనిచేస్తున్న ఒక డాక్టరు ఆ బాలిక తండ్రి నుంచి రూ.10 వేలు లంచాన్ని అడిగారు. అంత ఇచ్చుకోలేనని, రూ.5 వేల వరకు ఇవ్వగలనని తండ్రి ప్రాధేయపడ్డారు. ఆ వైద్యుడు గదువు పెట్టారు. గతిలేని పరిస్థితుల్లో ఆ తండ్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పరిశీలించాలని అధికారులు ఎసీబీను కోరగా, వారు విచారణ చేపట్టారు. సాక్ష్యాల వాంగ్మూలాలు, లభించిన పత్రాల ఆధారంగా లంచం ఆరోపణ వాస్తవమేనని ఏప్రిల్ 2025లో ఏసిబి తన నివేదికలో స్పష్టం చేసింది. సదరు వైద్యుడు కాంట్రాక్ట్ సేవలందిస్తున్నందున అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని సిఫారసు చేసింది. మానసిక సమస్యలతో సతమతమవుతున్న బాలిక దుస్థితిని గమనించకుండా తన స్వార్థం కోసం అడ్డదారులు తొక్కాలనుకున్న ఆ వైద్యుడి వైఖరిని తీవ్రంగా పరిగణించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ అతనికి తక్షణమే ఉద్వాసన పలకాలని ఆదేశాలు జారీ చేశారు.



## రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమైనవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో జరిగిన రెడ్ క్రాస్ వాలంటీర్ల అభినందన సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, దసరా మహోత్సవాలలో వృద్ధులకు, దివ్యాంగులకు రెడ్ క్రాస్ వాలంటీర్లు మంచి సేవలు అందించారని చెప్పారు. ఉత్సవాలు 11 రోజులపాటు జరిగినా, లక్షలాది భక్తులు హాజరైనా రెడ్ క్రాస్ వాలంటీర్లు అలుపెరుగకుండా రాత్రింబవళ్లు పనిచేశారని చెప్పారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంలో రెడ్ క్రాస్ పాత్ర కూడా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన రెడ్ క్రాస్ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఇ.చిట్టిబాబు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల, కెబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలల రెడ్ క్రాస్ యూత్ వింగ్ వాలంటీర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## 5 వర్శిటిలకు విసిల నియామకం

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అయిదు విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులు (వైస్ చాన్సలర్స్)లను ప్రభుత్వం నియమించింది. ఆయా వర్శిటీలకు వీసీలను నియమిస్తూ గవర్నరు జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసిగా సామంతపూడి వెంకట సత్యనారాయణరాజు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విసిగా తాతా నరసింగరావు, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం విసిగా బి జయరామిరెడ్డి, జెఎన్‌టియు (విజయనగరం) విసిగా వెంకట సుబ్బారావును, యోగి వేమన విశ్వవిద్యాలయం (కడప) విసిగా బెల్లంకొండ రాజశేఖర్‌ను నియమిస్తూ గత రాత్రే విడివిడిగా గవర్నరు జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

## నిరుద్యోగుల గరిష్ట వయోపరిమితి 34 నుంచి 42 యేళ్లకు పెంపు

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** నాన్ యూనిఫాం సర్వీసులలోని పోస్టులకు నిరుద్యోగుల గరిష్ట వయోపరిమితిని 34 ఏళ్ళ నుంచి 42 ఏళ్ళ వరకు ప్రభుత్వం పొడిగించింది. యూనిఫాం పోస్టులకు వచ్చేసరికి గరిష్ట వయోపరిమితిని రెండేళ్ళకు పెంచింది. దీనికి సంబంధించి వేర్వేరుగా రెండు ఉత్తర్వులను బుధవారం జారీ చేసింది. వచ్చే ఏడాది సెప్టెంబరు 30 వరకు ఈ సడలింపు వర్తిస్తుంది. ఏపీపీఎస్సీ,ఇతర నియామ సంస్థల ద్వారా ఇక నుంచి చేపట్టే నియామకాలకు ఈ గరిష్ట వయోపరిమితి పొడిగింపు వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## కొల్లేరులో ఆక్రమణల తొలగింపుపై నిర్మాణాత్మక ప్రతిపాదన సమర్పణకు 4 వారాల గడువివ్వండి

### సుప్రీంకోర్టును కోరిన ఏపీ ప్రభుత్వం

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లేరు సరస్సులో ఆక్రమణల సమస్యకు పరిష్కారం చూపడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇందులో భాగంగా సరిహద్దుల నిర్ధారణ చేస్తున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన కేసు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారించారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించారు. మరింత నిర్మాణాత్మక ప్రతిపాదనలతో రావడానికి తమకు నాలుగు వారాల సమయం ఇవ్వాలని కోరారు. 'కొల్లేరులో 14 వేల ఎకరాల భూమిని ఆక్రమించిన రైతులను గుర్తించాం. వారందరినీ ఇతర ప్రాంతాలకు తరలించాల్సి ఉంది. అయితే వారంతా తమకు స్థానికంగానే ప్రత్యామ్నాయ భూములు కోరుతున్నారు. అది అసాధ్యంగా కనిపిస్తోంది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తోంది. అందువల్ల 4 వారాల సమయమిస్తే నిర్మాణాత్మక ప్రతిపాదనతో వస్తాం. ఇది చాలా లోతైన కసరత్తుతో కూడుకున్న పని అయినందున పరిష్కారానికి కొంత సమయం పడుతుంది' అని పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తి పట్ల పిటీషనర్ మృత్యుంజయరావు తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు 2006లో ఇచ్చిన తీర్పును ఇప్పటికీ అమలు చేయకుండా ప్రభుత్వం కోర్టును తప్పుదోవ పట్టిస్తోందని పేర్కొన్నారు. ఈ వాదనలను ప్రభుత్వ న్యాయవాది శేషాద్రి నాయుడు తోసిపుచ్చారు. సీఈసీ దీనిపై అధ్యయనం చేస్తోందని చెప్పారు. జస్టిస్ గవాయి స్పందిస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులు, మానవ సంబంధ సమస్య లుంటాయి. వేల మందిని తరలించాల్సి ఉంటుంది' అని పేర్కొంటూ విచారణ ముగించారు. తదుపరి విచారణను నవంబరు 11కి వాయిదా వేశారు.



రజతోత్సవాల ప్రత్యేక సంచికను విడుదల చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవి

**సికింద్రాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** భారతీయుల జీవన ప్రమాణాలు, సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, అవి మన వేద విజ్ఞానంతో ముడిపడి ఉన్నాయని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మన ప్రాచీన సంస్కృతి, అసలైన దేశ చరిత్ర నేటితరం తెలుసుకోవాలని ఆయన సూచించారు. పద్మారావునగర్‌లోని స్కందగిరి సుబ్రమణ్య స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ వేద విద్వాన మహాసభల నిర్వాహకులను ఆయన అభినందించారు. రజతోత్సవాల ప్రత్యేక సంచికను ఆయన విడుదల చేశారు. శ్రీ స్కందగిరి సుబ్రమణ్య స్వామి ఆలయం ఛైర్మన్ ఎల్వీ సుబ్రమణ్యం, శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ఛైర్మన్ తూములూరి సాయినాథ శర్మ, కార్యదర్శి బ్రహ్మానంద శర్మ, చింతపల్లి సుబ్రమణ్యం, ఎస్వీ, శ్రావణ్ పాటు పలువురు ప్రముఖులు, వేద పండితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




ఎపిజిఇఎ నర్సుల విభాగం రాష్ట్ర ఛైర్‌పర్సన్‌గా మంజులాదేవి

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) నర్సుల విభాగానికి రాష్ట్ర ఛైర్ పర్సన్‌గా డి. మంజులా దేవి నియమితులనట్లు గురువారం విజయవాడలోని ఎంపిజిఇఎ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశానికి ఎంపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఆర్. సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ కుమార్, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి జి. నాగసాయి ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు, విజయవాడ, తిరుపతి, చిత్తూరు జిల్లాల నుండి నర్సుల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్సింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలు, సేవా సంబంధిత అంశాలపై చర్చ కూడా ఈ సందర్భంగా జరిగింది. ఈ సందర్భంలో సంఘం నాయకులు నర్సుల విభాగాన్ని మరింత బలోపేతం చేయడం, నర్సింగ్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డి. మంజులా దేవి మాట్లాడుతూ, ఈ బాధ్యతను ఇవ్వడం పట్ల ఏపీ జీఈఏ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని నర్సింగ్ సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# పెరుగుతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు

### 2024-25లో 1,19,187 మెట్రిక్ టన్నులు వ్యర్థాలు విడుదల యుపి, హార్యాన తర్వాత తెలంగాణంలో ఈ వేస్ట్ వ్యర్థాలు అత్యధికం



**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అంతకు రెట్టింపు వేగంతో ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు (ఈ వేస్ట్) విడుదల అవుతున్నాయి. సెల్ ఫోన్, కంప్యూటర్, ల్యాప్టాప్, రిఫ్రిజిరేటర్ ఎన్ ప్రింటర్లు ఇలా ప్రతి ఎలక్ట్రానిక్ ఉత్పత్తి వినియోగం తర్వాత వ్యర్థాలుగా మారుతున్నాయి. తెలంగాణలో తొలిసారిగా ఈ వేస్ట్ లక్ష మెట్రిక్ టన్నుల మార్కును దాటింది. 2024-25లో 1.19.187 మేట్రిక్ టన్నుల ఈ వేస్ట్ విడుదలయ్యాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అదే 2023-24లో 5.228 మెట్రిక్ టన్నుల ఈ వేస్ట్ విడుదలైంది. అంటే ఏడాది కాలంలో రాష్ట్రంలో అదనంగా 53,961 మెట్రిక్ టన్నులు ఈ వ్యర్థాలు విడుదలయ్యాయి. దేశంలో ఉత్తరప్రదేశ్ హరియాణా తర్వాత దేశంలో అత్యధిక ఈ వ్యర్థాలు విడుదలవు తున్నది. మన రాష్ట్రం లోనే తెలంగాణలో అధికంగా ఈ వేస్ట్ విడులయ్యేది హైదరా బాద్ నుంచే గత ఐదేళ్లలో నగరంలో ఉత్పత్తి అయ్యే ఎలక్ట్రానిక్ వ్యర్థాల పరి మాణం గణనీయంగా పెరు గుతుందని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2017-18లో నగరంలో 33,425 మెట్రిక్ టన్నుల ఈ వ్యర్థాలు ఉత్పత్తికాగా ఇప్పడది 50.835 మెట్రిక్ టన్నులు పెరిగాయి.

ఈ వేస్ట్ ప్రాసెసింగ్ దేశంలో ఈ వ్యర్థాల ప్రాసెసింగ్ సామర్థ్యం 13.97 మెట్రిక్ టన్నులు కాగా ఇందులో 8.5 శాతం ప్రాసెసింగ్ వృద్ధిలో ఉత్తరప్రదేశ్ తర్వాత తెలంగాణ రెండో స్థానం లో ఉంది. 2001-22 నుంచి ఈ వెస్ట్ ప్రాసెసింగా మూడు రెట్లు వృద్ధి చెందుతోంది. ఐటీ సంస్థల కార్యకలాపాలు పెరుగుతున్న ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం దుడుకైన ఈ వేస్ట్ నిర్వహణ విధానాలు ప్రాసెసింగ్ వృద్ధికి ప్రధాన కారణాలు 2021-22లో 42,297 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ప్రాసెసింగ్ కాగా గత ఆర్థిక సంవత్సరానికి 19 లక్ష మెట్రిక్ టన్నులకు పెరిగింది. అయితే రాష్ట్రంలో కేవలం 15 రీసైక్లింగ్ కేంద్రాలే ఉన్నప్పటికీ ప్రాసెసింగ్‌లో ఈ స్థాయిలో వృద్ధి నమోదు కావడం గమనార్హం. ఈ వ్యర్థాలు ప్రజారోగ్యం, పర్యావ రణంపై ప్రభావం చూపిస్తుందని పర్యావరణ నిపుణులు ఆందోళన. వ్యక్తం చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాల్లో సీసం, పాదరసం, కాడ్మియం, క్రోమియం వంటి రసాయన పదార్థాలు ఉంటాయి. వీటిని సరిగా నిర్వీర్యం చేయ కుండా పారేస్తే, గాలి, నీరు,నేల కలుషితం అవుతాయి. ఈ కలుషితాలతో శ్వాస కోశ వ్యాధులు నాడీ సంబంధిత రుగ్మతలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయని వైద్యులు చెబుతున్నారు. పిల్లలు. వృద్ధులపై ఈ ప్రమాదం ఎక్కు గా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఎలక్ట్రానికి వ్యర్థాల నిర్వహణ సక్రమంగా, కనీసంగా అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

దేశంలో అత్యధికంగా ఈ వేస్టు రీ సైక్లింగ్ కేంద్రాలు ఉన్న రాష్ట్రాలు వివరాలు ఇలా ఉన్నాయి.

| | |
|---|---|
| ఉత్తర ప్రదేశ్ | 82 |
| కర్నాటక | 45 |
| మహారాష్ట్ర | 43 |
| హర్యాన | 32 |
| గుజరాత్ | 29 |
| తెలంగాణ | 15 |
| తమిళనాడు | 13 |
| రాజస్థాన్ | 10 |

# తెలంగాణలో మినరల్స్ నిక్షేపాలు

### 5 జిల్లాల్లో గ్రానైట్, సున్నపురాయి తవ్వకాలకు సర్కార్‌కు ప్రతిపాదనలు

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఇసుకతో పాటు, ఇతర మినరల్స్ తవ్వకాలను చేపట్టేందుకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రస్తుతం ఒక్క ఇసుక విక్రయాలు మాత్రమే నిర్వహిస్తుండా, మిగిలిన ఖనిజాలను టెండర్ల పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు కేటాయింపులు చేస్తోంది. అయితే అనుమతి పొంది సంబంధిత ఖనిజ తవ్వకాలను చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నట్లు సంస్థ గుర్తించింది. దీంతో ఇసుకతో పాటు, ఇతర ఖనిజాలను కూడా సంస్థ ద్వారా చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులు ప్రభుత్వానికి సమర్పించారు. రాష్ట్రంలో ఇసుకుతో పాటు, డోలమైట్, గ్రానైట్, సున్నపురాయి, మార్బుల్, మైకా తదితర ఖనిజాల నిల్వలు ఉన్నాయి. ప్రభుత్వం నుండి అనుమతి వచ్చినట్లయితే వీటన్నింటినీ ఇక నుండి సొంతంగానే తవ్వకాలు జరిపాలని అధికారులు నిర్ణయించారు. కాగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీగా గ్రానైట్, సున్నపు రాయి నిల్వలు ఉన్నట్లు బయటపడింది. ఈ మేరకు తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో రాష్ట్రంలోని 5 జిల్లాల్లో గ్రానైట్, సున్నపు రాయి నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ప్రధానంగా కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో గ్రానైట్ నిల్వలు భారీగా ఉన్నట్లు తేల్చింది. కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, ఖమ్మం జిల్లాలో కొత్తగట్టు, నమిలికొండ, వెంతడుప, తాళ్లపూసపల్లె తదితర ప్రాంతాల్లో 83.25 హెక్టార్ల విస్తీర్ణంలో 28,400 క్యూబిక్ మీటర్లలో తెలుపు, బ్రౌన్, నలుపు రకాలకు చెందిన గ్రానైట్ నిల్వలు ఉన్నాయి. అదేవిధంగా నల్లగొండ, సూర్యాబాద్, వికారాబాద్ జిల్లాల్లో సున్నపు రాయి నిక్షేపాలు ఉన్నట్లు కనుగొంది. ఆయా జిల్లాల్లోని సూర్యాపేట్ జిల్లాలోని మేళ్లచెర్వు, మఠంపల్లి, రఘునాధపాలెం, రామాపురం, దొండపాడు, నల్లగొండ జిల్లా తామరచెర్ల, వికారాబాద్ జిల్లా మల్కాపూర్, జివాంగి ప్రాంతాల్లో 276.83 కిలోమీటర్ల విస్తీర్ణంలో సున్నపు రాయి నిల్వలు ఉన్నట్లు గుర్తించింది. ఈ మేరకు వీటికి సంబంధించిన తాజాగా నివేదికను ఖనిజాభివృద్ధి సంస్థ ప్రభుత్వానికి సమర్పించింది. ఇదే సమయంలో ఈ నిక్షేపాలను తవ్వేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది.



# సుంకాలు పెనుభారమే

### ఎపిలో మచిలీపట్నం పోర్ట్ దాకా 12 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే అమెరికా ప్రతినిధి బృందంతో తెలంగాణ సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు9:** అమెరికా నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో.. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్ 1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావం చేయటంతో పాటు అస్థిరతకు, అపార్థానికి దారి తీస్తాయన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. తెలంగాణకు వచ్చిన అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు. అమె రికా నుంచి వచ్చిన ప్రతినిధులు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసీ ఎండీ, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కె.శశాంక, ఇండ స్ట్రీస్ డైరెక్టర్ ని ఖిల్ చక్రవర్తి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అమెరికాలోని హడ్సన్ ఇన్స్టిట్యూట్ కు చెందిన ప్రతినిధులు 16 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన మేధావులు, బిజినెస్ లీడర్లు ఈ బృందంలో ఉన్నారు. ఇండియా ఫౌండేషన్ సారథ్యంలో ఈ ప్రతినిధి బృందం భారత్‌లో పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపార వాణిజ్య వ్యవహారాలు, విధానాలపై ఈ బృందం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు స్వీకరి స్తోంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. పాలకులు మారితే విధానాలు మార్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఉత్తమమైన విధానాలను ప్రభుత్వం ఇప్పటికీ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోందని, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు పెట్టేం దుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయన్నారు. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాతో పోటీ పడుతోందని, మన మౌలిక సదుపాయాలు, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో ప్రపం చ ప్రమాణాలకు సవాలుగా ఉందని ఆయన అన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించిందని, 2034 నాటికి ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వంలక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరా బాద్‌లో గేమ్‌ఛేంజర్ ప్రాజెక్టులు చేపడుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్ల అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఏపీలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి అటు చెన్నై వరకు, ఇటు హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అభివృద్ధి చేస్తామని, సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నట్లు చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త మార్గాలను తెరుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. 30 వేల ఎకరాల్లో హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అమెరికా పరిశ్రమల భాగస్వామ్యాన్ని, మద్దతును ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఇప్పటికే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 50 కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయని, మొత్తం 500 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావాలని, ఫ్యూచర్ సిటీలో పాలుపంచుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. 'చైనా+1' వ్యూహానికి తెలంగాణ అత్యుత్తమ ఎంపికగా నిలుస్తుందని, అటువంటి భవిష్యత్తు ప్రణాళికలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ఆలోచనలున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. ఏఐ రంగంలో రాష్ట్రాన్ని దేశానికే స్కిల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలనే ప్రణాళికతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.



## వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలకు రండి

**ఆత్రేయపురం, అక్టోబరు 9 (ప్రభాత వార్త):** ఈనెల 10 నుండి జరగనున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 13 వ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం, సహకార శాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి అమ్మవారి ఆలయం ఈఓ సేనా నాయక్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్‌కి ఆహ్వాన పత్రికను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు అందజేసి ఆహ్వానించారు.



## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

### రూ.10 కోట్ల విలువైన ఎఫిడ్రిన్ స్వాధీనం

**హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి భారీ డ్రగ్స్ పట్టుబడింది. అత్యంత పటిష్ట నిఘా ఉన్న అక్రమార్కులు మాదకద్రవ్యాలను సరఫరా చేస్తూన్నే ఉన్నారు. జీడిమెట్లలో 220 కిలోల ఎఫిడ్రిన్‌ను ఈగల్ టీం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.72 కోట్లు ఉంటుందని అధికారులు భావించారు. దేశ మార్కెట్‌లో రూ.10 కోట్లు ఉంటుందని తెలిపారు. జీడిమెట్ల పరిధిలోని సుచిత్రా క్రాస్ రోడ్స్ సమీపంలోని స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో సాయిదత్తా రెసిడెన్సీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు ఈగల్ టీంకు విశ్వసనీయ సమాచారం అందడంతో దాడులు నిర్వహించి ఎఫిడ్రిన్ డ్రగ్స్ ను పట్టుకున్నారు. నలుగురు నిందితులను అరెస్టు చేయగా.. ఒకరు పరారీలో ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. ఎఫెడ్రిన్ తయారీకి బిగ్ స్కేల్ కెమికల్ యూనిట్ వినియోగించినట్లు గుర్తించారు. డ్రగ్ తయారీలో ప్రధాన నిందితుడు అయిన వాస్తవాయి శివరామకృష్ణ వర్మతో పాటు దంగేటి అనిల్, మద్దు వెంకటకృష్ణ, ఎం ప్రసాద్, ముసిని దొరబాబు ఉన్నారని తెలిపారు. వీరంతా ఏపీలోని కాకినాడ, తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లాలకు చెందిన వారని పోలీసులు తేల్చారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములాను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## రూ.136 కోట్లతో సాగునీటి ప్రాజెక్టులకు ఆమోదం

**విజయవాడ, అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో రెండు డ్యాంల మరమ్మత్తులకు పాలనామోదం ఇచ్చారు. మొత్తం రూ.136.29 కోట్లతో ఈ పనులు చేపట్టేందుకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులిచ్చారు. అనంతపురంలోని హంద్రీనీవా నుంచి ఉరవకొండ నియోజక వర్గంలో ఎత్తయిన ప్రాంతాల్లోని ఆయకట్టుకు నీటిని ఎత్తిపోసేందుకు, అక్కడ డిస్ట్రిబ్యూటరీల పనులు పూర్తి చేసేందుకు ఆమోదం తెలియచేశారు. వజ్రకరూరు మండలంలో నీటిని ఎత్తిపోసేందుకు రాగులపాడు గ్రామం వద్ద కొట్టాలపిల్ల ఎత్తిపోతలను నిర్మించనున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగా స్లూయిస్‌ల నిర్మాణం,నూతన కట్టడాలతో పాటు వరద కట్ట, రోడ్డు నిర్మించాలని నిర్ణయించిన నేపథ్యంలో... నెల్లూరు లోని డివి సత్రం, సూళ్ళూరుపేట, తడ మండలాల్లోని కాళింగ వరద కట్టల నిర్మాణానికి గతంలో అప్పగించిన ప్యాకేజీకి సంబంధించిన రెండు పనులను ముందస్తుగా ముగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

# మోహన్‌బాబుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**తిరుపతి విద్య, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మోహన్ బాబు యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేసి మంచు మోహన్ బాబు,మంచు విష్ణుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలోని బాలాజీ కాలనీలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీలో జరిగిన ఫీజుల అక్రమాలు,నిధుల దుర్వినియోగం పై విస్తృతంగా వ్యాఖ్యానించారు. గత మూడు సంవత్సరాలుగా మోహన్ బాబు యూనివర్సిటీలో, ఫీజుల వసూళ్లలో వివిధ రకాల అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు విద్యార్థులు, తల్లిదండ్రులు పలుమార్లు వినిపించారు. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఈ అక్రమాలు మరింత విస్తరించి విద్యార్థులకు భారీ ఆర్థిక నష్టం కలిగించారు. తాజాగా ఉన్నత విద్యా మండలి మరియు ఆంధ్రప్రదేశ్ ఫీజు రెగ్యులేషన్ కమిటీ నిర్వహించిన విచారణలో మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుండి అదనపు ఫీజులు వసూలు చేసి, వాటిని అక్రమంగా మళ్లించారని స్పష్టమైంది. కమిటీ రూ. 15 లక్షల జరిమానా విధించి, విద్యార్థులకు రూ. 26 కోట్లు తిరిగి చెల్లించాలనే ఆదేశం ఇవ్వడం సరైన దిశలోని అడుగు అని ఎన్ఎస్‌యుఐ స్వాగతిస్తున్నప్పటికీ, ఇది సరిపోదని అక్రమల పైన సిట్ విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా మోహన్ బాబు యూనివర్సిటీకి అనుబంధంగా నడుస్తున్న హాస్టల్, మెస్ ఫీజులు తారుమారు చేసి దాదాపు రూ. 200 కోట్లకు పైగా నిధులను విద్యానికేతన్ ట్రస్ట్ నుంచి మంచు విష్ణు వ్యక్తిగత కంపెనీలకు మళ్లించారని ఆరోపించారు. దీని ఫలితంగా విద్యార్థులు చెల్లించిన మొత్తంలో సుమారు రూ. 230 కోట్లు విద్యా ప్రయోజనాలకు ఉపయోగించబడకుండా పక్కదారి పట్టాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వమే యూనివర్సిటీ నిర్వహణను స్వాధీనం చేసుకుని, ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎస్వీ యూనివర్సిటీ, స్విమ్స్ ఆధ్వర్యంలో కొనసాగించాని, విద్యానికేతన్ ట్రస్ట్, సంబంధిత కంపెనీల ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దర్యాప్తు బృందం నియమించి సమగ్ర విచారణ చేపట్టాలని, మంచు మోహన్ బాబు, మంచు విష్ణు,ట్రస్టు సభ్యులను అరెస్టు చేసి విదేశాలకు పారిపోకుండా వారి పాస్‌పోర్ట్‌లను రద్దు చేయాలి. యథాతథంగా కొనసాగుతున్న విద్యా ప్రక్రియలో విద్యార్థులు, అధ్యాపకులు రక్షించబడాలని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం శివ బాలాజీ, మన్సూర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 50 యేళ్ల నట జీవితంలో 'అరి' సినిమాలో చేయడం గర్వంగా ఉంది



**ఆర్వీ సినిమాస్** పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ( ఆర్‌వీరెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్‌నోబడీ' అనేది ఉపశీర్షిక. వినోద్‌వర్మ, అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్‌బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్నజయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ పలువురు రాష్ట్రమంత్రులు, సినీ,రాజకీయ ప్రముఖులు అతిథులుగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలోనిర్మాత తిమ్మప్ప నాయుడు పురిమెట్ల మాట్లాడుతూ అరిషడ్వర్గాల నేపథ్యంగా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి మా దర్శకుడు జయశంకర్ 'అరి' సినిమాను రూపొందించాడు.మూవీకి థియేటర్స్‌లో మంచి విజయాన్ని అందిస్తారని ఆశిస్తున్నా అన్నారు. త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి మాట్లాడుతూ ,. అలాంటి అరిషడ్వర్గాల ఆధారంగా జయశంకర్ సినిమా రూపొందించడం అభినందనీయం. ఇది సమాజానికి మంచి చేస్తుంది కాబట్టే సినిమా కార్యక్రమానికి వచ్చాం. అరి సినిమా చూడండి ఆ హరికి దగ్గరవ్వండి. అన్నారు.ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా మనుషులం కాబట్టి అరిషడ్వర్గాలు ఉంటాయి. వాటిని పూర్తిగా వదిలేయడం ఎవరికీ సాధ్యం కాదు. కానీ వీలైనంత తగ్గించుకుంటే మంచిది. మన సమాజం చేయాల్సి న అలాంటి ప్రయత్నానికి ఈ'అరి' సినిమా తోడ్పడాలని కోరుకుంటున్నా. ౦.ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మంచి సందేశం ఇచ్చేలా రూపొందిన 'అరి' సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నా. అలాగే ఈ చిత్ర దర్శక నిర్మాతలకు మంచి పేరు గుర్తింపు ఈ సినిమా తీసుకొస్తుందని ఆశిస్తున్నా. అన్నారు. తెలంగాణ స్టేట్ ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ, 'అరి'లాంటి సినిమాలు మన సమాజానికి అవసరం. పెడదారి పడుతున్న యువతను ఇలాంటి మూవీస్ మంచి మార్గంలో వెళ్లేలా చేస్తాయి.

## డైలాగ్ కింగ్ సాయికుమార్

సందేశాత్మక చిత్రాల ద్వారానే మన ప్రేక్షకులకు మంచిని చెప్పడం సాధ్యమవుతుంది. అన్నారు.మినిస్టర్ జి. వివేక్ మాట్లాడుతూ, డైరెక్టర్ జయశంకర్ మా పెద్దపల్లి నియోజకవర్గానికి చెందినవారు. ఆయన గతంలో పేపర్ బాయ్ అనే సినిమా చేశారు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఇప్పుడు అరిషడ్వర్గాల ఆధారంగా అనే చిత్రాన్ని రూపొందించారు. ఇది కొత్త కాన్సెప్ట్. ఈ చిత్రంలో నటించిన సాయికుమార్‌నాకు మంచి మిత్రులు. మనందరిలో అరిషడ్వర్గాలు ంటాయి. అయితే వాటిని సాధ్యమైనంత నియంత్రించుకోవాలి. సినిమా బిజినెస్ అంటేనే రిస్క్.'అరి' చిత్రంతో అలాంటి రిస్క్ చేశారు నిర్మాతలు. ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలి. తగినన్ని ప్రోత్సహాకాలు ఇస్తూ మన చిత్ర పరిశ్రమను కూడా కాపాడుకోవాలి, అభివృద్ధి చెందేలా చూసుకోవాలి. అప్పుడే స్థానికంగా ఉన్న ప్రతిభావంతులకు అవకాశాలు వస్తాయి. అన్నారుఅలాగే ఈ సినిమా కూడా సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.నటి అనసూయ మాట్లాడుతూ, ఈ సినిమాకు వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.డైరెక్టర్ జయశంకర్ మాట్లాడుతూ, 'అరి'సినిమా మనల్ని మనం చూసుకునే అద్దం లాంటిది. అరిషడ్వర్గాల కాన్సెప్ట్ ను ఎంతోమంది సద్గురులను కలిసి ఒక ఎంటర్ టైనింగ్‌గా ఈ చిత్రంలో రూపొందించాను. యాక్టర్‌సాయికుమార్ మాట్లాడుతూ, పురాణఇతిహాసాల గురించి చిన్నప్పుడు అమ్మ నాకు చెప్పేది.జయశంకర్ అరిషడ్వర్గాల నేపథ్యంగా సినిమా అని చెప్పినప్పుడు కొత్తగా అనిపించింది. ఆరుపాత్రలతో జయశంకర్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. మాఆరు పాత్రలు ఎక్కడా కలవవు. అందుకే మీ పాటు నేను కూడా థియేటర్ లో ఈ సినిమా ఎలా వచ్చిందో చూడాలని అనుకుంటున్నానని నా 50ఏళ్ల నట జీవితంలో 'అరి' లాంటి చిత్రంలో నటించినందుకు గర్వ పడుతున్నా..ఈ సినిమాకు కనిపించే మూడు సింహాల్లాంటి ప్రొడ్యూసర్స్ ఇక్కడ ఉన్నారు. కనిపించని నాలుగో సింహం లాంటి ప్రొడ్యూసర్ మా ఆర్వీరెడ్డి అమెరికాలో ఉంటారు. ఈచిత్రంలో ప్రతి ఒక్కరూ బాగానటించారు.వినోద్‌వర్మ నటన ఆకట్టుకుంటుంది.

## ఖచ్చితంగా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు


శ్రీనిధి శెట్టి

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్‌మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజాకోనదర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధి శెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఫస్ట్ టైం లవ్‌స్టోరీ చేస్తున్నారు ఎలా అనిపించింది?**

చాలా హ్యాపీగా ఉంది. కేజీఎఫ్,హిట్ త్రీయాక్షన్,తెలుసుకదా ఒక లైట్ హార్టెడ్ మూవీ చాలా కొత్తగా ట్రై చేశాం.తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను. **ఈ కథ చెప్పినప్పుడు మిమ్మల్ని అట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?** ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి వున్నప్పుడు ట్రైయాంగిల్ లవ్‌స్టోరీ అనుకుంటారు. కానీ ఒక యూనిక్ పాయింట్‌ని టచ్ చేశాం. సినిమా చూసినప్పుడు మీరు ఖచ్చితంగా సర్ ప్రైజ్ అవుతారు. **నీరజతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నీరజ చాలాపాషన్ తో సినిమా చేశారు. నీరజ చాలా సాఫ్ట్,సపోర్టివ్.

**తెలుసుకదాలో వున్న స్పెషాలిటీ ఏమిటి?**

ఇందులో చాలాకొత్తపాయింట్ వుంది. మూడు క్యారెక్టర్స్ ఆడియన్‌కి కనెక్ట్ అవుతాయి.

**తమన్ మ్యూజిక్ గురించి?**

ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది.

**వెంకటేష్‌త్రివిక్రమ్ సినిమాలో మీరు వున్నారని విన్నాం?**

నాకు తెలీదు. ఆ సినిమా అవకాశం రావాలని కోరుకుంటున్నాను.

ఆల్ ది బెస్ట్. థాంక్ యూ .

## 'పంజరం'ట్రైలర్ విడుదల



కళ్యాణ్ 'ఓజీ' చిత్రం నుంచి

సే స్టోరీ ప్రొడక్షన్స్, ఆర్3 ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై సాయి కృష్ణ తెరకెక్కించిన 'పంజరం' ట్రైలర్ విడుదల.. సే స్టోరీ ప్రొడక్షన్స్, ఆర్3 ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఆర్ రఘున్ రెడ్డి నిర్మాతగా సాయి కృష్ణ దర్శకత్వంలో అనిల్, యువతేజ, ముస్కాన్, రూప ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం 'పంజరం'. కొత్త వాళ్లంతా కలిసి చేసిన ఈ హారర్ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను నాడు రిలీజ్ చేశారు.ఈ ట్రైలర్ మాత్రం వెన్నులో వణుకు పుట్టించేలా ఉంది. పేదరాసి పెద్దమ్మ అంటూ ఓపెన్ చేసిన ట్రైలర్, ఊరుని చూపించిన తీరు, హారర్ ఎలిమెంట్స్ అన్నీ కూడా రోమాలు నిక్కబొడుచుకునేలా ఉన్నాయి. హారర్ మూవీకి ఉండాల్సి న కెమెరా వర్క్, ఆర్ఆర్ 'పంజరం'లో కనిపించాయి. ట్రైలర్‌లో చివరి షాట్ మాత్రం అందరినీ భయపెట్టించేలానే ఉంది. ఈ ట్రైలర్ లాంఛ్ చేసిన అనంతరం ఈ కార్యక్రమంలో దర్శకుడు సాయికృష్ణ మాట్లాడుతూ, నాకు ఈ ప్రయాణంలో సహకరించిన టీంకు థాంక్స్. మోహన్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్లస్ అవుతుంది. ఆర్ఆర్, పాటలు అందరినీ ఆకట్టుకుంటాయి. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరూ పెద్ద స్టార్స్ అవుతారు. ప్రదీప్ అన్న ఈ చిత్రంలో మంచి పాత్రను పోషించారు. పద్మ మాకు ఎంతో సపోర్ట్ చేశారు. రమణ, సురేష్ , ప్రదీప్ ఇలా అందరూ బాగా నటించారు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అనిల్, యువతేజ, ముస్కాన్, రూపలకు థాంక్స్. మా ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. మా సినిమాకు ఆడియెన్స్, మీడియా సపోర్ట్ ఉంటుందని భావిస్తున్నాన్ను అని అన్నారు.హీరో యువతేజ మాట్లాడుతూ, 'పంజరం' చిత్రంలో నేను మల్లి అనే పాత్రను పోషించాను. నా కారెక్టర్, లుక్స్ అన్నీ కొత్తగా ఉంటాయి. మా దర్శకుడు సాయి ఈ మూవీని గొప్పగా తీశారు. అనిల్ నాకు చిన్ననాటి స్నేహితుడు. రూప, ముస్కాన్ అద్భుతంగా నటించారు. నాని అన్న మ్యూజిక్ అదిరిపోద్ది. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది అని అన్నారు.హీరో అనిల్ మాట్లాడుతూ, ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తు న్నాను. సినిమా కూడా అంతే స్థాయిలో ఉంటుంది. ఇందులో నేను కార్తిక్ అనే పాత్రను పోషించాను. మా సినిమా అందరినీ ఆకట్టుకుంటుందిఅని అన్నారు.హీరోయిన్ రూప మాట్లాడుతూ, 'పంజరం' చిత్రంలో వెన్నెల పాత్రను పోషించాను. నాకు ఇంత మంచి కారెక్టర్ ఇచ్చిన సాయికి థాంక్స్. ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. సినిమా కూడా అందరినీ ఆకట్టుకుంటుంద్ధి అని అన్నారు. హీరోయిన్ ముస్కాన్ మాట్లాడుతూ 'పంజరం' సినిమాకి మేం ప్రాణం పెట్టి పని చేశాం. మా ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను.

సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది అనిఅన్నారు.

## థియేటర్లలో గర్జించనున్న 'వృషభ'

నవంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్‌లో గర్జించనున్న కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ 'వృషభ'మలయాళ సూపర్‌స్టార్..కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్ సినిమా అంటే మాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియన్ లెవెల్‌లో స్పెషల క్రేజ్ ఉంటుంది. అన్నిభాషల ఆడియెన్స్ మోహన్‌లాల్ సినిమాల కోసం ఎదురుచూస్తుంటారు.

ఆయన ప్రస్తుతం మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియన్ మూవీ 'వృషభ'లో హీరోగా నటిస్తున్నారు. కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై 'వృషభ' చిత్రాన్ని శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే ఎక్స్‌పెక్టేషన్స్



భారీ స్థాయిలో ఏర్పడ్డాయి. మలయాళ సినీ చరిత్రలోనే భారీ బడ్జెట్ సినిమాల్లో ఒకటిగా రూపొందుతోన్న 'వృషభ' సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రెస్టీజియస్ మూవీని నవంబర్ 6న వరల్డ్ వైడ్‌గా ఈ సినిమా గ్రాండ్ లెవల్లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏక్తా కపూర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీగా రూపొందిస్తోన్న 'వృషభ'సినిమాను నవంబర్ 6న విడుదల చేస్తున్నామని తెలియజేయటానికి సంతోషిస్తున్నాం. ఇది నా హృదయానికి ఎంతో దగ్గరైన కథ. బలమైన భావోద్వేగాలు, లార్జర్ దేన్ లైఫ్ డ్రామాతో ఇండియన్ సినిమాను గొప్పగా ఆవిష్కరిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికిసిద్ధంగా ఉన్నాం అన్నారు.చిత్ర దర్శకుడు నంద కిషోర్ మాట్లాడుతూ నవంబర్ 6న 'వృషభ'చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలియజేయటానికి ఎంతో ఆనందంగా ఉంది. వృషభ సినిమాతో ఓ చరిత్రను క్రియేట్ చేయబోతున్నాం. బలమైన భావోద్వేగాలతో పాటు అద్భుతమైన విజువల్స్‌తో సినిమాను రూపొందించాం. బంధాలు, త్యాగాల కలయికగా రూపొందిన ఈ సినిమా ఆడియెన్స్‌కు గొప్పగా కనెక్ట్ అవుతుంది. ఇదొక ప్రత్యేకమైన, సంక్లిష్టమైన కథ. దీనికి ప్రాణం పోయటానికి ఎంట్రైర్ టీమ్ ఎంతగానో కష్టపడ్డారు. నవంబర్ 6న సినిమాను చూసే ప్రేక్షకులు ఓ గొప్ప అనుభూతికి లోనవుతారు అన్నారు.ఇటీవల విడుదలైన టీజర్‌ను గమనిస్తే మోహన్‌లాల్ అందులో యోధుడైన రాజు పాత్రలో కనిపిస్తారు. విధి పిలిస్తే ..రక్తమేస్పందించాలనే బలమైన సందేశాన్ని ఆయన పాత్ర ద్వారా అందించారు. రీబర్న్ లవ్.. ఎ లవ్ సో స్ట్రాంగ్, ఇట్ డిఫైస్ డెత్ అనే ఎమోషనల్ ట్యాగ్ లైన్ ప్రేమ గొప్పతనం, అశాంతి, శాశ్వతమైన బంధాలపట్ల ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. భూత కాలానికి, వర్తమాన కాలాన్ని చూపించిన టీజర్‌తో ప్రేక్షకులకు మరింత ఆసక్తి పెరిగింది. మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సమర్జిత్ లంకేష్, రాగిణి ద్వివేది, నయన సారిక తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. సామ్ సి.ఎస్ సంగీతం అందించిన ఈ చిత్రానికి రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ చేశారు. ఎస్.ఆర్.కె, జనార్ధన మహర్షి, కార్తీక డైలాగ్స్ రాసిన అద్భుతమైన విజువల్స్ కలయికగా ఉన్న కథను ఎపిక్ యాక్షన్ సినిమాటిక్ జర్నీగా రూపొందించారు.

## సినిమాకు వచ్చిన ప్రతీ ఒక్కరిని నవ్విస్తుంది

హీరోయిన్


నిహారిక ఎన్ ఎం

ప్రియదర్శి, నిహారికఎన్ ఎం జంటగా విజయేందర్ దర్శకుడిగా బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిన'మిత్ర మండలి' మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో హీరోయిన్ నిహారిక ఎన్ ఎం మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే..

**మీ మొదటి చిత్రం ఏది?..**

నేను ముందుగా ఈ 'మిత్ర మండలి' కథనే విన్నాను. కానీ' పెరుసు'తమిళ చిత్రం ముందుగా రిలీజ్ అయింది. 'మిత్ర మండలి'లో ఉండే భారీ క్యాస్టింగ్ వల్ల అందరి డేట్స్ అడ్జస్ట్అవ్వడానికి చాలా టైం పట్టింది. మొత్తానికి అక్టోబర్ 16న మా చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

**'మిత్ర మండలి' లో మీ పాత్ర ఎలా ఉంటుంది?..**

'మిత్ర మండలి' చిత్రంలో నేను ఓ సాఫ్ట్ పాత్రను పోషించాను. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఇన్ ఫ్లూయెన్సర్‌గా నాకు చాలా కంఫర్ట్ ఉంటుంది. సినిమాల్లో నటించడం చాలా కొత్తగా, ఆనందంగా ఉంది.

**.ప్రియదర్శితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?..**

ప్రియదర్శి చాలా మంచి వ్యక్తి. అద్భుతమైన నటుడు' ప్రియదర్శి ఎంత సక్సెస్ అయినా కూడా ఒదిగి ఉంటారు.

**భవిష్యత్తులో ఎలాంటి పాత్రలను చేయాలని అనుకుంటున్నారు?..**

నాకుఅన్ని కూడా కామెడీ బేస్డ్ చిత్రాలే వస్తున్నాయి.

**చిత్రం ఎలా ఉంటుంది? ఆడియెన్స్ ఏం ఆశించి థియేటర్‌కు రావాలి?..**

'మిత్ర మండలి' చిత్రంలో కథ, కథనం చాలా కొత్తగా ఉంటుంది. అందరినీ నవ్వించేలా మా చిత్రం ఉంటుంది. థియేటర్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరినీ హాయిగా నవ్వించేస్తుంది. **'మిత్ర మండలి' దర్శక, నిర్మాతల గురించి చెప్పండి?..**

తెలుగు చిత్ర సీమ నన్ను ఎంతో సాదరంగా ఆహ్వానించింది. టాలీవుడ్‌లో దొరికినంత ప్రేమ, కంఫర్ట్ నాకు ఇంకెక్కడా దొరకలేదు .

## 'బైసన్' చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ నటిస్తున్న నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో, ప్రముఖ దర్శకుడు పా రంజిత్ సమర్పణలో మారి సెల్వరాజ్ దర్శకుడుగా ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న



చిత్రం'బైసన్'. ఈ చిత్రాన్ని అక్టోబర్ 24న జగదంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా జగదాంబే ఫిలిమ్స్ ప్రొడ్యూసర్ బాలాజీ మాట్లాడుతూ.."ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. ధృవ్ తనదైన పర్ఫామెన్స్ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తో ప్రేక్షకులకు ముందుకు రాబోతున్న ఈ సినిమా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంటుందని భావిస్తున్నాం. నాకు తెలుగులో విడుదల చేసే అవకాశాన్నిచ్చిన నీలం స్టూడియోస్, అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థలకు ధన్యవాదాలు' అని అన్నారు.అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో పశుపతి, కలైయరసన్, రెజిషా విజయన్, హరికృష్ణన్, అళగమ్ పెరుమాళ్, అరువి మదన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నివాస్ కే ప్రసన్న సంగీత దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు.తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి పాటను విడుదల చేశారు. నివాస్ కే ప్రసన్న కంపోజ్ చేసిన ఈ పాటకు దర్శకుడు మారి సెల్వరాజ్ తమిళంలో లిరిక్స్ రాయగా, ఎనమండ్రా రామకృష్ణ తెలుగు లిరిక్స్ అందించారు. మనువర్ధన్ పాటను పాడారు. తీరేనా తీరేనా. 'గుండెల్లోన మండుతున్న మూగవేదన.' అంటూ సాగిన పాట సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇందులో ధృవ్ ఇంటెన్స్ లుక్ లో కనిపిస్తున్నారు.

## పూరిసేతుపతి సినిమాకి నేషనల్ అవార్డ్ విన్నర హార్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి తొలిసారిగా కలిసి చేస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ పూరి సేతుపతి చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్, జెబి మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి నారాయణరావు కొండ్రోల్లా నిర్మిస్తున్నారు. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త విజయ్ సేతుపతి సరసన కథానాయికగా నటిస్తోంది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి చిత్రాలతో



పాపులరైన జాతీయ అవార్డు గ్రహీత హార్షవర్ధన్ రామేశ్వర్ పూరిసేతుపతి చిత్రానికి సంగీతం అందించనున్నారని మేకర్స్ ప్రకటించారు. యాక్షన్, ఎమోషన్, ఎలివేషన్ కలగలిసిన న్యూ జనరేషన్ మ్యూజిక్ ని ఎక్స్ పీరియన్స్ చేయడానికి సిద్ధంగా ఉండండి.

టబు, విజయ్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ హిలేరియస్ పాత్రల్లో కనిపించనున్నారు. ప్రధాన నటీనటులు పాల్గొనే ఈ చిత్రం కొత్త షెడ్యూల్ వచ్చే వారం ప్రారంభమవు తుంది. పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ పూరిసేతుపతి, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం,హిందీ ఐదు భాషలలో విడుదల కానుంది.

తారాగణం:

## 'హైవాన్' మూవీతో ఒక గ్రేట్ జర్నీ చేస్తున్నా అక్షయ్ కుమార్

స్టార్ హీరో అక్షయ్‌కుమార్, సైఫ్ అలీఖాన ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ రూపొందిస్తున్న సినిమా 'హైవాన్'. సరికొత థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీతో ఫస్ట్ టైమ్ నెగిటివ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు అక్షయ్‌కుమార్. తాజాగా 'హైవాన్' సినిమా లాస్ట్ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు అక్షయ్ కుమార్.ఈ వీడియోలో అక్షయ్ కుమార్ స్పందిస్తూ 'హైవాన్' మూవీతో ఒక గ్రేట్ జర్నీ చేస్తున్నా. ఈ చిత్రంలో నటిస్తున్న క్యారెక్టర్ అనేక అంశాల్లో నన్ను ఆశ్చర్య పరుస్తోంది. ఇలాంటి రోల్‌లో నటించే అవకాశం కల్పించిన డైరెక్టర్ ప్రియదర్శన్‌కు థ్యాంక్స్. ఆయన మూవీ సెట్ లో ఉంటే ఇంట్లో ఉన్న ఫీల్ కలుగుతుంది. సైఫ్‌తో కలిసి నటించడాన్ని ఎంజాయ్ చేస్తున్నా అంటూ పేర్కొన్నారు.హైవాన్ మూవీతో అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ 17 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తున్నారు. హైవాన్ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు నిర్మాతలు వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్.నటీనటులు : అక్షయ్‌కుమార్, సైఫ్ అలీఖాన్, తదితరులు,



టెక్నికల్ టీమ్: పీఆర్‌ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్)
బ్యానర్స్: కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్నిర్మాతలు, వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్ రచన, దర్శకత్వం ప్రియదర్శ.

# కొండంత ప్రేమ గుప్పెడు బియ్యం!

ఓ రెండు మారుమూల తండాలు. కాయకష్టంతోనే అక్కడివాళ్ల రోజులు గడిచేది. కానీ, ఊహించని వరదతో ఒక్క పూటలో నిలువ నీడనీ, చేతికొచ్చిన పంటనీ కోల్పోయారంతా. ఇది తెలుసుకున్న ఆ ఇతర గ్రామాల మహిళలు పొరుగు కష్టాన్ని తమదిగా భావించారు. చేయిచేయి కలిపి సాయం అందించారు. అది ఆగస్టు 27... తెలవారుతుండగానే కామారెడ్డి జిల్లా, రాజంపేట మండలంలో కుండపోతగా వాన. వాగు పక్కనే ఉండే ఎల్లాపూర్, నడిమి తండాల ప్రజలు బెంబేలెత్తారు. వాగు ఉప్పొంగి కళ్లెదుటే తమ పశువులు, పంటలు వరదకు కొట్టుకుపోతుంటే.. నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. సమీపంలోని ఎత్తైన ప్రాంతాలూ, ఆవాసాల్లో తలదాచుకొని ప్రాణాలు కాపాడుకున్నారు. వరద తగ్గాక ఇళ్లకు వచ్చి చూస్తే బురద చేరి వస్తువులు, తిండి గింజలూ పనికిరాకుండా పోయాయి. దాంతో బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారు. వారి దయనీయ పరిస్థితికి చలించిన ఆ మండల సమాఖ్య మహిళలు గొప్ప ఆశయంతో వారి ఆకలి తీర్చారు.

**ఆచరణలోకి వచ్చిందిలా...** ప్రతి నెలా సమాఖ్య సంఘాల సమావేశం జరుగుతుంది. అలా 15 రోజుల కిందట రాజంపేటలో ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఎల్లాపూర్, నడిమి తండాల వరద బాధితులకు తమవంతు సాయం చేయాలని గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, ఐకెపి ఎపిఎం రాజారెడ్డి చర్చించారు. 'గుప్పెడు





బియ్యం'తో ఆకలి తీర్చాలనుకున్నారు. ఆ ఆలోచనని ఆచరణలో పెట్ట డానికి పెద్ద సమయమేమీ పట్టలేదు. మండలంలో 20గ్రామ సంఘాలు ఉండగా.. వీటి పరిధిలో 583 స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జి) ఉన్నాయి. వీఇల్లో దాదాపు ఆరువేల మంది మహిళలు సభ్యులు. వీళ్లంతా తమ సంఘ సమావేశాల్లో నిర్ణయం తీసుకుని గుప్పెడు బియ్యం ఇవ్వడానికి ముందుకొచ్చారు. మహిలలు తెచ్చిన బియ్యాన్ని పదేసి కిలోల చొప్పున ప్యాక్ చేశారు.

**సేకరించింది 22 క్వింటాళ్లు...** వారం వ్యవధిలోనే 22 క్వింటాళ్ల బియ్యం సేకరించారు. వీటిని మండల కేంద్రానికీ, అక్కడి నుంచి బాధిత తండావాసులకు చేర్చి ఇటీవల అందజేశారు. బాధితులకు బియ్యం పంపిణీలో జిల్లా అధికారులూ చొరవ చూపారు. 'మహిళలు పొదుపులోనే కాదు.. కష్టాల్లో ఉన్నవాళ్లను ఆదుకోవడంలోనూ ముందు నిలిచారు. ఇది వారి ఐక్యతకూ, సేవా గుణానికీ నిదర్శనం' అంటూ కొనియాడారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. 'గుప్పెడు బియ్యం' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి ృ, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య పాత్ర ఎనలేనిది. స్వయం సహాయక మహిళలు బియ్యంతోపాటు దుస్తులూ, దుప్పట్లనూ బాధితులకు. ' ఆ తండాల మహిళలు మాకు తెలుసు. వారికి కష్టం వచ్చినప్పుడు స్పందించాల్సిన బాధ్యత ఉందనుకున్నాం. ఇదే భావనని సంఘ సభ్యులందరిలో కల్పించాం. వరద బాధితులు తేరుకునే వరకు కనీసం ఆకలి బాధ తీరనుంది. ఇంతకన్నా గొప్ప సంతృప్తి ఏం ఉంటుంది' అంటారు సహాయక సంఘాల మహిళలు. □

# సాంకేతికతతో గ్రామస్తుల కష్టాలను తీర్చారు ..

ప్రభుత్వ సేవలు కావాలంటే సుదూరం వెళ్లాలి... ధ్రువపత్రం తీసుకోవాలంటే నెలలు . పోనీ అప్పుడైనా వస్తాయా అంటే ఎన్నో వ్యయప్రయాసలు... అదే ఆ మహిళా లను ఆలోచనలో పడే సింది. పెద్ద చదువులు లేకపోయినా సాంకేతికతను ఉంచుకుని గ్రామస్థుల కష్టాలను తీర్చారు. ఆ ప్రయత్నమే, కౌటుకా, అనితా దేబ్ దాస్‌ను కేంద్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపిక చేసేలా చేసింది.



**మా గ్రామానికి ప్రత్యేక వెబ్‌సైట్:**
**-కౌటుకా నాయక్**

మాది ఒడిశాలోని సుకాటి. నాలుగు వేల జనాభా కలిగిన మా పంచాయతీ మైదానం శివారు గిరిజన గ్రామం. పదో తరగతి వరకు చదువుకున్న నేను 2022లో సర్పంచ్‌గా ఎన్నికయ్యాను అప్పటి వరకు జాబ్కార్డు, కులధ్రువీకరణ... ఇలా ఏవి కావాలన్నా ఊరివాళ్లు చాలా దూరం వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. దీనివల్ల ఓ రోజు పని కోల్పోవాల్సి రావడంతో చాలామంది దరఖాస్తు చేసుకోవడమే మానేశారు. దాంతో ఇంటికి వెళ్లాలనుకుంటున్నాను. ఆ ఆలోచనను అధికారులతో పంచుకున్నా. వారి సాయంతో ఒక కామన్ సెంటర్‌ను ఏర్పాటుచేశా. ఇప్పుడు దీని ద్వారా జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలే కాదు. భూముల మ్యుటేషన్, ఉపాధిహామీ జాబ్కార్డులు, రేషన్‌కార్డు, నల్లాల అను మతి... వంటి సౌకర్యాలను అందుకుంటు న్నారు. మా ఊరి పేరుతో వెబ్‌సైట్ కూడా చేయవచ్చు. ఇందులో సమస్యలపైనా ఫిర్యాదు చేయొచ్చు. ఉచిత వైఫై సదుపాయం ఏర్పాటు చేశాం. ఈ సేవా కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు, పీఎంవైఎస్, నరేగా, మినరల్ ఫౌండేషన్, బిజూ గ్రామజ్యోతి యోజన పథకాలను సద్వినియోగం చేసుకున్నాం. ఎన్జీవోల సహకారం తీసుకున్నాం. ఈ-గవర్నన్స్ సేవ వల్ల ప్రజల కష్టాలు తీరాయి. నాణ్యమైన జీవనం సాగించగలుగు తున్నారు. ఈ కృషిని గుర్తించే... తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈగవర్నెన్స్ అవార్డుల్లో జ్యూరీ బహుమతిని ప్రకటించింది. ఇందులో భాగంగా రూ.1.25 లక్షల ప్రోత్సాహకం ఇచ్చారు.



**మా పంచాయతీకి ఐఎస్‌వో ధ్రువీకరణ**
**- అనితా దేబ్‌దాస్**

పంచాయతీలకు ఈ-గవర్నెన్స్ అవార్డులు ప్రకటించారు. త్రిపుర రాష్ట్రంలోని మా మజ్లిస్పర్ పంచాయతీ సిల్వర్ అవార్డు కింద రూ.5 లక్షలు గెలుచుకోవడం గర్వంగా ఉంది. నేను ఇంటర్ వరకు చదువుకున్నా. ఏడాదిన్నర కిందట సర్పంచ్ ఎన్నికయ్యా. అంతకముందు ఉప సర్పంచ్‌గా పనిచేశా. అప్పటి గ్రామ ప్రజలు దేనికైనా దరఖాస్తు చేస్తే అవి రావడానికి నెల రోజుల సమయం పట్టేది. రోజువారీ పనులన్నీ మానుకోవలసి వచ్చేది. దానికి పరిష్కారంగా మా పంచాయతీలో ఈ-గవర్నెన్స్ సేవల్ని అందుబాటులోకి తెచ్చాం. గ్రామంలో నాలుగు ఇంటర్నెట్ సర్వీసు సెంటర్లు ఏర్పాటయ్యాయి. మొబైల్ వ్యాన్ ద్వారా ఇళ్ల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కారిస్తాం. గ్రామ పంచాయతీ కార్యాలయం కేంద్రం గానూ మరెన్నో సేవలూ అందిస్తున్నాం. ఇప్పుడు సమీప గ్రామాల ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తాం. పరిష్కారానికి గ్రామ స్థాయిలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుచేసు కున్నాం. ప్రతి వారం వాటి మీద సమీక్షించు కుంటాం. మా గ్రామంలో ప్రతి వీధికి వైఫై జోన్లు ఏర్పాటు చేశాం. పంచాయతీకి సంబంధించి అన్ని రికార్డులతో పాటు గర్భిణుల వివరాలకు డిజిటలైజేషన్ చేశాం. ఇలా మొత్తం 12 రకాల సేవలందిస్తున్నాం. ఈ సేవలకు గుర్తింపుగా ఇప్పటికే మా పంచాయతీ ఐఎస్వ ధ్రువీకరణ ఉంది. గతంలోనూ సీఎం స్మార్ట్ అవార్డు గెలుచుకున్నాం. తాజాగా ఈ-గవర్నెన్స్ అవార్డుల్లో దేశంలోనే రెండో స్థానం లభించడం ఆనందంగా ఉంది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. □

**చెలి చిట్కా:** ప్రతిరోజు నుదటిమీద చందనం బొట్టుపెడితే విశిష్ట జ్ఞాపకశక్తి వస్తుంది. మార్కెట్‌లో లభించే తిలకం ముద్రల్ని కుంకుంలోగాని చందనంలో గాని ముంచి పెట్టుకుంటే అందంగా ఉంటుంది.

# పదిలమైన గుండె ఆరోగ్యానికి..

మహిళల గుండె ఆరోగ్యం ప్రధానంగా కొలెస్ట్రాల్ స్థాయుల పైన ఆధారపడి ఉంటుంది. ఇది ఆహారానికి సంబంధించిన అంశం. మహిళల్లో హార్మోన్లు, జీవక్రియలో మార్పులవల్ల, ముఖ్యంగా మెనోపాజ్ దశలో కొలెస్ట్రాల్ గుండె ఆరోగ్యంపైన చెడు ప్రభావం చూపుతుంది. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ శరీరంలో ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ని పెంచుతాయి. బదులుగా ఫైబర్ అధికంగా ఉండే శాకాహారాన్ని తీసుకోవాలి. ఇవి లిపిడ్ స్థాయుల్ని నియంత్రిస్తాయి. పప్పులు, ఓట్స్, సెనగలు, రాజ్మాను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఆపిల్, జామ, నిమ్మ జాతి పండ్లను ఎక్కువగా తీసుకుంటూనే, పెరుగు, మజ్జిగ, ఇడ్లీ లాంటి వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. నెయ్యి, వెన్న, రెడ్ మీట్‌కు బదులుగా నట్స్, విత్తనాలు, అవకాడో, ఆలివ్ నూనెని ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు పెరుగుతాయి. సాల్మన్ వంటి చేపల్లో ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్లు గుండె



ఆరోగ్యానికి ఎంతో మేలు. ఇవి ట్రైగ్లిజరైడ్స్ సంఖ్యను తగ్గించి రక్త ప్రసరణ సాఫీగా సాగేలా చేస్తుంది. ఇంట్లో, వృత్తిలో ఒత్తిళ్ల, హార్మోన్లలో మార్పులవల్ల ఆహా వేళలతోపాటు తీసుకునే పరిమాణంలోనూ మార్పు ఉంటుంది. కాబట్టి ఆహారాన్ని నిర్ణీత సమయంలో, తగిన మోతాదులో తీసుకోవడం ముఖ్యం గుండె ఆరోగ్యానికి ఇవి ఉండాలి, తినకూడదన్న నియమం లేదు. పరిమితంగా ఏవైన ఉండవచ్చు. అదే సమయంలో పోషకలల్లో భిన్నత్వం ముఖ్యం. దీనికితోడు ఒత్తిడిని నియంత్రణలో ఉంచడం అవసరం. అప్పుడే మహిళల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. □

## తెలుసుకుందాం..

మగవారితో పోలిస్తే ఆడవారిలో భావోద్వేగాలతో కూడిన పీడకలలు ఎక్కువగా వస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఆందోళన, అణచిన భావోద్వేగాలు, హార్మోన్లలో హెచ్చుతగ్గులే ఇందుకు కారణం. అంతేకాదు, అమ్మాయిలకు తమ కలల్ని గుర్తుంచుకునే సామర్థ్యమూ ఎక్కువేనట. □

# విటమిన్ 'డి' తగ్గితే..

**పిల్లలకి ఆటల్లో దెబ్బలు తగలడం సహజమే. అయితే, కొన్నిసార్లు ప్రమాదవశాత్తు చేయో, కాలో కూడా విరుగుతూ ఉంటాయి.** వీటిల్లో చాలావాటికి సర్జరీల అవసరమూ ఉండకపోవచ్చు. అయితే, ఆ చిన్నారికి డి విటమిన్ లోపం ఉంటే మాత్రం అది అతుక్కోవడానికి సమయం పట్టొచ్చట. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ నేషనల్ చేసిన ఓ స్టడీ దీన్ని వెల్లడిస్తోంది. ఇందులో భాగంగా 188 మంది గాయాలు పాలైన పిల్లల్ని పరీక్షించారట. ఆపై రేడియోగ్రాఫిక్ ఫలితాలతో పోల్చి చూడటం ద్వారా ఈ సూచన సూచించ బడింది. దీంతో మరోసారి పిల్లల ఎదుగుద లలో, ఎముకల దృఢంగా మారడంలో డి విటమిన్ కీలకపాత్ర అనే విషయం వెల్లడైంది. అందుకే, డి. విటమిన్ ఎక్కువగా ఉండే పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, తృణధాన్యాలను వారికిచ్చే ఆహారంలో తప్పక చేర్చాలి. ఇక, రోజూ కాసేపైనా కచ్చితంగా చిన్నారులు ఆరుబయట ఆడుకునేలా చూడండి. ముఖ్యంగా ఎండలో చర్మం చురుక్కు మనేదాకా ఉండనివ్వాలి. అంటే దాదాపు ఇరవై నిమిషాల నుంచి గంట వరకూ సమయం పట్టొచ్చు. అప్పుడే విటమిన్ డి శరీరానికి తగినంతగా అందు తుంది. ఎముకలు పుంజుకునేలా చేస్తుంది. □



# దుస్తులు ఓ పద్ధతిలో అమర్చుకోవాలి..

**ఉదయం లేవగానే ఇంట్లో పని, ఆపై ఆఫీసు హడావుడి మొదలవుతుంది. ఆ సమయంలో దుస్తుల ఎంపిక, ఆపై వాటిని మ్యాచింగ్ దుపట్టానో, లెగ్గింగో వెతకడం... పెద్ద ప్రహసనమే. ఇలా కాకూడదంటే, బీరువాలో దుస్తులన్నీ ఓ పద్ధతిలో అమర్చుకోవాలి. అప్పుడే కావాల్సినవి క్షణాల్లో తీసుకోవచ్చు. ఏం చేయాలంటే..**

**చోటు మిగల్చాలి...** క్రీములు, పౌడర్లు, ఫ్యాన్సీ ఆభరణాల బాక్సులు, హ్యాండ్ బ్యాగులు వంటివి వార్డ్‌రోబ్ లోపలి ప్లాట్‌ఫామ్‌పై ఉంచుతాం. అలాగే హెయిర్ డ్రయ్యర్‌వంటి వాటికీ చోటిస్తుంటాం. అలాకాకుండా బీరువాలో హ్యాంగర్స్ తగిలించే రాడ్‌కు హ్యాంగింగ్ హుక్స్‌ని అటాచ్ చేయాలి. వాటికి హ్యాండ్‌బ్యాగు, తాళాలు, స్కార్ఫ్, టైలు తగిలిస్తే చాలు. అలాగే మార్కెట్లో లభ్యమవుతున్న అడిసిన్ హుక్ బార్ కూడా ఈ సమస్యకు పరిష్కారాన్ని ఇస్తుంది. దీని వెనకున్న స్ట్రిప్ తొలగించి అలమర లోపల గోడకు అతికించాలి. బ్యాగు, గొడుగు, కెమెరా, తాళాలు... వంటివన్నీ దీనికి వేలాడదీయొచ్చు. చివరగా బ్యూటీ క్రీములు, జ్యూయెలరీ బాక్సులను బీరువాలో ఓ పక్కగా ట్రేలో పెడితే సరి. అన్నీ కలగలిన పోకుండా ఉంటాయి.



**జారకుండా...** సాధారణ హ్యాంగర్‌కు దుస్తులు తగిలిస్తాంటాం. రెండుమూడు రోజులకు వాటి నుంచి దుస్తులు జారి వార్డ్‌రోబ్‌లో చిందరవందరగా కనిపిస్తాయి. ఇలా కాకుండా హ్యాంగర్స్‌కు చివర్లలో రెండువైపులా వెల్వెట్ క్లాత్ ముక్కలు అంటించి యాంటిస్కిడ్ హ్యాంగర్ మార్చాలి. అలాగే ఒకే హ్యాంగర్‌కు అయిదారు దుపట్టాలు తగిలించకుండా వీటికోసం ప్రత్యేకంగా వస్తున్న అర్గనైజర్స్ వాడండి.

**వృథాగా..** వార్డ్‌రోబ్ నిండా దుస్తులుంటాయి. కానీ ఎంపికకు సరైనవాటిని ఎంచుకోవడం కష్టమవుతుంది. దీనికి కారణం చినిగిందనో, కుట్టు ఊడిందనో, బటన్ లేదనో, వదులు లేదా బిగుతుగా ఉందనో వినియోగించని వాటిని కూడా మిగతా వాటితో కలిపి సర్దేస్తాం. ముందుగా రెండు అట్టపెట్టెలు తీసుకుని ఒకదానిపై ఆల్ట్రేషన్, మరొకదానిపై డొనేషన్ అని రాసిన స్లిప్ అంటించాలి. ఆ తర్వాత బీరువాలో వినియోగించని వాటిని విభజించి ఈ అట్టపెట్టెల్లో సర్దాలి సమయం ఉన్నప్పుడు వాటిని బాగుచేయడం, పేదలకివ్వడం చేయొచ్చు. ఇలా ఖాళీ అయిన వార్డ్‌రోబ్ ఉపయోగపడేవి మాత్రమే కనిపిస్తాయి. సమయం వృథా కాదు. అలాగే షెల్ఫ్ డివైడర్స్ ఏర్పాటుతో పిల్లల దుస్తులు, లోదుస్తులు వంటివాటిని సర్దితే అలమరలో అన్నీ ఒకచోటకు కలవకుండా ఉంటాయి. □



# దీపారాధన ఎందుకంటే ..

దేవుని ప్రతిమ ముందు దీపం వెలిగించడం మన సంప్రదాయం. ఉదయం, కొందరు సాయంత్రం, ఇంకొందరు ఉదయ సంధ్యల్లో వెలిగిస్తారు. శుభ కార్యాలను ప్రారంభించే ముందు దీపం వెలిగించే ఆచారమూ ఉంది. చీకటి అజ్ఞానానికి, కాంతి జ్ఞానానికి గుర్తు. భగవంతుడు జ్ఞాన స్వరూపుడు. జ్ఞానాన్ని ప్రసాదించే వాడు, పోషించే వాడు కాబట్టి జ్యోతి రూపంలో భగవంతుని ఆరాధిస్తాం. వెలుగు చీకటిని తరిమేసినట్లు జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని తరగని, చౌర్యంకాని అపు రూప సంపదగా భావించి వెలిగించి నమస్కరిస్తాం జ్ఞాన స్వరూపమైన కాంతిని శుభ సూచనగా భావించి పెళ్లి, పేరంటం లాంటి సంద ర్భాల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తారు. దీపానికి వాడే తైలం, నెయ్యి మనలోని వాసనలు, స్వార్థపూరిత సంస్కారాలకు సంకేతం కాగా.. అందులోని వత్తి అహంకారానికి ప్రతీక. ఎప్పుడైతే ఆధ్యాత్మిక చింతనతో దీపం వెలిగిస్తారో అప్పుడు వారిలోని మాలిన్య వాసనలు కరిగి, అహంకారం తొలగి పోతుంది.

**దీపం జ్యోతి పరబ్రహ్మ దీపంస్సర్వం తమోపహః**
దీవేన సాధ్యతే సర్వం సంధ్యా దీపం నమోస్తుతే అని ప్రార్థిస్తూ దీపం వెలిగించాలి. అజ్ఞానాన్ని హరించి, జ్ఞానాన్ని ప్రసాదించి, అబద్ధం సిద్ధింపచేసుకునే శక్తినిచ్చే సంధ్యా దీపానికి నమస్కరించాలని భావం. □



ఆధ్యాత్మికం

# మెరిసే యవ్వనం కోసం..

కొంతమందికి చిన్నతనంలోనే ముఖంపై ముడతలు పడుతుంటాయి. ఈ వయసు తక్కువ అయినా ఎక్కువగా కనిపిస్తుంది. మరి ఈ సమస్యను తగ్గించుకోవడానికి రకరకాల చికిత్సలు చేయించుకోవడం, ఏవేవో క్రీములు రాసుకోవడం.. వైద్యం చేస్తున్నారు. ఫలితంగా కొందరికి సమస్య తగ్గకపోగా... కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. కాబట్టి ముందు నుంచే మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు దరికి రాకుండా.. నవయవ్వనంతో మెరిసిపోవచ్చు.



**బ్లూ బెర్రీలు..** చర్మ సౌందర్యానికి ఉపయోగపడే పాలీఫినోల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, విటమిన్లు.. మొదలైనవి బ్లూ బెర్రీ పండ్లలో అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీరాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే కొత్త చర్మకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ఇవి సహాయపడతాయి. కాబట్టి వీటిని రోజూ తీసుకోవడం వల్ల నవయవ్వనంతో మెరిసిపోవచ్చు.



**టమాటాలు..** టమాటాల్లో ఉండే లైకోపీన్ సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ టమాటాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తనాళాల్లో రక్తప్రసరణ సజావుగా జరిగి చర్మానికి మెరుపు వస్తుంది.

**తేనె..** తేనెలో ఉండే యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని నవయవ్వనంగా ఉంచడంలో సహాయపడ తాయి. అందుకే తేనెను ఇంట్లో సహజసిద్ధంగా తయారు చేసుకునే ఫేస్ మాస్కులలో ఉపయోగిస్తారు.



**పెరుగు:** చర్మానికి ఉపయోగపడే బ్యాక్టీరియా పెరుగులో ఉంటుంది. దీనివల్ల చర్మం లోపల, బయటి నుంచి కూడా నవయవ్వనంగా తయారువుతుంది. అలాగే కొన్ని సందర్భాల్లో చర్మం ఎర్రగా మారడం.దద్దుర్లు రావడం జరుగుతుంది. ఇలాంటి సమస్యల్ని తగ్గించుకోవడానికి పెరుగులో ఉండే ప్రొ బయోటిక్స్ తోడ్పడతాయి.

**ఓట్స్..** మనకు సహజసిద్ధంగా మొక్కల నుంచి లభించేవి. కాబట్టి వీటిని తినడం వల్ల చర్మకణాలక ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాపాడుకోవచ్చు. ఇవేకాకుండా సహజంగా మొక్కల నుంచి లభించేవి.



**గోధుమ, బార్లీ..** వంటి వాటిని కూడా మనం రోజూ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చర్మంపై ముడతలు, వృద్ధాప్య ఛాయలు దరికి రాకుండా జాగ్రత్త పడచ్చు.

**గ్రీన్ టీ ...** మన శరీరంలో చర్మం కొత్త చర్మ కణాల ఉత్పత్తయితే తాజాగా, నవనవ్వనంగా కనిపిస్తుంది. కాబట్టి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే గ్రీన్ టీని ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. ఎందుకంటే ఇది కొత్త చర్మాన్ని ఉత్పత్తి చేయడంలో.. వాటి అభివృద్ధిలో తోడ్పడుతుంది.

**సరిపడినంత నీరు...** చర్మం నవయవ్వనంగా కనిపించాలంటే మన శరీరంలో తగినంత నీరు ఉండాలి. కాబట్టి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను తీసుకోవాలి. వీటితో పాటు యాంటిఅక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఇతర పండ్లు, కూరగాయలను ఎక్కువ మొత్తంలో తినడం అలవాటు చేసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారించవచ్చు. □

# చిటికెలో గోధుమ హల్వా

ఒక్కోసారి ఏమైనా తియ్యగా తినాలనిపిస్తుంది. సరిగ్గా అప్పుడే ఇంట్లో స్వీట్లు ఏమీ ఉండవు. అలాంటప్పుడు తక్కువ సమయంలో తయారయ్యే దీన్ని హాయిగా ఆరగించొచ్చు. పండగలూ, ఏమైనా వేడుకలప్పుడు చేసుకున్నా త్వరగానే అయిపోతుంది. ముందుగా కడాయిలో కప్పు గోధుమపిండిని తీసుకుని తక్కువ మంట మీద వేయించాలి. అది కమ్మటి వాసన వస్తున్నప్పుడు కప్పు నెయ్యి వేసుకోవాలి. ఒకేసారి కాకుండా కొంచెం కొంచెం కలపాలి. మరో గిన్నెలో రెండు కప్పుల నీళ్ల మరిగించాలి.



వీటిని గోధుమపిండిలో కొద్దికొద్దిగా పోస్తూ బాగా కలపాలి. మొత్తం నీళ్లు పోసేసరికి పిండి మెత్తగా, గుల్లగా అవుతుంది. ఇప్పుడు కప్పు బెల్లం తురుము వేయాలి. ఇది పూర్తిగా కరిగేంతవరకూ కలుపుతూనే ఉండాలి. తర్వాత చిటికెడు యాలకుల పొడి జతచేయాలి. నచ్చితే చివర్లో జీడిపప్పు, కిస్మిస్లనూ వేసుకోవచ్చు. మీరూ ఇంట్లో ప్రయత్నించి చూస్తే.. తయారీ సులువూ, రుచి అద్భుతమని ఒప్పుకుంటారు కూడా. □

### షాంఘై టెన్నిస్ మాస్టర్స్‌లో..
# వరల్డ్ నంబర్ 11 హోల్గర్ ఓటమి




**న్యూఢిల్లీ:** షాంఘై మాస్టర్స్ 2025లో ప్రపంచ నెంబర్ 11 హోల్గర్ రూన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. అతనిపై ప్రపంచ అత్యల్ప నెంబర్ 204 స్థానంలో ఉన్న వాలెంటిన్ వాచెరోట్ విజయం సాధించాడు. షాంఘై మాస్టర్స్ సెమీఫైనల్స్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో హోల్గర్‌పై 2-6, 7-6 (7/4), 6-4 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. 26 ఏళ్ల ఈ యువకుడితో జరిగిన తొలి సెట్‌ను సునాయాసంగా గెలుచుకునేందుకు రూన్ మూడవ, ఏడవ గేమ్‌లలో బ్రేక్ వేశాడు. డబుల్ ఫాల్ట్ తర్వాత రెండవ సెట్‌లోని నాల్గవ గేమ్‌లో ముందుకు వెళ్లే అవకాశాన్ని వాచెరోట్ ఉపయోగించుకున్నాడు, కానీ రూన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. దీంతో వాచెరోట్ గట్టి పట్టుదలతో టైబ్రేక్‌ను సాధించాడు. నియంత్రణ సాధించడంలో విఫలమైనందున రూన్ మరిన్ని ప్రయత్నాలు చేసి, టైబ్రేక్‌లో రెండు ఏస్‌లు కొట్టినప్పటికీ, చివరికి రెండవ సెట్‌ను వదులుకున్నాడు. మూడవ సెట్ యొక్క ఏడవ గేమ్‌లో అతను సమయ ఉల్లంఘనకు గురై, వాచెరోట్‌కు బ్రేక్ ఇవ్వడానికి మూడు అనవసర తప్పిదాలు చేయడంతో అతని ఓటమి ఖాయమైంది. హోల్గర్ రూన్ చివరి ప్రయత్నం చేసినప్పటికీ వాచెరోట్ అనూహ్యంగా పాయింటు సాధించి అసంభవమైన విజయాన్ని సాధించాడు.

### ఆసియా కప్ క్వాలిఫైయర్‌లో
# భారత్, సింగపూర్ మ్యాచ్ డ్రా



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఆసియా కప్ 2027 క్వాలిఫైయర్ మ్యాచ్‌లో సింగపూర్‌తో జరిగిన మ్యాచ్‌ను భారత్ 1-1తో డ్రాగా ముగించింది. గురువారం నేషనల్ స్టేడియంలో జరిగిన క్వాలిఫైయం మ్యాచ్‌లో రెండవ అర్ధభాగం ప్రారంభంలో సింగపూర్‌తో భారత్ జట్టు (బ్లూ టైగర్స్) హోరా హోరీగా పోరు సాగించింది. రహీమ్ అలీ చివరిలో నాటకీయ సమం చేయడం ద్వారా విలువైన పాయింట్‌ను కాపాడుకున్నాడు. ఆట ప్రారంభం నుంచే భారత్ పట్టుదల ప్రదర్శించి, దాడులను చేయడంతో ప్రారంభమైంది. కానీ మొదటి అర్ధభాగం ముగిసేసరికి సింగపూర్ మ్యాచ్‌లో మరింతగా పోరు సాగింది. లయన్స్ జట్టు గురుప్రీత్ సింగ్ సంధును గోల్ అవకాశాలను సృష్టించింది. కానీ భారత్ 0-0తో బ్రేక్ స్థాయికి చేరుకుంది. రెండవ అర్ధభాగం భారత్‌కు ప్రారంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. పునఃప్రారంభమైన ఒక నిమిషం తర్వాత సందేశ్ జింగాన్‌కు రెండవ పసుపు కార్డు వచ్చింది. దీనితో బ్లూ టైగర్స్ పది మందితో మిగిలిపోయింది. సింగపూర్ వెంటనే సంఖ్యాపరమైన ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకుంది, ఇఖ్సాన్ ఫాండి అహ్మద్ 46వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించాడు. ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, భారతదేశం దృఢంగా నిలిచింది. గురుప్రీత్ సింగ్ సంధు అనేక కీలక సేవ్‌లను చేసి లోటును ఒకే చోట ఉంచాడు. చివరగా, 89వ నిమిషంలో, రహీమ్ అలీ డిఫెన్సివ్ లోపంతో పాటు, సింగపూర్ గోల్ కీపర్ ఇజ్వాన్ మహబుద్ స్లిప్ ను సద్వినియోగం చేసుకుని గోల్ చేసి స్కోరును సమం చేశాడు.

### వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్‌కు తొలిసారి పతకం ఖాయం
### క్వార్టర్ ఫైనల్లో కొరియాపై విజయం

**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మిశ్రమ జట్టు తొలిసారిగా పతకాన్ని ఖాయం చేసుకుంది. రెండు దశాబ్దాల కరువుకు ముగింపు పలికి ఆతిథ్య జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో కొరియాను ఓడించింది. గౌహతిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గురువారం జరిగిన చారిత్రాత్మక ప్రపంచ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాన్ని ఖరారు చేసుకుంది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన క్వార్టర్ ఫైనల్ పోరులో ఆతిథ్య జట్టు విజయం సాధించింది. తొలి సెట్‌లో కొరియాను 44-45, 45-30, 45-33 తేడాతో ఓడించి, ఆసియా అండర్ 19 మిక్స్‌డ్ టీమ్ ఛాంపియన్ ఇండోనేషియాతో సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది.




అలాగే ఇండోనేషియా 45-35, 45-35 తేడాతో చైనీస్ తైపీని ఓడించింది. సెమీఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో భారతదేశానికి తొలి మిశ్రమ జట్టు పతకం ఖాయమైంది. క్వార్టర్ ఫైనల్స్ తొలి బాలుర డబుల్స్‌లో భార్గవ్ రామ్ అరిగెల-విశ్వ తేజ్ గొబ్బూరు 5-9 తేడాతో చో హ్యోంగ్ వూ-లీ హ్యోంగ్ వూ చేతిలో ఓడిపోవడంతో మొదటి సెట్ అలాగే సాగింది. బాలికల డబుల్స్‌లో వెన్నల-రేషికా యు జంట 10-9 తేడాతో చియోన్ హ్యే ఇన్-మూన్ ఇన్ సియోలను ఓడించి ఒక పాయింట్ తేడాతో లోటును తగ్గించగలిగింది. ఆ తర్వాత రౌనక్ చౌహాన్ చోయ్ అహ్ సెయుంగ్‌ను 11-9 తేడాతో ఓడించి వారిని ఒక పాయింట్ దగ్గరకు తీసుకువచ్చారు.



### మహిళల ప్రీమియర్ లీగ్:
# నవంబర్ 25న వేలం
### ఐదుగురిని మాత్రమే కొనసాగించే అవకాశం

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌కు విశేష ఆదరణ కల్పించిన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) మరో ఎడిషన్‌కు సిద్ధమవుతోంది. గత మూడు సీజన్లు అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ నాలుగో సీజన్ రాబోతోంది. అంతకంటే ముందుగా వేలం నిర్వహణకు కసరత్తు జరుగుతోంది. నవంబర్ 25 లేదా 29న ఆక్షన్ జరిపేందుకు నిర్వాహకులు సన్నాహకాలు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే ఎంతమందిని అట్టిపెట్టుకోవాలి? రైట్ టుమ్యాచ్? వంటివాటి గురించి ఫ్రాంచైజీలకు నిర్వాహకులు గురువారం ఈమెయిల్ ద్వారా కీలక సూచనలు చేశారు. ఈసారి ఐదుగురినిమాత్రమే అట్టిపెట్టు కునేందుకు ఫ్రాంచైజీలకు అనుమతిచ్చారు. ఇందులో గరిష్టంగా భారత క్రికెటర్లు ముగ్గురు, విదేశీయులు ఇద్దరు ఉండాలని సూచించారు. భారత క్రికెటర్లలో ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లను రీటైన్ చేసుకునేందుకు ఒకే చెప్పారు. నవంబర్ 5వ తేదీలోపే అన్ని యాజమాన్యాలు తమ రీటైన్ ప్లేయర్ల జాబితాను వెల్లడించాలని తెలిపారు. పేర్ల నమోదుకు నవంబర్ 18 ఆఖరు తేదీ. నవంబర్ 20న వేలంలో నిలిచిన ప్లేయర్ల పేర్లను బీసీసీఐ విడుదల చేయనుందని సమాచారం. అలాగే రైట్ టు మ్యాచ్‌ను అనుమతిస్తూ నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒక ఫ్రాంచైజీ ఐదు ఆర్టీఎమ్‌లో పాల్గొనవచ్చు. ఒకవేళ ఫ్రాంచైజీ నలుగురిని అట్టిపెట్టుకుంటే వాళ్లకు ఒకేఒక ఆర్‌టీఎమ్ ఛాన్స్ ఉంటుంది. అలానే ముగ్గురిని రీటైన్ చేసుకుంటే రెండు ఆర్టీఎమ్స్‌లోపాల్గొనవచ్చు. ఇద్దరిని రీటైన్‌చేసుకుంటేమూడు ఆర్‌టీఎమ్స్, ఒక్కరినే అట్టిపెట్టుకుంటే నాలుగు ఆర్‌టీఎమ్స్ లభిస్తాయి. ఇక ఈ వేలంలో ఫ్రాంచైజీలు రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నాయి. ఒక క్రికెటర్‌కు మాత్రమే రూ.3.5 కోట్లు చెల్లించే అవకాశముంది. రెండో ప్లేయర్‌కు రూ.2.5 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ.1.75కోట్లు, నాలుగో బ్యాటర్‌కు రూ.1 కోటి..ఐదుగురు ప్లేయర్లకు రూ.50 లక్షలు వేలం పాట పాడాల్సి ఉంటుంది. ఒక ఫ్రాంచైజీ ఐదుగురిని అట్టిపెట్టు కుంటే వాళ్ల పర్స్ నుంచి రూ.9.75ను తొలగిస్తారు. ఒకవేళ నలుగురిని రీటైన్ చేసుకుంటే.. రూ.8.75 కోట్లు.. ముగ్గురికి రూ.7.75 కోట్లు, ఇద్దరిని రీటైన్ చేసుకుంటే రూ.6 కోట్లు కట్ చేస్తారు.

### రంజీ ట్రోఫీలో
# హైదరాబాద్ కెప్టెన్‌గా తిలక్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టును టీమిండియా స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ నడిపించనున్నాడు. ఢిల్లీతో ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే రంజీ మ్యాచ్ కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో దుమ్ము రేపుతున్న తిలక్ తిరిగి కెప్టెన్‌గా నియమించింది. అతనికి రాహుల్ సింగ్ డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. ఈ రంజీ కి టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటన, సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌ల నేపథ్యంలో దేశవాళీ క్రికెట్ నుంచి సిరాజ్‌కు విశ్రాంతి కల్పించారు. హైదరాబాద్ జట్టులో సీవీమిలింద్, తన్మయ్‌అగర్వాల్, అభిరత్‌రెడ్డి, హిమతేజ, తనయ్ త్యాగరాజన్, రోహిత్ రాయుడు, నిశాంత్, అనికేత్, కార్తికేయ, అలీ కాచి డైమండ్, రాహుల్ రాదేశ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. నితేష్, సాయి ప్రజ్ఞయ్, రక్షన్‌రెడ్డి, నితేష్ కనాలా, మిఖిల్ జైస్వాల్ స్టాండ్‌బైలుగా ఎన్నికయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపికయ్యాడు. ఈ క్రమంలో అతను రెండో రంజీ మ్యాచ్‌కు దూరం కానున్నాడు. కాగా గత సీజన్‌లో ఎలైట్ గ్రూప్‌బీలో ఆడిన హైదరాబాద్ జట్టు7 మ్యాచ్‌లకు 2మాత్రమే గెలిచింది.మరో2 మ్యాచ్‌లను డ్రాచేసుకొని మూడింటిలో ఓడింది. లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది.



# టిసిఎస్ నికరలాభం రూ.12,075 కోట్లు
### గతేడాదికంటే 1.4% వృద్ధి
### వాటాదారులకు రెండో మధ్యంతర డివిడెండ్




**ముంబయి, అక్టోబరు 9:** భారతీయ ఐటీ సేవల రంగంలో అతిపెద్ద సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రెండో త్రైమాసికంలో కంపెనీ నికరలాభం రూ.12,075 కోట్లుగా వెల్లడించింది. గతేడాది ఇదే రెండో త్రైమాసికంలో నికరలాభం రూ.11,909 కోట్లతో పోలిస్తే ఈసారి 1.4 శాతం వృద్ధి చెందినట్లు వెల్లడించింది. అయితే, మార్కెట్ అంచనాలను అందుకోలేకపోయింది. మార్కెట్ అంచనాల ప్రకారం కంపెనీ నెట్ ప్రాఫిట్ రూ.12,573 కోట్లుగా ఉండగా ఫలితాల్లో రూ.12,075 కోట్లకు పరిమితమైంది. టాటా గ్రూప్ టెక్ దిగ్గజం ఆపరేషన్స్ రాబడులు రెండోత్రైమాసికంలో 2.4శాతం వృద్ధి చెంది రూ.64,259 కోట్ల నుంచి రూ.65,799 కోట్లకు చేరింది. వాటాదారులకు ఈ ఏడాది రెండో మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.11 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లిస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ తేదీని ఈనెల 15గా నిర్ణయించింది. అర్హులైన షేర్ హోల్డర్లకు డివిడెండ్ నవంబర్ 4న ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించింది. ఇక ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఏప్రిల్ జూన్‌లో కంపెనీ ఆదాయం రూ.63,437 కోట్లతో పోలిస్తే ఈసారి రెవెన్యూ 3.7 శాతం పెరిగింది. స్థిరకరెన్సీలో 0.8 శాతం వృద్ధి సాధించింది. త్రైమాసికం వారీగా టిసిఎస్ ఇంటర్నేషనల్ రెవెన్యూ 0.6 శాతం పెరిగినట్లు తెలిపింది. ఇక కంపెనీ ఆపరేటింగ్ మార్జిన్ 25.2 శాతం వద్ద ఉంది.త్రైమాసికం వారీగాచూస్తేచూస్తే 70 బేసిస్ పాయింట్లు పెరిగింది. నెట్ మార్జిన్ 19.6 శాతంగా ఉన్న క్రమంలో కంపెనీ నెట్ ఇన్‌కమ్ 8.4 శాతం వృద్ధి నమోదు చేసినట్లు టిసిఎస్ తెలిపింది. రెండో త్రైమాసిక ఫలితాల ప్రకటన నేపథ్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేరు ధర లాభాల్లో ముగిసింది. గురువారం మార్కెట్లు ముగిసే సమయానికి కంపెనీ షేరు బిఎస్‌ఇలో రూ.3061.95 వద్ద ముగిసింది. క్రితం రోజు ముగింపుతో పోలిస్తే 1.16 శాతం లాభపడింది. ఈసారి ఫలితాల్లో రాణిస్తుందన్న అంచనాలతో ఇన్వెస్టర్లు ఈ షేర్లు కొనేందుకు మొగ్గు చూపడంతో షేర్లు లాభాల్లో ముగిసినట్లు తెలుస్తోంది.

# ఎస్‌ఎంఇలకోసం ఫోన్‌పే 'స్మార్ట్‌ప్యాడ్'

**ముంబయి, అక్టోబరు 9:** దేశంలోని చిన్న, మధ్య తరహా వ్యాపారుల డిజిటల్ చెల్లింపుల స్వీకరణలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చేందుకు ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ముందుకొచ్చింది. యూపిఐ సౌండ్‌బాక్స్‌తో పాటు కార్డు చెల్లింపులను కూడా స్వీకరించేలా ఒకే పరికరంలో రెండు సదుపాయాలను అందిస్తూ 'ఫోన్‌పే స్మార్ట్‌పాడ్'ను ఆవిష్కరించింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 వేదికగా ఈ సరికొత్త హైబ్రిడ్ డివైజ్‌ను కంపెనీ పరిచయం చేసింది. ప్రస్తుతం చాలామంది వ్యాపారులు యూపిఐ చెల్లింపుల కోసం స్మార్ట్‌స్పీకర్లను వాడుతున్నారు. అయితే, కార్డు ద్వారా చెల్లించాలనుకునే కస్టమర్లు వచ్చినప్పుడు, పిఓఎస్ మెషిన్ లేకపోవడంతో వ్యాపారాన్ని కోల్పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఫోన్‌పే ఈ స్మార్ట్‌పాడ్‌ను రూపొందించింది. ఇది స్మార్ట్‌స్పీకర్, పాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్) పరికరాల కలయికగా పనిచేస్తుంది. తద్వారా వ్యాపారులు తక్కువ ఖర్చుతోనే అన్ని రకాల డిజిటల్ చెల్లింపులను సులభంగా స్వీకరించవచ్చు. పూర్తిగా భారత్‌లోనే తయారైన ఈ పరికరం, వ్యాపారుల అవసరాలకు తగ్గట్టుగా రూపొందించబడింది. ఈ స్మార్ట్‌పాడ్ మాస్టర్‌కార్డ్, వీసా, రూపే, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని ప్రధాన నెట్‌వర్క్‌లకు చెందిన కార్డులను అంగీకరిస్తుంది. ఎన్‌ఎఫ్‌సి (ట్యాప్ అండ్ పే), ఇఎంవి చిప్ (డిప్ అండ్ పే) కార్డులతో చెల్లింపులు చేయవచ్చు. కస్టమర్లకు కనిపించేలా ఒక డిస్‌ప్లే, వ్యాపారి కోసం మరో డిస్‌ప్లే ఉండటం దీని ప్రత్యేకత. పిన్ ఎంటర్ చేయడానికి కీప్యాడ్, లావాదేవీల కోసం ఈరసీదుల వంటి అత్యాధునిక ఫీచర్లు కూడా ఇందులో ఉన్నాయి. ఈ ఆవిష్కరణపై ఫోన్‌పే చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ మా పాత స్మార్ట్‌స్పీకర్లు క్యూఆర్ కోడ్ చెల్లింపులను సులభతరం చేస్తే, ఈ స్మార్ట్‌పాడ్ ఒక అడుగు ముందుకేసి కార్డు చెల్లింపులను కూడా సాధ్యం చేస్తోంది. తక్కువ ఖర్చుతో అన్ని రకాల డిజిటల్ పేమెంట్స్‌ను స్వీకరించాలనుకునే చిన్న వ్యాపారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. దీనివల్ల వినియోగదారులు తమకు దగ్గర్లోని చిన్న దుకాణాల్లో కూడా కార్డులను వాడగలుగుతారని వివరించారు. స్మార్ట్‌స్పీకర్ 2.0లోని సెలబ్రిటీ వాయిస్ కన్ఫర్మేషన్, 4జి నెట్‌వర్క్, ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఫీచర్లు కూడా ఇందులో కొనసాగుతాయని ఆయన తెలిపారు.




### గ్లోబల్


# ఫోర్బ్స్ బిలియనీర్ ముకేష్ అంబాని

**ముంబయి, అక్టోబరు 9:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మరోసారి ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ తాజాగా విడుదలచేసిన భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 105 బిలియన్ డాలర్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే ముకేశ్ సంపద 12 శాతం క్షీణించింది. ఇక ముకేశ్ అంబానీ తర్వాత 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు.
ఒపి జిందాల్‌కు చెందిన సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలో, టెలికం దిగ్గజం సునీల్ మిట్టల్ 34 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో, టెక్ బిలియనీర్ శివ నాడార్ 33 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచారు. 2025 ఫోర్బ్స్ జాబితాలో 100 మంది దేశీయ కుబేరుల సంపద విలువ 9 శాతం (100 బిలియన్‌డాలర్లు) పడిపోయి 1ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇందుకు పలు కారణాలు ఉన్నట్లు ఫోర్బ్స్ నివేదించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.